అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం 25-8-2023
సంపుటి : 9 సంచిక : 235 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు వెల : 6.50

మోదానీ పాలనకు సమాధి

కార్పొరేట్, మతతత్వ శక్తులను ఓడించాలి : కార్మిక, కర్షక అఖిల భారత సదస్సు పిలుపు



ఢిల్లీ తల్కాటోరా స్టేడియంలో...

వివరాలు 5లో



తగ్గేదేలే...

69వ జాతీయ చలన చిత్ర అవార్డుల్లో 10 అవార్డులతో తెలుగు సినిమా విజయకేతనం

- జాతీయ ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్ రికార్డ్
- ఆర్ఆర్ఆర్, పుష్పలకు అవార్డుల పంట



చంద్రయాన్ 3 గ్రాండ్ సక్సెస్‌తో ప్రపంచ దేశాలు మన దేశం వైపు ఎంత సంభ్రమాశ్చర్యంగా చూశాయో, 69వ జాతీయ చలన చిత్ర అవార్డుల్లో ఏకంగా 10 అవార్డులు పొందిన తెలుగు చిత్ర సీమవైపు యావత్ భారతీయ సినీ పరిశ్రమలు అంతే సంభ్రమాశ్చర్యంగా చూస్తున్నాయి. వీటిల్లో ముఖ్యంగా 69 ఏండ్ల జాతీయ చలన చిత్ర అవార్డుల చరిత్రలో తొలిసారి జాతీయ ఉత్తమ నటుడిగా తెలుగు కథానాయకుడు అల్లు అర్జున్‌కి రావడం ఓ విశేషమైతే, 'ఆర్ఆర్ఆర్' చిత్రానికి తండ్రీతనయులు ఎం.ఎం.కీరవాణి, ఆయన తనయుడు కాలభైరవ అవార్డులకు ఎంపిక కావడం మరో విశేషం. 69వ జాతీయ చలన చిత్ర అవార్డుల కోసం 2021వ సంవత్సరానికిగాను ఎంపికైన ఉత్తమ చిత్రాలు, ఉత్తమ నటీనటులు, ఉత్తమ సాంకేతిక నిపుణుల వివరాలను గురువారం కేంద్రప్రభుత్వం ప్రకటించింది. జాతీయ ఉత్తమ చిత్రంగా 'రాకెట్రీ : ది నంబి ఎఫెక్ట్' చిత్రం నిలవగా, జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ (పుష్ప), జాతీయ ఉత్తమ నటిగా ఈ ఏడాది ఇద్దరు కథానాయికలు అలియాభట్ (గంగుభాయి కతియావాడి), కృతిసనన్(మిమి) చిత్రాలకు ఎంపికవ్వగా, జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా 'ఉప్పెన' చిత్రం అవార్డుని సొంతం చేసుకుంది.

మిగిలిన వివరాలు సినిమాపేజీలో..


ఆలియా భట్


కృతిసనన్

మళ్లీ డీఎస్సీ

6,612 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

- 5,089 టీచర్, 1,523 ప్రత్యేక టీచర్ ఖాళీలు
- టీఆర్టీ స్థానంలో డీఎస్సీ ద్వారా నియామకాలు
- రేపు నోటిఫికేషన్ జారీ
- 9,979 పోస్టులకు త్వరలో పదోన్నతులు : విద్యామంత్రి సబితా


డీఎస్సీ వివరాలు వెల్లడిస్తున్న మంత్రి సబితా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖలో 6,612 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్టు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. ఇందులో 5,089 ఉపాధ్యాయ పోస్టులు, 1,523 ప్రత్యేక (డిజెబుల్డ్) టీచర్లకు సంబంధించిన ఖాళీలున్నాయని వివరించారు. అయితే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ) కాకుండా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలోనే జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ) ద్వారా నియామకాల ప్రక్రియను చేపడతామని అన్నారు. శనివారం ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేస్తామన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల ...11లో

కాంగ్రెస్‌లోకి వెళ్దాం..

ఈటలపై కార్యకర్తల ఒత్తిడి

- బీజేపీలో ఉంటే కేసీఆర్‌ను ఎదుర్కోలేం
- రాజగోపాల్‌రెడ్డితో కలిసి నేడు ఢిల్లీకి ఈటల
- అమిత్‌షా, నడ్డాతో భేటీ కానున్న రాజేందర్
- తుది నిర్ణయం వెలువరించే అవకాశం?

రాష్ట్రంలో బీజేపీ కకావికలమవుతున్నది. సద్దుమణిగిందనుకున్న అంతర్గత పోరు మళ్లీరాజుకుంది. క్రమంగా బీజేపీ గ్రాఫ్ పడిపోతున్న నేపథ్యంలో కొత్తగా ఆ పార్టీలో చేరిన నేతలు పునరాలోచనలో పడ్డారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తాజాగా ఆపార్టీలో అగ్గిరాజేశారు. పార్టీ మారే విషయాన్ని తమంట తాము చెప్పకుండా క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో అనిపిస్తున్నట్టు తెలుస్తోంది. 'కాంగ్రెస్‌లోకి పోదాం...బీజేపీలో భవిష్యత్తు లేదు' అంటూ ఈటల, కోమటిరెడ్డిపై కార్యకర్తలు బహిరంగానే తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఈ హఠాత్ పరిణామం నుంచి బీజేపీ నేతలు తేరుకోలేకపోతున్నారు.



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా కమలాపురం మండలానికి వెళ్లిన ఈటలకు ఊహించని షాక్ తగిలింది. ఆయన స్థానిక కార్యకర్తలతో మాట్లాడుతున్న సమయంలో అత్యధిక మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లోకి పోవాలని డిమాండ్ చేసినట్టు తెలిసింది. దీంతో ఆయన హుజురాబాద్ నియోజకవర్గంలోని మండలాల కార్యకర్తలతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకోకుంటానని ప్రకటించారు. ఇదే పరిస్థితులు మునుగోడు నియోజకవర్గంలోనూ నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఈటల, రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం హస్తినకు వెళ్లుతున్నట్టు తెలుస్తోంది. ఏ లక్ష్యం కోసమైతే బీజేపీలో చేరామో, అది నెరవేర్చకపోవడంతో అధిష్టానంతో తాడోపేడో తేల్చుకునేందుకు ఢిల్లీకి పయనమవుతున్నట్టు సమాచారం. సీఎం కేసీఆర్‌ను దించేందుకు కార్యాచరణ ఏంటనే విషయాన్ని ఢిల్లీలోనే తేల్చుకునే అవకాశం ఉన్నది. జాతీయ నాయకులు సంతృప్తికరమైన సమాధానం చెప్పితే పార్టీలో కొనసాగే విషయాన్ని ఆలోచిస్తామనీ, లేకపోతే తమ భవిష్యత్తును పునరాలోచించుకుంటామని కార్యకర్తలను సముదాయించినట్టు వారి అనుచరులు చెబుతున్నారు. గతంలో బీజేపీ మాజీ అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్, ఈటల, కోమటిరెడ్డి మధ్య తీవ్రమైన అంతర్గత పోరు కొనసాగింది. అనుహ్య పరిణామాల రీత్యా ఆయన్ను మార్చడంతో అంతర్గత విభేదాలు సద్దుమణిగాయని అంతా భావించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఈటలకు ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ బాధ్యతలు అప్పజెప్పి... కోమటిరెడ్డిని జాతీయ కార్యవర్గంలోకి తీసుకున్నారు. దీంతో బీజేపీ కార్యక్రమాలు సాఫీగా సాగుతాయని అందరూ అనుకున్నారు. కానీ కథ మళ్లీ మొదటికొచ్చింది. అయితే ఈసారి నాయకుల నుంచి కాకుండా ...11లో



భారత్ జోడోయాత్ర 2

- గాంధీ జయంతి రోజున.. బాపూ పుట్టిన గడ్డ నుంచి రాహుల్ యాత్ర 11లో..



బ్రిక్స్ కూటమిలో మరో ఆరు దేశాలు

- చైనా అధ్యక్షుడితో మోడీ మాటామంతి 11లో

పట్నం మహేందర్ రెడ్డి అనే నేను..

రాజ్‌భవన్‌లో క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేస్తున్న పట్నం మహేందర్ రెడ్డి

- గవర్నర్ తమిళిసైతో సీఎం కేసీఆర్ సంభాషణ
- భూగర్భ గనులు, సమాచార శాఖ అప్పగింత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పట్నం మహేందర్‌రెడ్డి రాష్ట్ర క్యాబినెట్ మినిస్టర్‌గా గురువారం మధ్యాహ్నం రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై ఆధ్వర్యంలో గురువారం ప్రమాణస్వీకారం ...11లో

గద్వాల ఎమ్మెల్యే ఎన్నిక రద్దు

ఎమ్మెల్యేగా డీకే అరుణను కొనసాగించాలి

- హైకోర్టు సంచలన తీర్పు
- పలువురు ఎమ్మెల్యేలపైనా పిటిషన్ల దాఖలు



నవతెలంగాణ-హైదరాబాద్

గద్వాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఎన్నిక చెల్లదని హైకోర్టు తీర్పు చెప్పింది. ఆయన ఎన్నికను రద్దు చేస్తూ గురువారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. 2018లో జరిగిన ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచిన బీజేపీ అభ్యర్థి ధర్మవరపు కొట్టం అరుణను ఎమ్మెల్యేగా గుర్తించింది. 2018 డిసెంబర్ 12 నుంచి ఆమెను ఎమ్మెల్యేగా గుర్తించింది. 2018లో శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కృష్ణమోహన్‌రెడ్డి తప్పుడు అఫిడవిట్లను ...11లో

గాంధీభవన్‌లో జాతర

దండులా వస్తున్న దరఖాస్తులు

- అర్జీలకు నేడు ఆఖరు తేదీ
- కొడంగల్ నుంచి రేవంత్
- దరఖాస్తు చేసుకున్న పలువురు ముఖ్య నేతలు
- కంటోన్మెంట్ నుంచి నేడు సర్వే దరఖాస్తు
- భట్టి, ఉత్తమ్, దామోదర, పొన్నం,వంశీ కూడా...
- ఇప్పటికి 630 అర్జీలు...




గాంధీభవన్‌లో అభివాదం చేస్తున్న రేవంత్ రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నేతలు తమ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకునేందుకు గాంధీభవన్‌కు దండులా వచ్చి దరఖాస్తులు చేసుకుంటున్నారు. తమ అనుచరులను వెంటేసుకుని ప్రదర్శనగా గాంధీభవన్‌కు వస్తున్నారు. డప్పు చప్పుళ్ల, జిందాబాద్‌లు, నినాదాలతో గాంధీభవన్ ఆవరణం దద్దరిల్లుతున్నది. దూర ప్రాంతాల నుంచి నాయకులు వాహనాలతో ర్యాలీలుగా వస్తున్నారు. పెద్ద ఎత్తున సెల్ఫీలకు, ఫోటోలకు ఫోజులిస్తున్నారు. కొడంగల్ నుంచి బరిలోదిగేందుకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, షబ్బీర్ అలీ తమ దరఖాస్తులను వారి అనుచరులతో పంపించారు. ఓబీసీ జాతీయ నేత ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి, సీఎం కేసీఆర్ అన్న కూతురు కల్వకుంట్ల రమ్యారావు, మహిళా నేత ఉజ్మాషాకీర్, నాగేష్‌ముదిరాజ్, జగదీశ్వర్‌రావు దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం చివరితేదీ కావడంతో కీలక నేతలు దరఖాస్తు చేసుకోవడంతోపాటు ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉన్నది. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ దంపతులు స్వయంగా వచ్చి దరఖాస్తు చేసే అవకాశం ఉందని పార్టీ నేతలు అంటున్నారు. సీడబ్ల్యూసీ సభ్యులు, మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌తోపాటు పలువురు కీలక నేతలు శుక్రవారం దరఖాస్తు చేసుకోనున్నారు. గురువారం సాయంత్రానికి 630 దరఖాస్తులు వచ్చాయి.

నేడు సర్వే దరఖాస్తు

నాటి పార్టీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో విభేదించి, పార్టీకి దూరంగా ఉన్న మాజీ ఎంపీ సర్వే సత్యనారాయణ సైతం శుక్రవారం దరఖాస్తు చేసుకోనున్నారు. ఉత్తమ్ అధ్యక్షుడిగా ఉన్నన్ని రోజులు గాంధీభవన్‌కు ...11లో

మోడీ పాలనలో విద్య కాషాయీకరణ

పాఠ్యపుస్తకాల నుంచి కొన్ని భాగాల తొలగింపు



- ఎన్‌సీఈఆర్‌టీ తీరుపై కేరళ సీఎం ఆగ్రహం

తిరువనంతపురం : కేంద్రంలోని మోడీ పాలనలో విద్య కాషాయీకరణ కసరత్తు కొనసాగుతున్నది. ఇందు కోసం పాఠశాల స్థాయి నుంచి పుస్తకాల్లో మార్పులు, చేర్పులకు మోడీ సర్కారు చర్యలు తీసుకుంటున్నది. ఇప్పటికే అనేక పాఠ్యాంశాలను తొలగించటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇందుకోసం కేంద్రం సంబంధిత అధికార యంత్రాంగాలను ఆయుధంగా వాడుకుంటున్నది. హయ్యర్ సెకండరీ పాఠ్యపుస్తకాల నుంచి కొన్ని భాగాలను తొలగించాలని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) తీసుకున్న నిర్ణయాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ బుధవారం తీవ్రంగా విమర్శించారు. ఇది స్వార్థ ప్రయోజనాలతో కూడుకున్నదని అన్నారు. ఈ చర్యల విద్యార్థులకు హాని కలిగిస్తుందని ఆయన ఆరోపించారు. పాఠ్యపుస్తకాల్లో కొన్ని భాగాల తొలగింపు వల్ల విద్యార్థులు చరిత్రను గ్రహించే విధానం మారిపోతుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మన లౌకిక ఆలోచనకు, సోదర సమాజానికి ప్రమాదం కలిగిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. పాఠ్యపుస్తకాల భారాన్ని తగ్గించి, వాటిని హేతుబద్ధీకరించేందుకు నిపుణుల కమిటీ సిఫారసు మేరకు మార్పులు చేశామని ఎన్‌సీఈఆర్‌టీ చేసిన ప్రకటనను కూడా ఆయన ప్రశ్నించారు. ఈ నిపుణుల గుర్తింపును కూడా వెల్లడించలేదని ఆయన అన్నారు. గాంధీ హత్యకు సంబంధించిన అధ్యాయాన్ని మినహాయిస్తే, ఇందులో పాల్గొన్న వ్యక్తులు, సంస్థలను కప్పిపుచ్చే యత్నం ...11లో

విలువలకు ద్రోహం

- మిత్రధర్మం పాటించకుండా బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన
- మేం కుమిలిపోయేది లేదు, సవాల్‌గా తీసుకుంటాం
- అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తాచాటుతాం : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

5లో


మాట్లాడుతున్న కూనంనేని, చాడ

పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు

హైదరాబాద్ జిల్లాలో 2 నుంచి లబ్దిదారులకు పంపిణీ

- 15 నియోజకవర్గాలకు 500మంది చొప్పున ఎంపిక
- మొదటి విడత జిల్లాలో 7500 మందికి..: మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- రాండమైజేషన్ సాఫ్ట్‌వేర్ ద్వారా లబ్దిదారుల ఎంపిక : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పేదల సొంతింటి కల నెరవేర్చుకునేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా నిర్వహించామని పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం హైదరాబాద్ కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో హోంమంత్రి మహమూద్ అలీ, మేయర్ విజయలక్ష్మి, చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమక్షంలో రాండమైజేషన్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆన్‌లైన్ డ్రా నిర్వహించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో మొదటి విడత ప్రతి నియోజకవర్గం నుంచి 500మంది చొప్పున 7,500 మందిని ఎంపిక చేశామని తెలిపారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనూ లబ్దిదారులకు అందజేస్తామన్నారు. లక్కీ డ్రాలో ఎంపికైన వారికి వచ్చే నెల 2వ తేదీ నుంచి ఇండ్ల పంపిణీ చేస్తామన్నారు. మానవ ప్రయత్నంతో లాటరీ ద్వారా కేటాయింపు చేసే ప్రక్రియ కన్నా ఇది ఎన్నో రెట్లు నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనాన్ని సూచిస్తుందన్నారు. ఈ ప్రక్రియ ఇండియాలో మొదటిసారిగా ప్రవేశపెట్టడం జరిగిందని.. నిరంతరం కొనసాగుతుందన్నారు. దీనిలో జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రధాన భూమిక పోషించారని అభినందించారు.

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఎన్ఐసీ సహకారంతో రాండమైజేషన్ సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రజాప్రతినిధుల సమక్షంలో లబ్దిదారుల ఎంపిక చేశామన్నారు. తక్కువ సమయంలోనే లబ్దిదారుల ఎంపిక ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్, డీఆర్వో వెంకటాచారి, ఎన్ఐసీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు జనం క్యూ..

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందన్న వార్తల నేపథ్యంలో లక్డీకాపూల్‌లోని కలెక్టరేట్‌కు భారీగా లబ్దిదారులు, దరఖాస్తుదారులు తరలివచ్చారు. ఉదయం 10గంటల నుంచే కలెక్టరేట్‌లో బారులు తీరారు. అయితే, దేశంలోనే మొదటిసారిగా ఎన్ఐసీ సహకారంతో రాండమైజేషన్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆన్‌లైన్ లాటరీ ద్వారా ప్రక్రియను పూర్తిచేయడంతో కేవలం పదిహేను నిమిషాల్లో 7500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేశారు. అందులో తమ పేరుందా? లేదా? అనే విషయాలపై జనం కలెక్టరేట్‌లోని అధికారులను ఆరా తీస్తే.. త్వరలోనే ఫోన్‌కు మెసేజ్ వస్తుందని చెప్పారు. మొబైల్‌కు సమాచారం వచ్చిన వారికి వచ్చేనెల 2న నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో ఇండ్ల కేటాయింపు చేస్తారని తెలిపారు.

మియాపూర్ కాల్పుల ఘటనలో నిందితుడి అరెస్టు

- తనను ఉద్యోగం నుంచి తీసేశారన్న కక్షతో జనరల్ మేనేజర్‌పై కాల్పులు
- 8 గంటల్లోనే నిందితున్ని అరెస్టు చేసిన పోలీసులు
- వివరాలను వెల్లడించిన మాదాపూర్ డీసీపీ సందీప్

నవతెలంగాణ-మియాపూర్

తనను ఉద్యోగం నుంచి తీసేశారనే కోపంతో మేనేజర్‌పై కాల్పులు జరపడంతో ఆయన మృతిచెందారు. నిందితున్ని మియాపూర్, మాదాపూర్ ఎస్‌ఓటీ టీం ఎనిమిది గంటల్లోనే అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను హైదరాబాద్‌లోని మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ సందీప్ మీడియాకు వెల్లడించారు. మియాపూర్‌లోని మదినాగూడ సందర్శిని ఎలైట్ హోటల్‌లో జనరల్ మేనేజర్‌గా దేవేందర్(36), మేనేజర్‌గా రతీష్‌నాయర్ పనిచేస్తున్నారు. దేవేందర్, రాతేష్‌నాయక్ మధ్య పలుమార్లు చిన్న చిన్న విషయాల్లో గొడవలు జరిగాయి. ఈ క్రమంలో రతీష్‌నాయర్‌ను దేవేందర్ ఉద్యోగం నుంచి తీయించాడు. తన ఉద్యోగం పోవడంతో దేవేందర్‌పై రతిష్‌నాయర్ కక్ష పెంచుకున్నాడు. ఆయనపై కక్ష తీర్చుకోవాలన్న ఆలోచనతో బీహార్‌కు వెళ్లి ఒక చిన్నపాటి తుపాకీ కొనుగోలు చేశాడు. నెల రోజులపాటు దేవేందర్ కదలికలపై నిఘా వేశాడు.

కాగా, బుధవారం రాత్రి పది గంటల సమయంలో విధులు ముగించుకుని హోటల్ నుంచి బయటికి వచ్చిన దేవేందర్‌పై రతీష్‌నాయక్ ఆరు రౌండ్ల కాల్పులు జరిపి, అక్కడి నుంచి పారిపోయాడు. తీవ్రంగా గాయపడిన దేవేందర్‌ను స్థానికులు, హోటల్ సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే దేవేందర్ మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. నిందితుడి కోసం పోలీసులు.. ఆరు బృందాలు ఏర్పాటు చేసి గాలించగా.. గురువారం ఉదయం 6 గంటల సమయంలో నిందితుడు రతీష్‌నాయక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తన ఉద్యోగం తీయించాడన్న కక్షతోనే అతనిపై నిందితుడు కాల్పులు జరిపినట్టు ప్రాథమిక విచారణలో నిందితుడు వెల్లడించినట్టు డీసీపీ తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించారు. తక్కువ సమయంలో నిందితుడిని పట్టుకున్న మియాపూర్, మాదాపూర్ పోలీసులను డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

69వ జాతీయ చలన చిత్ర అవార్డుల్లో

సత్తా చాటిన తెలుగు సినిమా

తగ్గేదేలే..

ఈ డైలాగ్‌కి ఏమాత్రం తీసిపోని విధంగా 69వ జాతీయ చలన చిత్ర అవార్డుల్లో ఏకంగా 10 అవార్డుల్ని తెలుగు చిత్ర సీమ దక్కించుకుని విజయకేతనాన్ని ఎగురవేసింది. అలాగే ఇన్నేండ్ల జాతీయ చలన చిత్ర అవార్డుల చరిత్రలో తొలిసారి తెలుగు కథానాయకుడు జాతీయ ఉత్తమ నటుడిగా ఈ ప్రతిష్టాత్మక అవార్డుని కైవసం చేసుకోవడం ఓ రికార్డ్.



విజయకేతనం ఎగురవేసిన తెలుగు సినిమాలు పుష్ప, ఆర్ఆర్ఆర్, జాతీయ ఉత్తమ చిత్రం రాకెట్రీ : ది నంబి ఎఫెక్ట్

భారతీయ చలన చిత్ర రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే జాతీయ చలన చిత్ర అవార్డులను గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2021 సంవత్సరానికి గానూ 'పుష్ప : ది రైజ్'లోని నటనకు జాతీయ ఉత్తమ నటుడి అవార్డును అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు. ఉత్తమ నటిగా ఈ ఏడాది ఇద్దరు నాయికలు షేర్ చేసుకున్నారు. అలియాభట్ (గంగూభాయి కతియావాడి), కృతి సనన్ (మీమీ) చిత్రాల్లోని నటనకు ఉత్తమ నటీమణులుగా అవార్డుని కైవసం చేసుకున్నారు.
31 విభాగాల్లో ఫీచర్ ఫిల్మ్‌కు, 24 విభాగాల్లో నాన్ ఫీచర్ ఫిల్మ్‌కు, 3 విభాగాల్లో రచనా విభాగానికి అవార్డులను ప్రకటించారు. ఈ అవార్డుల్లో ఆర్ఆర్ఆర్ చిత్రం ఆరు, పుష్ప 2 అవార్డులతో సంచలనం సృష్టించాయి.

సరికొత్త రికార్డ్


ఉద్వేగభరిత క్షణాలు..

జాతీయ చలన చిత్ర అవార్డుల్లో జాతీయ ఉత్తమ నటుడిగా నిలిచి అల్లు అర్జున్ సరికొత్త రికార్డ్ సృష్టించారు. 69 ఏండ్ల జాతీయ చలన చిత్ర పురస్కారాల చరిత్రలో తొలిసారి తెలుగు కథానాయకుడు ఉత్తమ నటుడిగా ఎంపికవ్వడమే ఈ రికార్డ్‌కి ముఖ్యకారణం. ఈ సంతోషాన్ని చిత్ర దర్శకుడు సుకుమార్ సహా కుటుంబసభ్యులు, సన్నిహితులతో అల్లుఅర్జున్ సెలబ్రేట్ చేసుకున్నారు. తండ్రి అల్లుఅరవింద్‌కు ఆయన పాదాభి వందనం చేశారు. తల్లి, భార్యాబిడ్డలకు స్వీట్ హగ్ ఇచ్చి తన ఆనంద క్షణాలను వారితో షేర్ చేసుకున్నారు.

జాతీయ ఉత్తమ ప్రాంతీయ చిత్రాలు

ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా 'ఉప్పెన' ఎంపికైంది. వైష్ణవ్ తేజ్ కథానాయకుడిగా, కృతిశెట్టి కథానాయికగా నూతన దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని నిర్మించారు.



ఉత్తమ హిందీ చిత్రం: సర్దార్ ఉదమ్
ఉత్తమ కన్నడ చిత్రం: 777 చార్లీ
ఉత్తమ మలయాళ చిత్రం: హెూమ్
ఉత్తమ గుజరాతీ చిత్రం: ఛెలో షో
ఉత్తమ తమిళ చిత్రం: కడైసి వివాహాయి
ఉత్తమ మరాఠీ చిత్రం: ఏక్దా కాయ్ జలా
ఉత్తమ బెంగాలీ చిత్రం: కల్‌కోఖో
ఉత్తమ అస్సామీ చిత్రం: అనూర్
ఉత్తమ మెయిటీలోన్ చిత్రం: ఐఖోయిగి యమ్
ఉత్తమ ఒడియా చిత్రం : ప్రతీక్ష

ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగానే కాకుండా ఉత్తమ నేపథ్య సంగీతం (కీరవాణి), ఉత్తమ నేపథ్యగాయకుడు (కాలభైరవ), ఉత్తమ కొరియోగ్రఫీ (ప్రేమ్ రక్షిత్), ఉత్తమ యాక్షన్ కొరియోగ్రఫీ (కింగ్‌సాల్మన్), ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్ (శ్రీనివాస మోహన్) జాతీయ అవార్డులను పొందగా, 'పుష్ప' ఉత్తమ నటుడు (అల్లుఅర్జున్), ఉత్తమ సంగీత దర్శకుడు (పాటలు) దేవీశ్రీప్రసాద్ అవార్డులను దక్కించుకున్నారు.


ఉత్తమ నేపథ్య గాయకుడు : కాలభైరవ (ఆర్ఆర్ఆర్)
ఉత్తమ నేపథ్య సంగీత దర్శకుడు : కీరవాణి (ఆర్ఆర్ఆర్)


ఉత్తమ కొరియోగ్రఫీ : ప్రేమ్ రక్షిత్ (ఆర్ఆర్ఆర్)
ఉత్తమ గీత రచయిత : చంద్రబోస్ (కొండపొలం)

ఉత్తమ గీత రచయితగా చంద్రబోస్ (కొండపొలం), ఉత్తమ సినీ విమర్శకుడిగా పురుషోత్తమాచార్యులు ఈ ప్రతిష్టాత్మక జాతీయ చలన చిత్ర పురస్కారాలను దక్కించుకున్నారు.
ఒకే చిత్రం 'ఆర్ఆర్ఆర్'కి తండ్రీతనయులు ఎం.ఎం.కీరవాణి, కాలభైరవ ప్రస్టేజియస్ అవార్డులను సొంతం చేసుకోవడం మరో విశేషం. ఈ చిత్రంలోని ఉత్తమ నేపథ్య సంగీత దర్శకుడిగా కీరవాణి, ఉత్తమ నేపథ్య గాయకుడిగా కాలభైరవ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇది ఈ పురస్కారాల్లో మరో అరుదైన విశేషం. ప్రముఖ శాస్త్రవేత్త నంబి నారాయణన్ జీవితం ఆధారంగా నటుడు, దర్శకుడు ఆర్.మాధవన్ తెరకెక్కించిన 'రాకెట్రీ : ది నంబి ఎఫెక్ట్' జాతీయ ఉత్తమ చిత్రంగా నిలిచింది.

నవచిత్రం

ఎంబీబీఎస్ చదివేందుకు ఆర్థిక ఇబ్బందులు

- సహాయం కోసం ఎదురు చూపు
- రెండ్రోజులే అడ్మిషన్‌కు గడువు



నవతెలంగాణ-కోటపల్లి

పేదరికం చదువుకు అడ్డు కాకూడదని.. తల్లి దండ్రుల ఆశయాలకనుగుణంగా కష్టపడి చదువులో రాణించిన ఓ విద్యార్థి ఉన్నత చదువుకు ఆర్థిక ఇబ్బం దులు అడ్డంకిగా మారాయి. కూలి పనులు చేస్తూ చదివి స్తున్న తల్లిదండ్రుల కష్టాలను తీర్చాలని కష్టపడి చదువుకున్న విద్యార్థి ఎంబీబీఎస్‌లో సీటు సాధించాడు. కానీ కాలేజీలో చేరేందుకు డబ్బుల్లేక ఇబ్బందులు పడు తున్నాడు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని రొయ్యలపల్లి గ్రామానికి చెందిన కోండగుర్ల సుమంత్ టీఆర్ఆర్ఎం మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. తల్లి సాదువలక్క, తండ్రి గుండయ్యా కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కుటుంబం గడవడమే కష్టంగా ఉన్న వారికి కొడుకును ఎంబీబీఎస్ చదివించే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. సుమంత్ ఒకటో తరగతి నుంచి నాలుగు వరకు స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో, ఐదు నుంచి ఇంటర్మీడియట్ వరకు బెల్లంపల్లిలోని టీఎస్‌డబ్ల్యూఆర్ బాయ్స్ కాలేజ్‌లో విద్యాభ్యాసం చేశాడు. డాక్టర్ కావాలన్న లక్ష్యంతో హైదరాబాద్ గౌలిదొడ్డిలోని సీఓఈ కాలేజ్‌లో నీట్ లాంగ్ టర్మ్ చదివాడు. ఈసారి ఎంబీబీఎస్ సీటు సాధించినా.. అడ్మిషన్, కాలేజీ ఫీజు కట్టే పరిస్థితి లేక దాతలు సహాయం చేయాలని కోరుతున్నాడు. కాలేజ్‌లో జాయిన్ అవ్వడానికి రెండ్రోజుల సమయం మాత్రమే ఉందని, ఎవరైనా తన చదువుకు ఆర్థిక సాయం చేయాలని విద్యార్థి సుమంత్ వేడుకుంటున్నాడు. 8639985881 గూగుల్ పే నెంబర్, అకౌంట్ నెంబర్ 42038867795 ఎస్‌బీఐ ఐఎఫ్ఎస్‌సీ కోడ్ :ఎస్‌బీఐఎన్0018873 చెన్నూర్.. ఈ నెంబర్లకు దాతలు తోచినంత సాహాయం కోరుతున్నారు.



అధికారుల అరాచకం..

అర్ధరాత్రి పేదల గుడిసెలు తొలగింపు

- నష్టపోయాం.. న్యాయం చేయండి : గుడిసె వాసుల ఆందోళన

నవతెలంగాణ-కాశిబుగ్గ

సొంత ఇల్లు లేక, ఇంటి కిరాయి కట్టలేక ప్రభుత్వ భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలను అధికారులు తొలగించడంతో నిలువ నీడ లేక గుడిసెవాసుల పరిస్థితి దయనీయంగా మారింది. వరంగల్ నగరంలోని చిన్న వడ్డేపల్లి చెరువు సమీపంలో పేదలు వేసుకున్న గుడిసెలను అధికారులు గురువారం తెల్లవారుజామున నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారు. సుమారు రెండేండ్ల కిందట ఎంహెచ్‌నగర్-2 పేరుతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 1600మంది పేదలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారు. కాగా, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లలోకి నీరు రావడంతో గుడిసెవాసులు పగలు మాత్రమే ఉంటున్నారు. కొంతమంది ఇటీవల రూ.20వేల నుంచి రూ.30వేలు ఖర్చుపెట్టి మొరం పోయించుకున్నారు. కాగా, గురువారం తెల్లవారుజామున వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ ఆధ్వర్యంలో ఇంతేజర్‌గంజ్, మట్టేవాడ, ఏనుమాముల, మిల్స్ కాలనీ పోలీసులు సుమారు 100 మంది వరకు భారీగా మోహరించగా మున్సిపల్ రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో జేసీబీలతో మొత్తం గుడిసెలను తొలగించి ఇంటి సామాను, రేకులు, కర్రలను ట్రాక్టర్ డీసీఎంల ద్వారా భద్రకాళి చెరువు సమీపంలోని పోతననగర్ వద్ద పడేశారు. విషయం తెలుసుకొని అడ్డకొనేందుకు అక్కడికి చేరుకున్న స్థానిక సీపీఐ(ఎం) నాయకులు బషీర్, సురేష్, కల్పన, రమ, తదితర నాయలకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. కిరాయి బాధ భరించలేక, సొంత ఇల్లు లేక 18నెలల కింద ఇక్కడ గుడిసెలు వేసుకొని జీవిస్తున్నామని తెలపారు. గుడిసెల కోసం పనులు వదులుకొని ఉంటున్నామని, ఇప్పుడు అధికారులు తమ గుడిసెలను కూల్చడంతో ఎక్కడికి వెళ్లాలో దిక్కుతోచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి గుడిసెలు వేసుకున్నామని, వర్షాలతో ఇండ్లలోకి నీరు చేరడంతో రాత్రి పూట తెలిసిన వారి ఇండ్లలో పొడుకుంటున్నామని తెలిపారు. ఇలా ఇండ్లలో ఎవరూ లేని సమయంలో దొంగల్లా గుడిసెలు కూల్చి సామన్లు నేలమట్టం చేయడం దారుణమని, దాదాపు ఒక్కొక్కరం రూ. లక్ష వరకూ నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, అర్ధరాత్రి గుడిసెలు కూల్చడాన్ని నిరసిస్తూ పోచమ్మ మైదాన్ సెంటర్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు పట్టాలిచ్చి, పక్క గృహాలు కట్టించకపోగా వారు వేసుకున్న గుడిసెలను తొలగించడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు వేసుకున్న గుడిసెలను సర్వే చేసి అర్హులైన పేదలకు పట్టాలిచ్చి పక్కా గృహాలు కట్టించాలని డిమాండ్ చేశారు. లేదంటే పేదలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఎటు చూసినా పచ్చదనం...

అడుగడుగునా ఆహ్లాదం

తెలంగాణకు హరితహారంతో మారిన పల్లెలు

- 2015 నుంచి 288.48 కోట్ల మొక్కలు
- ఈనెల 26న మంచిరేవులలో 1.25కోట్ల మొక్కలు నాటే కార్యక్రమం : వెల్లడించిన సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అస్తిత్వం కోసం ఆరాటపడిన తెలంగాణ.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో పునర్నిర్మాణం దిశగా అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచింది. నేడు ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణానికి ప్రాధాన్యత పెరిగింది. భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన చల్లని వాతావరణాన్ని, స్వచ్ఛమైన గాలి అందించడానికి, జీవ వైవిధ్యతను కాపాడ్డానికి 2015లోనే తెలంగాణకు హరితహారం అనే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నది. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన హరితహారంతో పచ్చని చెట్లతో అడుగడుగునా ఆహ్లాదం పంచుతున్న ప్రాంతాలుగా తెలంగాణ పల్లెలు, పట్టణాలు ఆవిర్భవించాయి. తెలంగాణకు హరితహారం కింద 2015 నుంచి ఇప్పటదాకా రూ.11,095 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 288 కోట్ల 48 లక్షలు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రపంచంలో చేపట్టిన పెద్ద మానవ ప్రయత్నాల్లో మూడోదిగా హరితహారం గుర్తింపు పొందింది. హరితహారం కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయుటకు ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేస్తున్నది. ఆయా ప్రాంతాలు, నేలల స్వభావానికి అనువైన, ప్రజలు కోరుకునే రకాల మొక్కలను సరఫరా చేయుటకు రాష్ట్రవ్యాప్తంగా 14,864 నర్సరీలను ఏర్పాటు చేశారు. నర్సరీల్లో ఈ ఏడాది 30.29కోట్ల మొక్కలు పెంచారు. ఈ సీజన్లో 19.29 కోట్ల మొక్కలు నాటనున్నారు. అందులో భాగంగా ఈ నెల 26న మంచిరేవుల టెక్ ఫారెస్ట్ పార్క్‌లో చేపట్టే 1.25కోట్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు.

- రహదారి ఏవెన్యు ప్లాంటేషన్లు : 1,00,690 కిలోమీటర్లు
- మల్టీ లెవెల్ రహదారి ప్లాంటేషన్లు : 20,828 కిలోమీటర్లు
- రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన నర్సరీలు:14,864
- ఈ ఏడాది నర్సరీల్లో పెంచిన మొక్కలు:30.29 కోట్లు
- ప్రస్తుత సీజన్లో నాటే మొక్కలు లక్ష్యం:19.29 కోట్లు
- పల్లె ప్రకృతి వనాలు :19,472
- బృహత్ పల్లె ప్రకృతి వనాలు :2,077
- 164 హరితవనాల ద్వారా 1.71 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పెంచుతున్న మొక్కలు :1.16 కోట్లు
- హెచ్ఎండీఏ పరిధిలో 1.6 లక్షల ఎకరాల్లో 188 ఫారెస్ట్ బ్లాకుల అభివృద్ధి

కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా

దశల వారీ ఆందోళనలు

ఏఐఏడబ్ల్యూయూ ఏఐకేఎస్ పిలుపు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై దశల వారీ ఆందోళనలు చేపడుతున్నట్టు ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి వెంకట్, ఏఐకేఎస్ జాతీయ సహాయ కార్యదర్శి టి సాగర్ ప్రకటించారు. సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త సదస్సుకు ఢిల్లీ వచ్చిన వారు తెలంగాణ భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం రైతాంగానికి రాత పూర్వ కంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫల మైందనీ, కనీస మద్దతు ధరల చట్టం, రుణ విమోచన చట్టం చేయలేదని విమర్శిం చారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించలేదనీ, రైతుల మరణానికి కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. రైతులపై అక్రమంగా బనాయించిన కేసులను ఉపసంహరిం చాలని డిమాండ్‌చేశారు. అనేక త్యాగాల ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు కార్మిక కోడ్‌లుగా మార్చిందని వీటిని, రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై అక్టోబర్ 3వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర కేంద్రాలు, జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చినట్టు తెలిపారు. నవంబర్ 26, 27, 28 తేదీల్లో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర కేంద్రాల్లో మహా పడావులు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. డిసెంబర్, జనవరి మాసాల్లో దేశవ్యాప్తంగా బస్సు యాత్రలు, జీపు యాత్రలు, పాదయాత్రలు, సైకిల్ మోటార్ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

ప్రజా వ్యతిరేక నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలనీ, ఇందులో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులతో పాటు ప్రజలందరూ భాగస్వాములు కావాలని, విద్యావంతులు, మేధావులు ఈ పోరాటానికి అండగా నిలవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ డిమాండ్లతో పాటు కౌలు రైతులకు 2011 చట్టం ప్రకారం రుణ అర్హత కార్డులు ఇవ్వాలనీ, అర్హులైన పోడు రైతులందరికీ 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పంటలు నష్టపోయిన రైతాంగానికి పరిహారం ఇవ్వడంతో పాటు రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో భూ సమస్యలేని ఒక్క గ్రామాన్నైనా చూపగలరా? :
భూ సమస్యలు పరిష్కరించేందుకు ధరణి తీసుకొచ్చామని ముఖ్యమంత్రి కేసీఆర్ చెబుతున్నారు. కానీ రాష్ట్రంలో భూ సమస్య లేని ఒక్క గ్రామాన్నైనా చూపించగలరా అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ ప్రశ్నించారు. సమగ్ర భూ సర్వే నిర్వహించి ధరణిలో ఉన్న లోపాలను సవరించాలని డిమాండ్ చేశారు.
- పోతినేని సుదర్శన్



టీపీసీసీ సేవాదల్ రాష్ట్ర చైర్మెన్‌గా మిద్దెల జితేందర్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ మరో కీలక విభాగమైన సేవాదల్ రాష్ట్ర చైర్మెన్‌గా మిద్దెల జితేందర్‌ను జాతీయ ఆర్గనైజర్ లాల్‌జీ దేశాయి నియమించారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో సేవాదల్ విభాగాన్ని బలోపేతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జితేందర్ పార్టీ నేతలకు ధన్యవాదాలు తెలిపారు.

విజ్ఞానం మాట్లాడుతుంది. కానీ తెలివి ఎప్పుడూ వింటుంది.
- జిమ్మీ హెండ్రిక్స్

సంపాదకీయం

ఇస్రో శాస్త్రవేత్తలకు నీరాజనం!

చందమామ రావే జాబిల్లి రావే అంటూ పాడుకున్న మనం దాని రాకకోసం ఆగకుండా మనమే వెళ్లాం. ఆగస్టు 23న భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలోనే కాదు, ప్రపంచంలోనే ఒక వినూత్న అధ్యాయానికి నాంది పలికింది. చంద్రుడి దక్షిణ ధృవం మీద అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ నిలిచిందంటే దాని వెనుక ఉన్న యావత్ ఇస్రో సిబ్బంది దీక్ష, పట్టుదలే కారణం. అందుకు వారిని యావత్ జాతి శ్లాఘిస్తోంది. భుజం తట్టి మరిన్ని విజయాలతో ముందుకు పోవాలని మనసారా కోరుకుంటోంది. ఇంతటి మహత్తర విజయం తరువాత ఏమిటి అనే ప్రశ్న ఉత్కంఠను రేకెత్తించింది. తాము ఒక కృత్రిమ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపనున్నట్లు 1955 జూలై 29న అమెరికా ప్రకటించింది. తరువాత నాలుగు రోజులకే తామూ అదే చేయనున్నట్లు సోవియట్ యూనియన్ కూడా ప్రకటించింది. దాంతో ప్రారంభమైన పోటీలో మనం వెనుకబడకూడదన్న లక్ష్యంతో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చొరవతో మన అంతరిక్ష పరిశోధనలకు 1962లో జాతీయ అంతరిక్ష పరిశోధనా కమిటీని ఏర్పాటు చేశారు. మరుసటి ఏడాదే కేరళలోని తుంబా కేంద్రం నుంచి తొలి రాకెట్‌ను ప్రయోగించారు. నాటి నుంచి నేటి వరకు మన పురోగమనం, సాధించిన విజయాలు తెలిసినవే. జాబిల్లి మీద నెమ్మదిగా దిగిన విక్రమ్‌తో మన అంతరిక్ష కార్యక్రమానికి పితామహుడిగా పరిగణిస్తున్న విక్రమ్ సారాభాయ్ పేరు శాశ్వతంగా నిలిచిపోయింది.

> నాలుగేండ్ల క్రితం చంద్రయాన్-2 ప్రయోగాన్ని తానే పర్యవేక్షిస్తున్నట్లుగా మీడియా, వంది మాగధులు చిత్రించేందుకు గాను ఏకంగా నరేంద్రమోడీ బెంగళూరు ప్రయోగకేంద్రంలో కూర్చున్నారు. అలాంటి పనులు శాస్త్రవేత్తల మీద ఎంతవత్తిడి పెంచుతాయో అర్థం చేసుకోవాల్సిందే తప్ప చెబితే ఎక్కుదు. ఆ ప్రయోగం విఫలమైనప్పుడు ఏడ్చిన నాటి ఇస్రో చైర్మన్ శివన్‌ను ప్రధాని ఓదార్చిన చిత్రాలను దేశమంతా చూసింది. ప్రతి వైఫల్యం మరో ముందడుగు, విజయాలకు సోపానాలుగా ఉంటాయని ప్రతి విజయచరిత్ర వెల్లడించింది. నేటి విజయానికి మోడీ ఇచ్చిన ప్రోత్సాహమే కారణమన్నట్లుగా కొందరు చిత్రిస్తున్నారు.



అంతరిక్ష పరిశోధన, ప్రయోగాల్లో మన శాస్త్రవేత్తలు ఎన్నో విజయాలు సాధించినా ప్రపంచంలో మనకంటే ముందున్న వారికంటే ఇంకా ఎంతో వెనుకబడి ఉన్నామని గ్రహించాలనటం మనవారి కృషిని తక్కువ చేసి చెప్పటం కాదు. వివిధ దేశాల నుంచి 1957లో అంతరిక్షంలోకి రెండు వస్తువులతో ప్రారంభమై 2022లో 2,474 ఈ ఏడాది ఇప్పటి వరకు 1,354 పంపారు. మొత్తం ఉపగ్రహాలు 15,946 పంపగా వాటిలో కొన్ని దగ్ధం కాగా 11,330 ఉన్నట్లు ఐరాస కేంద్రం తెలిపింది. వీటిలో అమెరికా 4,511, చైనా 586, బ్రిటన్ 561, రష్యా 177, భారత్ 62 ఉపగ్రహాలను నియంత్రిస్తూ తొలి ఐదు స్థానాల్లో ఉన్నాయి. మన కార్యక్రమాన్ని అడ్డుకొనేందుకు పెద్దన్న అమెరికా చేయని ప్రయత్నం లేదని ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలి. మనకు అవసరమైన పరికరాలను, పరిజ్ఞానాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన వివిధ దేశాల సంస్థల మీద ఆంక్షలు విధించింది. సీఐఏను ప్రయోగించి కుట్రలు చేసింది. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉండి మన ప్రధాని నరేంద్రమోడీని ఆకాశానికి ఎత్తుతున్న జోబైడెన్ 1992లో సెనెటర్‌గా ఉన్నప్పుడు రాకెట్ల ప్రయోగానికి అవసరమైన క్రయోజెనిక్ ఇంజన్ల సరఫరా, రూపకల్పనకు మనదేశంతో రష్యా కుదుర్చుకున్న ఒప్పందం ప్రమాదకరమైనదని నానాయాగీ చేసిన పెద్దమనిషి అని మరవకూడదు. అమెరికా బెదిరింపులు, కుట్రలు, ఆంక్షలకు లొంగకుండా మన శాస్త్రవేత్తలు సాగించిన కృషి, సాధించిన విజయాలతో మరో దారి లేక ఇప్పుడు సహకారం గురించి కబుర్లు చెబుతున్నాడు.

మన రాజ్యాంగంలో పేర్కొన్న శాస్త్రీయ దృక్పధానికి తూట్లు పొడుస్తూ కుహనా సైన్సును ఆకాశానికి ఎత్తుతూ పరిశోధనలను నిర్లక్ష్యం చేస్తున్న పెద్దమనుషులు ఏలికలుగా ఉన్న కాలమిది. చంద్రయాన్‌తో సహా మన శాస్త్రవేత్తలకు దక్కాల్సిన ఖ్యాతిని ప్రధాని నరేంద్రమోడీ ఖాతాలో వేసేందుకు సామాజిక మాధ్యమంలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. నాలుగేండ్ల క్రితం చంద్రయాన్-2 ప్రయోగాన్ని తానే పర్యవేక్షిస్తున్నట్లుగా మీడియా, వంది మాగధులు చిత్రించేందుకు గాను ఏకంగా నరేంద్రమోడీ బెంగళూరు ప్రయోగకేంద్రంలో కూర్చున్నారు. అలాంటి పనులు శాస్త్రవేత్తల మీద ఎంతవత్తిడి పెంచుతాయో అర్థం చేసుకోవాల్సిందే తప్ప చెబితే ఎక్కుదు. ఆ ప్రయోగం విఫలమైనప్పుడు ఏడ్చిన నాటి ఇస్రో చైర్మన్ శివన్‌ను ప్రధాని ఓదార్చిన చిత్రాలను దేశమంతా చూసింది. ప్రతి వైఫల్యం మరో ముందడుగు, విజయాలకు సోపానాలుగా ఉంటాయని ప్రతి విజయచరిత్ర వెల్లడించింది. నేటి విజయానికి మోడీ ఇచ్చిన ప్రోత్సాహమే కారణమన్నట్లుగా కొందరు చిత్రిస్తున్నారు. అదే నిజమైతే చంద్రయాన్-2 వైఫల్యానికి కారకులు, శాస్త్రవేత్తల విలువైన సమయాన్ని, కొన్ని వందల కోట్ల రూపాయాల ధనాన్ని వృధాచేసింది మోడీ అనాల్సి ఉంటుంది. తాజా విజయంతో ప్రపంచ గుట్టుమట్టులన్నింటినీ ఇట్టే పసిగట్టే పరిజ్ఞానం మన సొంతమవుతుందని, చైనాతో సహా వివిధ దేశాల మిలిటరీ రహస్యాలన్నీ తెలుసుకోవచ్చన్నట్లుగా వాట్సాప్ యూనివర్సిటీ పండితులు ప్రచారం ప్రారంభించారు. అదేగనుక వాస్తవమైతే వందల సంఖ్యలో గూఢచార ఉపగ్రహాలు ఉన్న అమెరికా ఈపాటికి అన్ని దేశాలనూ తన పాదాక్రాంతం చేసుకొని ఉండేది. తాలిబాన్ల చేతిలో చావు దెబ్బలు తినేది కాదు. తాడిని తన్నేవాడుంటే వాడి తలదన్నేవాడు వస్తాడన్న పెద్దల సూక్తి సదా గమనంలో ఉండాలి. ఇకనైనా రాహువులు, కేతువులు, చంద్రుడికి నీలాపనిందల కట్టుకథలు, పిట్టకథలకు స్వస్తి పలికి జనానికి శాస్త్రీయ అంశాలను బోధించాలని ఈ ప్రయోగం రుజువు చేసింది. ఇందుకు దోహదం చేసిన మన ఇస్రో శాస్త్రవేత్తలకు మరోసారి అభినందనలు, వారికి కృషికి నీరాజనాలు పడదాం !



తిరుగుబాటు యోధుడు

నేను ఉరుమును, మెరుపును,
కల్లోలాన్ని, ఉష్ణతాపాన్ని
నాకు నేనే సేవకుడిని,
నాకు నేనే జ్ఞానిని,
నాకు నేనే అలంకారాన్ని
క్రూర దౌర్జన్యాల పంటలు
కాలిన అగ్గిరవ్వను నేను

నా ఫిర్యాదులు...
సంపన్నుల చెవుల్లో వేళ్ళు
తీసుకురా... గొడ్డలిని,
నెత్తుటి నదిలో నన్ను స్నానం చేయనీ

ప్రపంచ ప్రభువుల గర్వాహంకారాలను
తలతో విరిచేస్తాను
ఆర్తనాదాలతో దుష్ట భూమ్యాకాశాలను విరిచేస్తాను
అణిచివేతను ప్రోత్సహించే ప్రబుద్ధులను విరిచేస్తాను
సుఖవిలాస కట్టడాల నివాసాలను కూల్చేస్తాను
బందీఖానాల సంకెళ్ళను తెంపేస్తాను
ప్రపంచాన్ని దుర్దశల పంజరం నుంచి విడిపించనీ నన్నూ

భూతకాలపు విగ్రహాలపై పిడుగులా నన్ను వాలనీ
పాత దురాచారాలన్ని దుమ్ముదూళిలో కలవనీ నన్ను
కులమత విభేదాలన్నీ తుడిచేయనీ నన్నూ
రేపటి కలలన్నీ నేటి వాస్తవాలుగా మార్చనీ నన్నూ

అగ్గి రవ్వను, అగ్గి రవ్వను... కణకణమండే అగ్గిరవ్వను
అగ్గి రవ్వను, అగ్గిరవ్వను... ఇక కాల్చనీ నన్నూ

(నేడు మఖ్దూం మొహియుద్దీన్ 54వ వర్ధంతి)

మారిస్తే, ముందు గుజరాత్ పేరు మార్చాలి!

> గుజరాత్ పౌరులంతా మోసకారులని చెప్పడం నా ఉద్దేశం కాదు. ఆ మాటకొస్తే మహాత్మాగాంధీ గుజరాత్ వాడే. మోసాలు చేసేవారిని మాత్రమే క్షమించరాదన్నది నా ఉద్దేశం. ఈ 'క్రిమినల్ ట్రైబ్స్'కు సంబంధించిన సమాచారం నెట్‌లో ఉంది. ఉత్సుకత గలవారు వెతికి చదువుకోవచ్చు. సూటిగా చెప్పుకోవాలంటే... దేశంలోని బ్యాంకులు ఖాళీ చేసిన వారైనా, ప్రపంచ కుబేరుల జాబితాలో పేరు నమోదు చేసుకున్న వారైనా, దేశ నాయకులై అబద్ధాలతో అధికారం చలాయిస్తున్న వారైనా - అందరికందరూ గుర్జర్లే / గుజ్జర్లే/ గుజరాతీయులే. అక్బర్ కాలం నుండి కొనసాగుతున్న వారి పూర్వీకుల వృత్తిని కొనసాగిస్తున్న వారే.



డాక్టర్ దేవరాజు మహారాజు

గుర్జర్లు లేదా గుజ్జర్లు నివసించే ప్రాంతమే గుజరాత్ అయ్యింది. పశుపాలన, వ్యవసాయం ఒకప్పుడు వీరి వృత్తి. గుర్జర్లు అనేది ఒక కులానికో ఒక మతానికో సంబంధించింది కాదు. వివిధ మతాల వివిధ భాషల సమూహం. వీరిలో హిందువులు, ముస్లింలు, సిక్కులూ ఉన్నారు. వీరు గోత్రి, గుజరాతి, హిందీ, కాశ్మీరీ, పంజాబి, ఉర్దూ, పాస్తో, హరియాణవీ, సింధి, భోజ్‌పూరి, మరాఠీ, బెలూచి వంటి అనేక భాషలు మాట్లాడుతారు. ఇండియా, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లోకి వ్యాపించారు. వీరిలో రాజపుత్రులు, జూట్‌లు, ఆహిర్లు, ఇండో ఆర్యన్లు కలగా పులగంగా ఉన్నారు. ఇప్పుడు రాజస్థాన్ ఉన్న ప్రాంతంలో ఒకప్పుడు (సా.శ.570) గుర్జర్ల రాజ్యం ఉండేది. ఈ గుర్జర్ అనే పదం మొట్టమొదట బాణుడి హర్ష చరిత్ర (సా.శ.630)లో కనిపిస్తుంది హర్ష చక్రవర్తి కాలంలో భారత్‌లో పర్యటించిన చీనీ యాత్రికుల రచనల ప్రకారం ఆ రోజుల్లో ఆ ప్రాంతాన్ని 'బుద్ధదేశ్' అని పిలిచేవారు. కాలక్రమంలో అక్కడ అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. సాధారణ శకం ప్రారంభం నుంచే అక్కడ 'భిన్నత్వంలో ఏకత్వం' ఇంత స్పష్టంగా కనిపిస్తూ ఉంటే, ఇప్పుడేమిటీ ఈ గుజరాతీ దేశ నాయకులు భిన్నత్వాన్ని నాశనం చేయడానికి పూనుకున్నారూ?

> తాము గుజ్జర్‌లమని ఛాతీలు విరుచుకుని గర్వంగా చెప్పుకునేవారు కొంచెం ఆలోచించాలి. గుజ్జర్‌ల పూర్వీకులంతా దారిదోపిడీదార్లు అన్నది గుర్తుంచుకోవాలి. ఆ సంప్రదాయం ఈనాటికీ కొందరు గుజరాతీయులు కొనసాగిస్తున్నారు. బ్యాంకులు లూటీ చేసి, రూ.లక్షల కోట్లు దోచుకుని పారిపోయిన వారంతా గుజరాతీయులే. వారికి తగిన రక్షణ కల్పించిన భారత ప్రధాని గుజరాతీయుడే. దేశ రక్షణ బాధ్యత చూడాల్సిన కేంద్ర హెూంమంత్రి గుజరాతీయుడే. నిజమే! మణిపూర్‌లో భారత్‌మాత హత్యకు గురైంది - కుతంత్రాలకు, దోపిడీకి మరోపేరు గుజరాత్ అనేది రుజువైంది.

భారతదేశాన్ని పరిపాలించిన మొఘల్ చక్రవర్తుల జాబితా చూస్తే, మొదట మనకు తైమూర్ కనిపిస్తాడు. అతని కొడుకు బాబర్, బాబర్ కొడుకు హుమాయూన్, హుమాయూన్ కొడుకు - అక్బర్ ద గ్రేట్. అక్బర్ తర్వాత జహంగీర్, షాజహాన్, ఔరంగ జేబ్, బహద్దూర్ షా జఫర్‌లు ఈ దేశాన్ని పరిపాలించారని చిన్నప్పుడు మనం చరిత్ర పాఠాల్లో చదువుకున్నాం. రాబోయే తరాలు ఈ విషయాలు తెలుసుకోగలరో లేదో తెలియదు. ఎందుకంటే ప్రస్తుత ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లోని విషయాలు మార్చేస్తోంది. అసలు మొఘలుల చరిత్రే ఎవరూ చదువుకోకూడదన్నది వారి ఉద్దేశం. వీళ్ళకు ముస్లింలంటే ఎందుకంత ద్వేషమో తెలియదు. కేంద్ర ప్రభుత్వంలోని ముఖ్యనేతలు, అధికారులు అందరూ దాదాపు గుజరాత్ వారే. ఈ దేశ వాసులైనందుకు, మనుషులైనందుకు మనం అందరినీ ప్రేమిస్తాం. గౌరవిస్తాం. కానీ, వారికి మన మీద-అంటే వారి భావజాలాన్ని ఆమోదించని వారి మీద ఎందుకంత అక్కసో తెలియదు.

గుజరాత్ వారు గతంలో కొన్ని శతాబ్దాల పాటు ముస్లిం పాలకుల ఏలుబడిలో ఉన్నారు. ముస్లిం పాలకులు వీరిని పీడించిన విషయం చరిత్రలో ఎక్కడా నమోదు కాలేదు.


సరే, ఈ విషయాలు అలా ఉండనిచ్చి మొఘలుల వివరాల్లోకి వెళితే, ఒక్కొక్కరికి ఒక్కో ప్రత్యేకత ఉంది. అందరిలోకి అక్బర్ - అక్బర్ ద గ్రేట్ అనిపించుకున్నాడు. ఎందుకంటే ఆయన పాటించిన పరమత సహనం, హిందూ రాజపుత్ర స్త్రీని వివాహమాడటం, హిందువుల ఆధ్యాత్మిక రచనలు ఉరుదూలోకి అనువదింప జేసుకుని విషయాలు తెలుసుకోవడం - అలాగే భారతీయ సంస్కృతిలో భాగమైన 'భిన్నత్వంలో ఏకత్వాన్ని' కాపాడడానికి ఇతోధికంగా కృషి చేయడం - వంటివి ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు.

ఇక గుజరాత్ ప్రాంతానికి సంబంధించిన చరిత్ర చూద్దాం... గుజరాత్ జూనాఘడ్ శిలాఫలకాల వల్ల - సా.శ. 4-5 శతాబ్దాలలో ఇది బౌద్ధుల రాజ్యం అని తేలింది. తర్వాత సా.శ.8-9 శతాబ్దాల నాటికి అది గుర్జర ప్రతీహారుల పాలన కిందికి వచ్చింది. తర్వాత సోలంకి, వాఘేలా వంశపు రాజులు పాలిస్తూ వచ్చారు. 1299 సా.శ.లో ఢిల్లీ సుల్తాన్ అలాఉద్దీన్ ఖిల్జీ, అప్పటి వాఘేలా రాజును ఓడించి, గుజరాత్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నాడు. అప్పటి నుండి అంటే 13వ శతాబ్దం నుండి అది ముస్లింల పాలన కిందే ఉండిపోయింది. తర్వాత 1411లో అహ్మద్ షా అనే రాజు తన పేర అహ్మదాబాద్ నగరం ఏర్పాటు చేసుకుని, అక్కడి నుండి పాలించాడు. 16వ శతాబ్దం చివరి నాటికి ఆ ప్రాంతమంతా మొఘలుల ఆధీనంలోకి వచ్చింది. 18వ శతాబ్దపు మధ్యలో మరాఠాలు ఏదో కొద్దికాలం స్వాధీనం చేసుకున్నారు. కానీ, 1818నాటికి గుజరాత్ ప్రాంతం బ్రిటిష్ వారి ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలోకి వచ్చింది. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గుజరాత్ ప్రావిన్సెస్‌ను బొంబాయి స్టేట్‌లో కలిపారు. 1956లో కచ్, సౌరాష్ట్రలు కూడా అందులో కలిశాయి. అయితే 1 మే 1960న బొంబాయి స్టేట్ విడిపోయి గుజరాత్, మహారాష్ట్రలుగా ఏర్పడ్డాయి. భాషల ఆధారంగా దేశంలో రాష్ట్రాల విభజన జరుగుతూ వస్తున్న కారణంగా, గుజరాతీ, మరాఠీ భాషలు మాట్లాడేవారు విడిపోయారు.

మొఘల్ చక్రవర్తి అక్బర్ పాలిస్తున్న సమయంలో ఈ 'గుజరాత్' అనే పదం రూపుదిద్దుకుందని 'జహంగీర్ నామా'లో ఉంది. దీని హిందీ అనువాదం మున్షీదేవీ ప్రసాద్ కృత్ చేశారు. అందులోని 51వ పేజీలో పూర్తి వివరాలు ఉన్నాయి. జహంగీర్ చక్రవర్తి మాత్రమే కాదు, రచయిత కూడా! ఆయన తన ఆత్మకథను "తుజుక్ ఎ-జహంగీరి" పేరుతో రాసుకున్నాడు. అదే 'జహంగీర్ నామా'గా ప్రసిద్ధి పొందింది. దీని ఇంగ్లీష్ అనువాదం వీలర్ యం. తాక్స్టన్ చేశారు. జహంగీర్ నామాలో అక్బర్ ప్రసక్తి, ఆయన కట్టించిన కోట ప్రసక్తీ ఉన్నాయి. అక్బర్ ఒకసారి కశ్మీర్‌కు ప్రయాణమైపోతూ మార్గమధ్యంలో చీనాబ్ నది ఒడ్డుకు వచ్చాడు. అక్కడి ఆహ్లాదకరమైన వాతావరణానికి పరవశించిపోయి, అక్కడ ఒక ఖిల్లా (కోట) కట్టించుకుంటే బావుంటుందనుకున్నాడు. అనుకున్నదే తడవుగా నిజంగానే అక్కడ కోట కట్టించాడు. ఆ ప్రాంతంలో గుర్జర్ల / గుజ్జర్ల జనాభా అధికం కాబట్టి దాన్ని ఆయన గుజరాత్ అన్నాడు.

కొన్ని శతాబ్దాలు గడిచిన తర్వాత, ఆ ప్రాంతంలో దారి దోపిళ్ళకు పాల్పడే వారిని 'గుజ్జర్లు' అనేవారు. అక్బర్ కట్టించిన ఆ కోట, పరిసర ప్రాంతాలు గుజ్జర్లు తలదాచుకోవడానికి పనికొచ్చింది. అయితే ఇండియా - పాకిస్థాన్‌ల విభజన సమయంలో ఆ కోటా ఆ పరిసర ప్రాంతాలూ పాకిస్థాన్‌లోకి వెళ్ళిపోయాయి. మిగిలిన గుజరాత్, భారత్‌లో మహారాష్ట్రలో కలిసి ఉండేది. భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు విడిపోయినప్పుడు గుజరాత్-మహారాష్ట్ర విడిపోయాయి.

మొఘలులంటే, ముస్లింలంటే మండిపడే ఆరెస్సెస్-బీజేపీ ప్రభుత్వం, తక్షణం గుజరాత్ పేరు మార్చుకోవాలి కదా? ఎందుకంటే, ఆ ప్రాంతాన్ని గుర్తించి, దానికి ఆ పేరు పెట్టినవాడు అక్బర్ చక్రవర్తి. ఆ ప్రాంతంలో ఉన్న గుర్జర్ల-గుజ్జర్ల జనాభాకు ప్రాధాన్యమిచ్చి ఆ పేరుకు రూపకల్పన చేయడమే కాకుండా, దాన్ని ఒక ప్రత్యేక పరగణాగా కూడా ప్రకటించాడు. మరి అక్బర్‌పై తమ కోపం ప్రకటించాలంటే తక్షణం గుజరాత్ పేరు మార్చాలి. లేదా దేశంలో ఇటీవల మార్చి, కొత్తగా పెట్టిన పేర్లను రద్దు చేయాలి. లేదా దేశంలో ఇటీవల మార్చి, కొత్తగా పెట్టిన పేర్లను రద్దు చేయాలి. పాత పేర్లను యధాతథంగా ఉండనీయాలి. జహంగీర్ నామా 22-25 పేజీలలో ఉన్న సమాచారం ప్రకారం - హిందూ రాజులు మొఘలులకు అణిగిమణిగి ఉన్నవారే. కుచ్‌వాహ రాజ్‌పుత్ మాన్‌సింగ్



కుటుంబం మూడు తరాలుగా మొఘలుల సేవలో నిమగ్నమై ఉన్నారు. మాధవ్‌సింగ్ జగన్నాథ్, రాజా మనోహర్, రాణాసాగర్, రాజాబీర్‌సింహ్ దేవ్ మొదలైన వారంతా మొఘలుల వద్ద గులాంగిరి చేసినవారే. ఆనాటి మొఘల్ చక్రవర్తులతో సత్సంబంధాలు నెలకొల్పుకుని, తమ ఆడబిడ్డల్ని వారికిచ్చి పెండ్లి చేయడానికి ఉత్సాహపడ్డవారే - మరి, వారి వారసులే ఇప్పుడు ముస్లిం విరోధులు ఎందుకయ్యారూ? అన్నది మన ప్రశ్న! ఆత్మవిమర్శ చేసుకునే పనే లేదా? గతాన్ని శాశ్వతంగా పాతిపెట్టడం ఏ ప్రభుత్వాలకూ చేతకాదు. ప్రభుత్వాలు తాత్కాలికం! చరిత్ర శాశ్వతం!!

తాము గుజ్జర్‌లమని ఛాతీలు విరుచుకుని గర్వంగా చెప్పుకునేవారు కొంచెం ఆలోచించాలి. గుజ్జర్‌ల పూర్వీకులంతా దారిదోపిడీదార్లు అన్నది గుర్తుంచుకోవాలి. ఆ సంప్రదాయం ఈనాటికీ కొందరు గుజరాతీయులు కొనసాగిస్తున్నారు. బ్యాంకులు లూటీ చేసి, రూ.లక్షల కోట్లు దోచుకుని పారిపోయిన వారంతా గుజరాతీయులే. వారికి తగిన రక్షణ కల్పించిన భారత ప్రధాని గుజరాతీయుడే. దేశ రక్షణ బాధ్యత చూడాల్సిన కేంద్ర హెూంమంత్రి గుజరాతీయుడే. నిజమే! మణిపూర్‌లో భారత్‌మాత హత్యకు గురైంది - కుతంత్రాలకు, దోపిడీకి మరోపేరు గుజరాత్ అనేది రుజువైంది. ఇక్కడ లాలూప్రసాద్ యాదవ్ ప్రకటన పరిగణనలోకి తీసుకోవాలి. ఆయన అంటాడూ... "అరవైయేండ్లుగా ఒక్కగాంధీ ఈ దేశం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకుని పారిపోలేదు. కానీ, ఎనిమిది సంవత్సరాలలో ముగ్గురు గుజరాతీ మోడీలు ఈ దేశం నుంచి లక్షల కోట్ల రూపాయలు దోచుకుని పారిపోయారు" అని!! అది మరి గుజ్జర్ల వంశం కదా? తమ వారసత్వాన్ని వారు నిలబెట్టుకుంటున్నారు?? వారి దోపిడీకి గురవుతూ, వారితో మోసపోతూ ఉండటం ఈ దేశ ప్రజలకు అవసరమా?

గుర్జర్లు లేదా గుజ్జర్లు అంటే - విద్రోహ చర్యలకు పాల్పడే వారు - అని బ్రిటిష్ రచయితలే చరిత్రలో నమోదు చేశారు. బహుశా 1857 నాటి తిరుగుబాటులో వీరు చురుకుగా పాల్గొన్నందుకు ఆ పేరు అలా పడిపోయిందేమోనని అనుకుందాం. కానీ, వందేండ్ల తర్వాత కూడా గుజ్జర్‌లను 'క్రిమినల్ ట్రైబ్స్' అని ముద్రవేశారు. కుట్రలు, కుతంత్రాలు, మోసపూరితమైన చర్యలకు పాల్పడే నేర ప్రవృత్తి గలవారు అని రాస్తూనే ఉన్నారు. గుజరాత్ నేపథ్యం గురించి, ఆ ప్రాంత వాసుల గురించి చరిత్రనంతా నేను తవ్వితీసింది ఇందుకే... పాఠకులకు ఈ విషయం అర్థం చేయించడానికే! అయితే, గుజరాత్ పౌరులంతా మోసకారులని చెప్పడం నా ఉద్దేశం కాదు. ఆ మాటకొస్తే మహాత్మాగాంధీ గుజరాత్ వాడే. మోసాలు చేసేవారిని మాత్రమే క్షమించరాదన్నది నా ఉద్దేశం. ఈ 'క్రిమినల్ ట్రైబ్స్'కు సంబంధించిన సమాచారం నెట్‌లో ఉంది. ఉత్సుకత గలవారు వెతికి చదువుకోవచ్చు. సూటిగా చెప్పుకోవాలంటే... దేశంలోని బ్యాంకులు ఖాళీ చేసిన వారైనా, ప్రపంచ కుబేరుల జాబితాలో పేరు నమోదు చేసుకున్న వారైనా, దేశ నాయకులై అబద్ధాలతో అధికారం చలాయిస్తున్న వారైనా - అందరికందరూ గుర్జర్లే / గుజ్జర్లే/ గుజరాతీయులే. అక్బర్ కాలం నుండి కొనసాగుతున్న వారి పూర్వీకుల వృత్తిని కొనసాగిస్తున్న వారే - వారి బండారం బయట పడుతుందనే కాబోలు, మొఘలుల చరిత్ర పాఠ్యాంశాల్లోంచి తొలగిస్తున్నారు. కాల ప్రవాహంలో అన్నీ మారుతూనే ఉంటాయి. ఒకప్పటి బుద్ధదేశ్ తర్వాత కాలంలో గుర్జర్ దేశ్ అయ్యింది. ఇది ఇలాగే మోసకారుల నిలయంగా ఉండిపోవాలని ఈ దేశ ప్రజలు కోరుకోవడం లేదు. పరిస్థితులు పునరావృతమై, మళ్ళీ మానవీయ విలువలతో కూడిన 'బుద్ధదేశ్' ఎందుకు కాకూడదూ? అని అనుకుంటున్నారు.

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త.

అన్నదాతలు అనాధలా?

> రైతు కోరుకుంటున్నది నేడు ప్రధానంగా వ్యవస్థాగత సాయం. ముందుగా కల్తీలేని విత్తనాల సరఫరా, సకాలంలో నీరు, విద్యుత్ సౌకర్యం, ఇబ్బందులు లేని పెట్టుబడి, కల్తీలేని ఎరువులు, పురుగుమందులు, సేంద్రీయ వ్యవసాయం అయితే తగు వనరులు, పనిముట్లు సరఫరా, అన్నింటికంటే ముఖ్యం. పంట చేతికొచ్చాక గిట్టుబాటు ధర, కొనుగోలు. రైతు ఖాతాలకు వెనువెంటనే డబ్బు జమ. ఇవేమీ రైతుకు పేరాశలు కావు. దక్కవలసిన న్యాయం. కానీ దక్కదు. వీటన్నింటికి కేంద్ర, రాష్ట్ర సర్కారులు రాజకీయ సంకల్పంతో పూచీపడకపోవడం వల్లనే రైతు పరిస్థితి నానాటికి విషమిస్తున్నది.



కె. శాంతారావు
9959745723

'బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి కాదు, భారత రైతు సమితి. కేసీఆర్ అంటే కాల్వలు, చెరువులు, రిజర్వాయర్లు' అని రాష్ట్ర మంత్రి హరీష్‌రావు చెప్పుకుంటే చెప్పుకోవచ్చు గాక. మరి ప్రతిరోజు ఎక్కడో ఓచోట రైతు ఆత్మహత్యల వార్తలను మనం ఎందుకు చూస్తున్నాం? ఈ ప్రశ్నకు బదులేది? అలా చూసి చూసి మన హృదయాలు కూడా మొద్దుబారుతున్నాయేమోనని భయం కొల్పుతున్నది కదూ. కాలం కలసిరాక, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలో కేంద్ర రాష్ట్ర సర్కా రులు, మార్కెట్ దళారులు, వ్యాపారులు, బ్యాంకులు, వడ్డీవాళ్లు చేసే మోసాలు తాళలేక అప్పులు బాధలు పెరిగి, అభిమాన ధనుడైన రైతు గత్యంతరం లేని స్థితిలో ఆత్మహత్యకు పాల్పడుతున్నాడనే విషయం అందరకూ తెలిసిందే. వడ్ల గింజలో బియ్యపు గింజలా ఇదో బహిరంగ రహస్యం.

భారతదేశం వ్యవసాయ దేశం కనుక దేశాభివృద్ధి ఏదైనా సరే రైతు కేంద్రంగానే సాగాలనే స్వరాజ్య లక్ష్యానికి అడుగడుగునా తూట్లు పడుతూనే ఉన్నాయి. 1990లో ప్రారంభమైన ప్రపంచీకరణ సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాలు ముమ్మరమవుతున్న కొద్దీ రైతు రోడ్డున పడటం తీవ్రమవుతున్నది. వ్యవసాయం మనదేశానికి ప్రాణప్రదమైన ఉపాధిరంగమే కాదు, మన భారతీయుల జీవన విధానం, సంస్కృతి. ఈ సత్యాన్ని దోపిడీ పాలకులు విస్మరించారు. అందుకే వ్యవసాయంపై మన పార్లమెంటులో స్థిరమైన ఓ శాస్త్రీయ చర్చ జరగాలన్న జాతీయ పాత్రికేయులు పాలగుమ్మి సాయినాథ్ మాటలు అరణ్యరోదనగానే మిగిలాయి.

ఆగస్టు 15న అందరూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉంటే, మనోజ్‌రాథోడ్(35) అనే మహారాష్ట్ర యువరైతు ఈ వ్యవసాయంతో నేను బతకలేకపోతున్నాను మొర్రో అంటూ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఒక్క ఏడాదిలో మహారాష్ట్ర విదర్భ ప్రాంతంలో 1565మంది రైతులు ఇలా ఆత్మహత్యలకు పాల్పడ్డట్టు వార్తలొచ్చాయి. 'అయితే ఇదేం కొత్త సమస్య కాదు, ఎన్నో ఏండ్ల నుండి రైతులు ఇలా చచ్చిపోతునే ఉన్నారు. ఇది మామూలే' అని సాక్షాత్తూ ఆ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అబ్దుల్ సత్తార్ చాలా తేలిగ్గా పెదవి విరిచారు.మనిషి ప్రాణానికి, అందునా అన్నంపెట్టే రైతన్న బలవన్మరణం పట్ల ఆ శాఖ మంత్రి హృదయ స్పందన ఇదా! రైతుకు ఇస్తున్న విలువ ఇదా? అని నివ్వెరపోవడం కొందరికే పరిమితమైపోయింది. అసహజ మరణం పట్ల మానవ స్పందన ఇంతగా జడత్వానికి లోనవడం విషాదమే కాదు, ఆత్మహత్యా సదృశ్యం కూడా అనేది మానసిక శాస్త్రవేత్తల విశ్లేషణ.

2021లో దేశవ్యాప్తంగా 10,381 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డట్టు సమాచారం. 1995 నుండి దేశంలో నాలుగు లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డట్టు అంచనా. ఈ సంఖ్య చిన్నదేమీ కాదు. దేశ విస్తృత ప్రయోజనాలతో ముడిపడిన కీలకమైన సున్నితాంశంగా దీనిని పరిగణించాలని సుప్రీంకోర్టు అప్పుడు వ్యాఖ్యానించింది. రైతు రక్షణకు తాత్సారం చేయక వ్యవసాయనికి సంబంధించి ఓ సమగ్ర జాతీయ విధానం రూపొందించాలని కూడా ఉద్ఘాటించింది. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక మన తెలంగాణలో ఈ పదేండ్ల కాలంలో 88వేల మంది రైతులు మృతిచెందినట్టు కాంగ్రెస్ నేత రేవెంతరెడ్డి విమర్శిస్తున్నారు. అంటే సగటున ఏడాదికి 8వేల మందికి పైగా మృతి. ఇది కూడా పెద్ద సంఖ్యే. కోట్లాది రూపాయల రైతు బంధు వంటి పథకాల దారి పథకాలదే. ఫలితాల దారి ఫలితాలదే అన్న చందంగా తయారైంది పరిస్థితి.

రైతు కోరుకుంటున్నది నేడు ప్రధానంగా వ్యవస్థాగత సాయం. ముందుగా కల్తీలేని విత్తనాల సరఫరా, సకాలంలో నీరు, విద్యుత్ సౌకర్యం, ఇబ్బందులు లేని పెట్టుబడి, కల్తీలేని ఎరువులు, పురుగుమందులు, సేంద్రీయ వ్యవసాయం అయితే తగు వనరులు, పనిముట్లు సరఫరా, అన్నింటికంటే ముఖ్యం. పంట చేతికొచ్చాక గిట్టుబాటు ధర, కొనుగోలు. రైతు ఖాతాలకు వెనువెంటనే డబ్బు జమ. ఇవేమీ రైతుకు పేరాశలు కావు. దక్కవలసిన న్యాయం. కానీ దక్కదు. వీటన్నింటికి కేంద్ర, రాష్ట్ర సర్కారులు రాజకీయ సంకల్పంతో పూచీపడకపోవడం వల్లనే రైతు పరిస్థితి నానాటికి విషమిస్తున్నది. పద్మవ్యూహంలో చిక్కిన అభిమన్యుడిలా జీవన పోరాటం సాగించాల్సిన పరిస్థితి



ఏర్పడింది. ఇలా ఎంతకాలం? రైతుల్నే కాదు, రైతు పక్షపాతి అయిన ప్రతిపౌరుడ్ని వేధిస్తున్న ప్రశ్న ఇది.

అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలకు కళ్ళముందే చేతికొచ్చిన పంట అతలాకుతలమై లబోదిబో అంటుంటే బీమాకింద ఇచ్చే సొమ్ము ముష్టిలా కన్పిస్తే అది అన్నదాతలను అవమానించినట్లు కాదా..? కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుబేరుల మొండి బకాయిలు పదమూడు లక్షల కోట్లు మాఫీ చేసింది. కానీ రైతుల రుణమాఫీ పట్ల పిల్లిగంతులు వేస్తుంది. ఇకపోతే భారత రైతు సగటు ఆదాయం రోజుకు రూ.277లు అని ఇటీవల ఒక సర్వే తెలిపింది. ఈ నామమాత్ర ఆదాయంతో కుటుంబాన్ని రైతు పోషించగలడా? పిల్లల్ని చదివించుకోగలడా? ఆలోచించాలి. 'వాస్తవానికి భారతదేశంలో రైతే రాజు కానీ అతడ్ని మనం బానిసగా మార్చాం' అని మహాత్మాగాంధీ ఏనాడో చెప్పిన మాటలు నిజం కాదా?

పాలకపార్టీలకు ప్రజానుకూలమైన ఏ సిద్ధాంతం లేకుండా పదవీవ్యామోహ రాజకీయాలే పరమార్థం అయినప్పుడు రైతుప్రాణం శ్రేయస్సుకన్నా రైతుల ఓట్లే మిన్న అన్న రాజకీయం ముందుకొస్తున్నది. అప్పుడు రైతు ఆత్మహత్యలన్నీ ఈ పాలనా వ్యవస్థ చేస్తున్న హత్యలగానే భావించడంలో తప్పేముంది? కాగా, ఇప్పుడు మన భారత రైతుపై కార్పొరేట్ పడగనీడ దట్టంగా కమ్ముకుంటున్నది. ఫలితంగా మూడుకోట్ల మంది వ్యవసాయాన్ని వీడి ఉపాధికరువై ఇతర రంగాలకు వలసపోయారు. కార్పొరేట్లకు అనుగుణంగా మూడు నల్లచట్టాలు మోడీ ప్రభుత్వం కరోనా కాలంలో అకస్మాత్తుగా తీసుకువస్తే, వాటికి వ్యతిరేకంగా ఏడాదిపాటు ఢిల్లీలో సమరశీల కిసాన్ ఉద్యమం నడవడం, 750మంది రైతులు బలికావడం తెలిసిందే కదా! ప్రస్తుతం మన రైతుల్లో నూటికి 86మంది సన్నా, చిన్నకారు రైతులు, మాగాణి-మెట్ట ఏదైనా 10 ఎకరాల్లోపే సాగు చేస్తుంటారు. వీరిలో సింహభాగం కౌలురైతులే. ఈ చిన్న కమతాల భూమి యంత్రీకరణ సాగుకు ఇప్పుడు అడ్డుగా ఉన్నద నేది కార్పొరేట్ యజమానుల వాదన. వ్యవసాయంలో యాంత్రీకరణ అమెరికలో 95శాతం, బ్రెజిల్‌లో 75శాతం, చైనాలో 60శాతం ఉంటే. మన దేశంలో 47శాతం మాత్రమేనని వారు వాపోతున్నారు.

ఇంతదాడి జరుగుతున్నా ఇప్పటికీ భారత ప్రజానీకం 55శాతం మంది వ్యవసాయరంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు.యాంత్రీకరణలో భాగంగా డ్రోన్‌లు, రోబోల పనివిధానం మన వ్యవసాయంలో కూడా ప్రవేశించింది కాదనలేం.కానీ ఆకాశాన్ని అంటే ఈ యాంత్రీకరణ ఖర్చులను మన చిన్న రైతు అందుకోలేడు. పైగా యాంత్రీకరణ వలన అనూహ్యంగా పెరిగే నిరుద్యోగాన్ని అంచనా వేయడంలోనూ, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడంలోనూ పాలకులు శ్రద్ధచూపడం లేదు. ఎందుకంటే వారి దృష్టి అంతా కార్పొరేట్ రంగంపైనే. ఎన్నికల బాండ్ల రూపంలో కార్పొరేట్ల నుండి పాలక పార్టీలకు భారీ ఫండ్ సమకూరుతుంది మరి. ఈ కారణంగా ఒకనాడు వ్యవసాయంతో స్వయం సంపూర్ణ గ్రామీణ వ్యవస్థగా భాసిల్లిన పల్లెలు శిథిలావస్థకు చేరుకుంటాయి. రైతేరాజు అనుకునే అన్నదాత తన భూమిపైనే బానిసగానో అనాధగానో ముమ్ముందు మారే పరిస్థితి ఏర్పడటం పట్ల ఆర్థికవేత్తలతో పాటు సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతున్నది.

మోదానీ పాలనకు సమాధి

కార్పొరేట్, మతతత్వ శక్తులను ఓడించి తీరుతాం

- కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యపోరాటం
- శ్రమజీవుల చారిత్రాత్మక సదస్సు పిలుపు
- అక్టోబర్ 3న బ్లాక్ డే
- నవంబర్‌లో రాజ్ భవన్ల వద్ద మహా పడావ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) ఉమ్మడిగా పోరాడాలని తీర్మానించాయి. గురువారం ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగుల సమాఖ్యల ఉమ్మడి వేదిక, వందలాది రైతు సంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) ఆధ్వర్యంలో "జాతీయ ఐక్యత, సామాజిక సామరస్యం, లౌకిక వాదం పట్ల కార్మికులు, రైతుల నిబద్ధత" నినాదంతో అఖిల భారత కార్మిక, కర్షక సదస్సు జరిగింది. ఈ సదస్సు నాలుగు పేజీల డిక్లరేషన్‌ను ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్పొరేట్ అనుకూల, మతతత్వ, నిరంకుశ బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల మోదానీ పాలనను ఓడించడానికి దేశవ్యాప్తంగా విస్తృతమైన పోరాటానికి పిలుపునిచ్చింది. సమస్యలపై ఆందోళనలను ఉధృతంగా నిర్వహించాలని నిర్ణయించింది. రైతు ఉద్యమం, విద్యుత్ ఉద్యోగుల ఐక్య ఉద్యమం, బీపీసీఎల్, సీఈఎల్, స్టీల్ ప్లాంట్లలో కార్మికుల నిరసనల వంటి ఉమ్మడి పోరాటాల విజయాన్ని గుర్తిస్తూ, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను సవాలు చేసేందుకు సమన్వయం పటిష్టంగా ఉండాలని సదస్సు నిర్ణయించింది. ప్రభుత్వం అనుసరిస్తున్న విధ్వంసకర విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు, రైతులు, సమస్త శ్రామికులు ఏకం కావాలని కోరుతూ కార్యా చరణను ప్రకటించింది.

సదస్సులో పాల్గొనేందుకు దేశం నలుమూలల నుంచి వేలాది మంది తరలివచ్చారు. సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్, అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షుడు అశోక్ ధావలే, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి అమర్జీత్ కౌర్, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు అశోక్ సింగ్, హర్భజన్ సింగ్ సిద్దు (హెచ్ఎంఎస్), మనాలి షా (సేవా), జి. దేవరాజన్ (టీయూసీసీ), శత్రుజీత్ (యూటీయూసీ) రమేష్ పరాశర్ (ఏఐ) యూటీయూసీ) , రైతు నాయకులు జోగీంద్రపాల్ సింగ్ ఉగ్రహా, యుద్వీర్ సింగ్ మాట్లాడారు. హసన్ మొల్లా, ఎఆర్ సింధు, పి కష్ణప్రసాద్, షహనాజ్, విఎస్ గిరి , బల్దేవ్ సింగ్ నిహల్‌గడ్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

సదస్సు డిమాండ్లు

- ఆహార భద్రతకు హామీ ఇవ్వాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను యూనివర్సిలైజేషన్ చేయాలి.
- అందరికీ ఉచిత విద్య, ఆరోగ్యం, నీరు, పారిశుధ్యం హక్కుకు హామీ ఇవ్వాలి. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి.
- పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలి.
- అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఏ) కఠినంగా అమలు చేయాలి. అటవీ (పరిరక్షణ) చట్ట సవరణలను, బయో డైవర్సిటీ యాక్ట్, స్థానికులకు సమాచారం ఇవ్వకుండా అటవీ అనుమతులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వ నిబంధనలను ఉపసంహరించుకోవాలి. భూమిపై హామీ ఇవ్వాలి.
- జాతీయ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి.
- ధరల పెరుగుదలను నియంత్రించాలి. ఆహారం, మెడిసన్, వ్యవసాయ ఇన్‌పుట్స్, వ్యవసాయ యంత్రాలు వంటి నిత్యావసర వస్తువులపై జీఎస్‌టీ తగ్గించాలి. పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్‌పై సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ తగ్గించాలి.
- కోవిడ్ సాకుతో ఉపసంహరించిన సీనియర్ సిటిజన్, మహిళలు, వికలాంగులు, క్రీడాకారులు రైల్వే రాయితీలు పునరుద్ధరించాలి.
- ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్‌ను క్రమం తప్పకుండా నిర్వహించాలి.
- ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ శాఖల ప్రయివేటీకరణను ఆపాలి. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ (ఎన్ఎంపీ)ను రద్దు చేయాలి. ఖనిజాలు, లోహాల తవ్వకాలపై ప్రస్తుత చట్టాన్ని సవరించాలి. స్థానిక వర్గాలకు ముఖ్యంగా ఆదివాసీలు, రైతుల అభ్యున్నతి కోసం బొగ్గు గనులతో సహా అన్ని గనుల నుండి లాభంలో 50 శాతం వాటాను ఇవ్వాలి.
- విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి. ప్రీ-పెయిడ్ స్మార్ట్ మీటర్లు వద్దు.
- పని చేసే హక్కును ప్రాథమికంగా చేయాలి. మంజూరైన పోస్టులను భర్తీ చేయాలి. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి. ఉపాధి హామీ (ఏడాదికి 200 రోజులు పని, రూ.600 వేతనం) విస్తరించాలి. పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి.
- రైతులకు విత్తనాలు, ఎరువులు, విద్యుత్‌పై సబ్సిడీని పెంచాలి. రైతులు పండించే అన్ని పంటలకు సి2ం50 శాతం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) చట్టబద్ధ చేయాలి. సేకరణకు హామీ ఇవ్వాలి. రైతుల ఆత్మహత్యలను అరికట్టాలి.
- కార్పొరేట్ అనుకూల పీఎం ఫసల్ బీమా యోజనను ఉపసంహరించుకోవాలి. సమగ్ర ప్రభుత్వ రంగ పంటల బీమాను ఏర్పాటు చేయాలి. వాతావరణ మార్పు, కరువు, వరదలు, పంట సంబంధిత వ్యాధుల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు అన్ని పంటలకు బీమా పథకం అమలు చేయాలి.
- అన్ని వ్యవసాయ కుటుంబాలను అప్పుల ఊబి నుంచి విముక్తి చేయడానికి సమగ్ర రుణ మాఫీ పథకాన్ని ప్రకటించాలి.
- చారిత్రాత్మక కిసాన్ పోరాటం సందర్భంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లిఖితపూర్వక హామీలను అమలు చేయాలి. అమరులైన రైతులందరికీ సింఘూ (ఢిల్లీ-హర్యానా) సరిహద్దులో స్మారక చిహ్నం నిర్మించాలి. పరిహారం చెల్లించి రైతు కుటుం బాలకు పునరావాసం కల్పించాలి. పెండింగ్‌లో ఉన్న కేసులన్నింటినీ ఉపసంహరించు కోవాలి. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాని ప్రాసిక్యూట్ చేయాలి.
- నాలుగు లేబర్ కోడ్‌లు, స్థిర కాల ఉపాధిని ఉపసంహరించుకోవాలి. పనిలో సమానత్వం, భద్రతను అందించాలి.

కార్మికుల క్యాజువలైజేషన్ ఆపాలి. అన్ని కేటగిరీల అసంఘటిత రంగ కార్మికుల రిజిస్ట్రేషన్ చేయాలి. వారికి పెన్షన్‌తో సహా సమగ్ర సామాజిక భద్రత అందించాలి.

- భవన నిర్మాణ కార్మికులకు ఈఎస్ఐ కవరేజీని అందించాలి. సంక్షేమ నిధి నుంచి ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న కార్మికులందరికీ ఆరోగ్య పథకాలు, ప్రసూతి ప్రయోజనాలు, జీవిత, వైకల్య బీమా ఇవ్వాలి.
- గృహ కార్మికులు, గృహ-ఆధారిత కార్మికులపై ఐఎల్ఓ ఒప్పందాలను అమలు చేయాలి. తగిన చట్టాలను రూపొందించాలి. వలస కార్మికులపై సమగ్ర విధానాన్ని రూపొందిం చాలి. ఇప్పటికే ఉన్న ఇంటర్-స్టేట్ మైగ్రెంట్ వర్క్‌మెన్ (ఉపాధి నియంత్రణ) చట్టం-1979ని బలోపేతం చేయాలి. వారికి సామాజిక భద్రత అందించాలి.
- ఎన్‌పీఎస్‌ని రద్దు చేయాలి. ఓపీఎస్‌ని పునరుద్ధరించాలి. అందరికీ సామాజిక భద్రతను అందించాలి.
- సూపర్ రిచ్‌పై పన్ను విధించాలి. కార్పొరేట్ పన్నును మెరుగుపరచాలి. సంపద పన్ను, వారసత్వ పన్నును మళ్లీ ప్రవేశపెట్టాలి... రాజ్యాంగ విలువలపై దాడిని ఆపాలి. భావప్రకటనా స్వేచ్ఛ, అసమ్మతి హక్కు, మత స్వేచ్ఛ, వైవిధ్యం
- సంస్కృతులు, భాషలు, చట్టం ముందు సమానత్వం, దేశం సమాఖ్య నిర్మాణం మొదలైన వాటిపై దాడిని ఆపాలి.

జాతీయ పిలుపు

- 2021లో ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీలో రైతుల ఆందోళన సందర్భంగా రైతులపై జరిగిన మారణకాండకు సూత్రధారి అయిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను మంత్రి వర్గం నుంచి తొలగించాలని కోరుతూ అక్టోబర్ 3న నిరసన దినం (బ్లాక్ డే) పాటించాలి.
- నవంబర్ 26 నుంచి 28 వరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రాజ్ భవన్ల ఎదుట పగలు, రాత్రి ధర్నా (డే అండ్ నైట్ మహాపడావ్) నిర్వహించాలి.
- ఈ ఏడాది డిసెంబర్‌లో, వచ్చే ఏడాది జనవరిలో దేశవ్యాప్త ఐక్య పోరాటానికి సిద్ధం కావాలి.



బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు దేశ ఐక్యత, సమగ్రతకు ముప్పు..

2014 నుంచి కేంద్ర ప్రభుత్వం దూకుడుగా అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల దేశంలో భయంకరమైన పరిస్థితి నెలకొంది. ఆర్థిక వ్యవస్థలో వినాశకరమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. దేశ ఐక్యత, సమగ్రతకు తీవ్ర ముప్పు ఏర్పడింది.

తపన్ సేన్



కార్పొరేట్ విధానాల వల్ల సంక్షోభంలో వ్యవసాయం..

దేశంలో వ్యవసాయం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. దీని ఫలితంగా రైతుల ఆదాయాలు పడిపోతున్నాయి. రైతులలో అప్పులు, ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా నేతృత్వంలోని చారిత్రాత్మక 13 నెలల సుదీర్ఘ పోరాటానికి తలవంచిన ప్రభుత్వం రాతపూర్వక హామీలు ఇచ్చినా వాటిని అమలు చేయడంలో విఫలమైంది.

అశోక్ ధావలే

పెరుగుతున్న నిరుద్యోగం..

పెరుగుతున్న నిరుద్యోగం, తగ్గుతున్న ఉద్యోగ భద్రత, నిత్యావసర వస్తువుల ధరలతో కార్మికులు, పేదలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొత్త లేబర్ కోడ్‌లతో కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. సామాజిక భద్రత కరువై పేదరికంలోకి నెట్టబడుతున్న వ్యవసాయ, వలస కార్మికులు అధ్వాన స్థితిని అనుభవిస్తున్నారు.

అశోక్ సింగ్

కార్పొరేట్లకు రుణమాఫీ ..

ప్రయివేటీకరణ విధానాలను కేంద్రం తక్షణమే ఆపాలి. సాధారణ ప్రజలపై అధిక పన్నులు వేస్తున్నారు. కార్పొరేట్లకు పన్నులు తగ్గిస్తున్నారు. కార్పొరేట్లకు రుణ మాఫీలు పెరిగాయి. దేశంలో సమాఖ్య నిర్మాణం క్షీణించింది. విభజించే మత విధానాలు, అసమ్మతిని అణిచివేసే ప్రయత్నాలు తీవ్రమయ్యాయి.

అమర్జీత్ కౌర్

ఎంఎస్‌పీకి చట్టపరమైన హామీ ఇవ్వాలి

కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రాతపూర్వక హామీలు అమలు చేయాలి. పీఎంఎఫ్‌బీవైను ఉపసంహరించుకోవాలి. అన్ని పంటలకు సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి.

జోగిందర్ సింగ్ ఉగ్రహన్

విలువలకు ద్రోహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పొత్తుల విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్ర క్షమించరాని తప్పు చేశారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. విలువలు కాకుండా రాజకీయమంటే నమ్మకద్రోహం అనేలా చేశారని అన్నారు. మిత్రధర్మం పాటించకుండా ఏకపక్షంగా బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించారని చెప్పారు. ఈ పరిణామాలకు తాము కుమిలిపోయేది లేదనీ, సవాల్‌గా తీసుకుంటామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. కమ్యూనిస్టు పార్టీని మరింత కసితో పటిష్టం చేస్తామనీ, గెలిచేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో రెండు రోజుల పాటు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ, కార్యవర్గ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేణి శంకర్, ఈటి నర్సింహాలతో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కూనంనేని మాట్లాడారు. ఇంతకాలం తాము మిత్ర పక్షంగా ఉంటూ ప్రజాసమస్యలపై పోరాటాలు చేస్తూనే స్నేహపూర్వకంగా సలహాలిచ్చామని గుర్తు చేశారు. రాబోయే కాలంలో సమరశీల పోరాటాలను నిర్వహిస్తామన్నారు. అయితే ఇతర పార్టీల్లాగా తాము వ్యక్తిగతంగా తిట్టబోమనీ, విధానపరంగానే విమర్శలు చేస్తామన్నారు. అయితే కమ్యూనిస్టులు మిత్రధర్మం మరిచారంటూ ఓ పత్రికలో వచ్చిందని చెప్పారు. ఇది దొందే దొంగ అన్నట్టుగా ఉందన్నారు. 2004, 2009లో టీఆర్ఎస్, సీపీఐ ఒకే కూటమిలో ఉన్నాయని గుర్తు చేశారు. అయినా 2004లో వెన్నుపోటు పొడుస్తూ సీపీఐకి కేటాయించిన నల్లగొండ ఎంపీ స్థానంలో సురవరం సుధాకర్ రెడ్డి, ఇందుర్తిలో చాడ వెంకట్‌రెడ్డిపై టీఆర్ఎస్ అభ్యర్థులను పోటీ పెట్టిందని విమర్శించారు. 2009లో హుస్నాబాద్‌లో చాడపై టీఆర్ఎస్ అభ్యర్థి పోటీ చేశారని వివరించారు. మిత్రద్రోహం చేసిందెవరో చెప్పాలని డిమాండ్ చేశారు.

2004లో కాంగ్రెస్‌తో, 2009లో టీడీపీతో టీఆర్ఎస్ పొత్తు పెట్టుకోలేదా? అని ప్రశ్నించారు. టీఆర్ఎస్‌కు మొట్టమొదటి రాజ్యసభ స్థానం ఆ పార్టీ సెక్రెటరీ జనరల్ కె కేశవరావు తనతో సహా సీపీఐకి చెందిన నలుగురు ఎమ్మెల్యేల మద్దతుతో గెలిచారని గుర్తు చేశారు. హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో మద్దతు ప్రకటించినా ఆర్టీసీ సమ్మెతో ఉపసంహరించుకున్నామనీ, తర్వాత దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో, ఖమ్మంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాతా మధుకు మద్దతిచ్చామని వివరించారు. మునుగోడు ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకే బీఆర్ఎస్‌కు మద్దతిచ్చామని అన్నారు. అయితే నిమిష నిమిషానికి వైఖరి మార్చుకున్నది కేసీఆరే తప్ప తాము కాదన్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో సీపీఐ, సీపీఐ(ఎం) ప్రభావితం చేయగలిగిన స్థాయిలో ఉన్నాయని ఆయన చెప్పారు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, రంగారెడ్డి, మెదక్, హైదరాబాద్ జిల్లాల్లో కమ్యూనిస్టుల ప్రభావం ఉంటుందన్నారు. కేవలం సీపీఐకే పది వేల ఓట్లు వచ్చే స్థానాలు 30 నుంచి 40 వరకు ఉంటాయని చెప్పారు.

తెలంగాణ విలీనాన్ని అధికారికంగా జరపాలి

తెలంగాణ విలీన దినోత్సవం సెప్టెంబర్ 17ను అధికారికంగా జరపాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూనంనేని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్లు అవుతున్నా అధికారికంగా ఎందుకు జరపడం లేదని ప్రశ్నించారు. అయితే తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జెండా ఎగరేయడం, ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం ద్వంద్వనీతికి నిదర్శనమని విమర్శించారు. వచ్చేనెల 17న అధికారికంగా జరపాలని కోరారు. వచ్చేనెల 11 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సాయుధ పోరాట కేంద్రాలకు బస్సుయాత్ర నిర్వహిస్తామన్నారు. చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ 'కమ్యూనిస్టుల సాయుధ పోరాటమే లేకుంటే తెలంగాణ మరో పాకిస్తాన్, బంగ్లాదేశ్ అయ్యేదని అన్నారు. మహారాష్ట్ర, కర్నాటక తరహాలో అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో విలీన దినోత్సవాన్ని నిర్వహించి కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. నాటి పోరాట స్మారకాన్ని, స్మృతి వనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్‌లో మెట్‌లైఫ్

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్

- ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక, బీమా సేవల సంస్థ
- ఆ సంస్థ ప్రతినిధులతో కేటీఆర్ సమావేశం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇప్పటికే హైదరాబాద్ నగరం అంతర్జాతీయ దిగ్గజ సంస్థల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు కేంద్రంగా మారింది. ఇదే క్రమంలో మరో ఆర్థిక సేవలు, బీమా దిగ్గజ సంస్థ మెట్‌లైఫ్ హైదరాబాద్ నగరంలో తన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో మెట్‌లైఫ్ కేంద్ర కార్యాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఆ సంస్థ సీనియర్ ప్రతినిధి బందంతో గురువారం సమావేశమయ్యారు. మెట్‌లైఫ్ సంస్థ ప్రపంచంలోనే అత్యధిక మందికి బీమా, ఆర్థిక సేవలు అందిస్తున్న సంస్థగా పేరుగాంచింది. అమెరికా ఫార్చ్యూన్ 500 జాబితాలో ఉన్న ఇంత పెద్ద సంస్థ హైదరాబాద్ నగరంలో తన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు.బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా మెట్‌లైఫ్ సంస్థ నిర్ణయం దోహదం చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం బ్యాంకింగ్, ఫైనాన్స్ సేవలు, బీమా రంగాలను బలోపేతం చేసేందుకు రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి విస్తతంగా ప్రయత్నం చేస్తున్నదని, ఈ ప్రయత్నాలు ఫలించి అనేక దిగ్గజ సంస్థలు ఈ రంగంలో తమ కార్యకలాపాలను హైదరాబాద్ నగరం కేంద్రంగా విస్తరిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే అనేక ప్రఖ్యాత సంస్థలు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఏర్పాటు చేశాయని మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనేక అంతర్జాతీయ, దేశీయ సంస్థలు ఈ రంగంలో హైదరాబాద్ కేంద్రంగా విస్తృతమైన అభివృద్ధిని సాధిస్తున్నాయని, ఇలాంటి ఆకర్షణీయమైన హైదరాబాద్ నగరానికి మెట్‌లైఫ్ సంస్థను స్వాగతిస్తున్నట్టు మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.న్యూయార్క్ నగరంలో విద్యార్థిగా, ఉద్యోగిగా పనిచేస్తున్న కాలంలో మెట్‌లైఫ్ కేంద్ర కార్యాలయ భవన రాజసం, నిర్మాణ శైలి తనను ఎంతో ఆశ్చర్యానికి గురి చేసేదని పేర్కొన్న కేటీఆర్, ఇదే కేంద్ర కార్యాలయంలో తన సొంత రాష్ట్రానికి పెట్టుబడులను కోరుతూ సమావేశం కావడం, తనకు అత్యంత సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు.


హైదరాబాద్‌లో జీహెచ్ఎక్స్ విస్తరణ

గ్లోబల్ హెల్త్ కేర్ ఎక్స్ఛేంజ్(జీహెచ్ఎక్స్) సంస్థ హైదరాబాద్ నగరంలో తన విస్తరణ ప్రణాళికలను ప్రకటించింది. నగరం కేంద్రంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. హెల్త్‌కేర్ రంగానికి అద్భుతమైన అనుకూల వాతావరణం ఉందని, ముఖ్యంగా మానవ వనరులతో పాటు ఈ రంగానికి సంబంధించిన అనేక సంస్థల సమ్మిళిత ఈకో సిస్టం ఉన్నదని సంస్థ తెలిపింది.సంస్థ చీఫ్ కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్ క్రిస్టీ లియోనార్డ్ ప్రతినిధి బందంతో మంత్రి కేటీఆర్ న్యూయార్క్ నగరంలో గురువారం సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం సంస్థ తన విస్తరణ ప్రణాళికలను అధికారికంగా ప్రకటించింది. హెల్త్ కేర్ రంగం పూర్తిగా డిజిటల్ దిశగా తన ప్రయాణాన్ని మొదలు పెట్టిందని, ఇందులో భాగంగా హెల్త్‌కేర్ కంపెనీలు పెద్ద ఎత్తున డిజిటలీకరణ, ఐటీ ఆధారిత సేవలపై విస్తతంగా పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఉన్నదని ఈ సందర్భంగా జీహెచ్ఎక్స్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ సీజే సింగ్ తెలిపారు. ఈ దిశలోనే హైదరాబాద్‌లో తమ విస్తరణ ప్రణాళికలు, గ్లోబల్ కాపబిలిటీ కేంద్రం ద్వారా సంస్థ లక్ష్యాలను అందుకుంటామన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. జీహెచ్ఎక్స్ సంస్థ 2025 నాటికి తన ప్రస్తుత కార్యకలాపాలను మూడింతలు చేసే లక్ష్యంతో విస్తరణ ప్రణాళికలను చేపడుతుందని సంస్థ బందం తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరం కేంద్రంగా ఇంజనీరింగ్, ఆపరేషన్ కార్యకలాపాలను విస్తరిస్తామని, తమ సంస్థ ఇన్నోవేషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఈ విస్తరణ ఉంటుందని సంస్థ ప్రతినిధి బందం తెలిపింది.ప్రపంచ దిగ్గజ సంస్థలు నగరంలో తమ హెల్త్ కేర్ ఆధారిత టెక్నాలజీ ఆధారిత కార్యకలాపాలను విస్తరించేందుకు ముందుకు వస్తున్నాయని ఈ సందర్భంగా కేటీఆర్ తెలిపారు. ఒకవైపు హెల్త్ కేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగానికి చేయూతను అందిస్తూనే ఐటీ ఆధారిత కార్యకలాపాలను పెద్ద ఎత్తున హైదరాబాద్ నగరానికి ఆకర్షించేందుకు ప్రభుత్వం నిరంతరం కషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆలోచనలను బలోపేతం చేసే దిశగా జీహెచ్ఎక్స్ సంస్థ తన విస్తరణ ప్రణాళికలను హైదరాబాద్ కేంద్రంగా ప్రకటించడం పట్ల మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు.

మహిళలపై దాడి మానుకోండి-కవిత ట్వీట్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మూస పద్ధతిలో మహిళలను అవమానించడం, అవహేళన చేయడం మాని, పార్లమెంటులో మహిళా బిల్లు ఆమోదానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీజేపీ నేతలకు హితవు చెప్పారు. ఈ మేరకు గురువారంనాడామె ట్విట్టర్లో పోస్టు పెట్టారు. "మహిళలు ఉన్నత స్థానానికి చేరుకోవడాన్ని బీజేపీ ఓర్వలేక పోతుందా? మీ ప్రయత్నాలు హాస్యాస్పదంగా ఉన్నాయి" అని ట్వీట్ చేశారు.



హైదరాబాద్‌లో..
బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 59,450	▲	220
22 క్యారెట్లు	- 54,500	▲	200
కిలో వెండి	- 80,000	▲	1500



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 106
రిటైల్ (లైవ్)	రూ. 128
స్కిన్‌తో	రూ. 186
స్కిన్‌లెస్	రూ. 211

104 కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్

కోఠి డీంహెచ్ఎస్ ఆవరణలో మహాధర్నా



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖలో పనిచేస్తున్న 104 కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వివిధ జిల్లాల నుంచి వచ్చిన 104 కాంట్రాక్టు ఉద్యోగులు హైదరాబాద్ కోఠిలోని డీఎంహెచ్ఎస్ ఆవరణలో మహాధర్నా నిర్వహించారు. అనంతరం డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు నెలలుగా 104 కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 104 ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. 2008 నుంచి డీఎస్సీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పాయింట్ పద్ధతిలో జీఓ నెం 1636, మెమో నెం20639 ప్రకారం పూర్తిగా ప్రభుత్వం ఆధీనంలోనే (డ్రైవర్లు, డేటాఎంట్రీ ఆపరేటర్లు, ల్యాబ్ ఫార్మసిస్టులు, సెక్యూరిటీ గార్డులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏఎన్ఎంలు) 1,350 మంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. 15 ఏండ్లుగా 104 ఉద్యోగులు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా చాలీచాలని వేతనాలతో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 2022 అక్టోబర్‌లో వాహనాలను పూర్తిగా నిలిపివేసిన సందర్భంగా ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రుల్లో, టి.హబ్ సెంటర్లలో ఉద్యోగులను రీ -డిప్లై చేసిందన్నారు. రెగ్యులరైజేషన్‌కు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ప్రభుత్వం రెగ్యులర్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీఓ నెం.60 ప్రకారం ఉద్యోగులకు స్లాబుల పద్ధతిలో వేతనాలు చెల్లించడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వీరందరికీ ప్రభుత్వమే నేరుగా వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి హైదరాబాద్‌లో ఉన్న రెండో ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగులకు వారు ఇచ్చిన ఆప్షన్ ప్రకారం సొంత జిల్లాలకు బదిలీలు చేయాలన్నారు. హెల్త్ కార్డు లేదా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో 104 ఉద్యోగ నాయకులు సుభాష్ చందర్, గాదె శ్రీనివాస్, వెంకన్న, నవీన్, రచ్చ రవీందర్, విద్యాసాగర్, సతీష్ కృష్ణ ప్రసాద్, ఎండీ మాజీద్, సంతోష్, ఫార్మసిస్ట్ శ్రీధర్ స్వామి, ఫార్మసిస్ట్ మల్లికార్జున్, హనుమంతరావు, విజయ్ కుమార్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేప ప్రసాదం దాత బత్తిని హరినాథ్ గౌడ్ మృతి



నవతెలంగాణ-అడిక్‌మెట్

హైదరాబాద్‌లో ప్రతి ఏడాదీ ఆస్తమా వ్యాధిగ్రస్తులకు చేపప్రసాదం పంపిణీ చేస్తున్న బత్తిని హరినాథ్ గౌడ్(84) మృతిచెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన భోలక్‌పూర్ పద్మశాలీ కాల నీలోని తన నివాసంలో గురు వారం ఉదయం తుది శ్వాస విడిచారు. హరినాథ్‌గౌడ్‌కు భార్య, ఇద్దరు కొడు కులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన అంత్యక్రియలను శుక్రవారం నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. చేపప్రసాదం అంటే బత్తిని హరినాథ్‌గౌడ్ పేరు వినిపిస్తుంది. ఏండ్ల నుంచి మృగశిర కార్తె రోజున ఉబ్బసం వ్యాధిగ్రస్తులకు బత్తిని హరినాథ్ గౌడ్ కుటుంబ సభ్యులు చేపమందు పంపిణీ చేస్తున్నారు. హరినాథ్‌గౌడ్ పూర్వీకులు కూడా ఈ చేప మందును ఉచితంగా అందించేవారు. దాదాపు 176 ఏండ్ల నుంచి ఈ చేప ప్రసాదం పంపిణీ సాగుతున్నది. ఇటీవల మృగశిరకార్తె రోజు జరిగిన చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో బత్తిని హరినాథ్ గౌడ్ పాల్గొన్నారు.



ఇస్రో శాస్త్రవేత్తకు శ్రీచైతన్య అభినందనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చంద్రయాన్-3 విక్రమ్ లాండర్ చంద్రునిపై విజయవంతంగా అడిగిడిన సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలకు శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సీమా అభినందనలు తెలిపారు. భారత అంతరిక్షయాన చరిత్రలోనే ఇది ఒక మరుపురాని విజయమని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళ్‌యాన్, చంద్రయాన్-1,2లను స్ఫూర్తిగా తీసుకుని ఇస్రో శాస్త్రవేత్తలు నిరంతరాయంగా చేసిన కృషికి ఇది నిదర్శనమని తెలిపారు. శ్రీచైతన్య పాఠశాలలో చదివే విద్యార్థులు నాసా, ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో పాల్గొని విజయాలను సాధిస్తున్నారని వివరించారు. నాసా ఏటా నిర్వహించే ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కు పదేండ్లుగా రికార్డు స్థాయిలో శ్రీచైతన్య విద్యార్థులు ఎంపికవుతున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది డల్లాస్‌లో నిర్వహించే ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కు శ్రీచైతన్య స్కూల్ నుంచి 110 మంది విద్యార్థులు హాజరై చరిత్ర సృష్టించారని తెలిపారు. హర్షవర్ధన్‌రెడ్డి ఇటీవల నాసాలో శాస్త్రవేత్తగా ఎంపికయ్యారని వివరించారు. ఇస్రో భావి కార్యక్రమాలు ఆదిత్య ఎల్1, శుక్రయాన్, గగన్‌యాన్, మంగళ్‌యాన్2, నిసార్ కార్యక్రమాలూ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అంతరిక్షరంగంలో భారత్ అగ్రస్థానంలో నిలవాలని కోరారు. చంద్రయాన్-3 విజయవంతమైన సందర్భంగా శ్రీచైతన్య విద్యార్థులు విజయోత్సవ ర్యాలీలు, అభినందన సభల ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

హోం మినిస్టర్‌కు అభినందనలు



నవతెలంగాణ - చాంద్రాయణగుట్ట / సంతోష్ నగర్

చాంద్రాయణగుట్ట నియోజకవర్గం అభ్యర్థిగా ముప్పిడి సీతారాంరెడ్డిని ఎన్నుకున్నందుకుగాను ఆయన మర్యాదపూర్వకంగా హోం మినిస్టర్ మహమూద్ అలీని గురువారం కలిసి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా యాకుత్పురా నియోజకవర్గ అభ్యర్థిగా సామ సుందర్ రెడ్డిని నియమించడం వలన ఆయన కూడా హోం మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. హోం మినిస్టర్ మహబూబ్ అలీ నివాసంలో సాంబ సుందర్ రెడ్డి, రామ్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

టీడీపీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడిగా భిక్షపతి



నవతెలంగాణ - హయత్ నగర్

టీడీపీ పార్టీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడిగా మరాఠీ భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా జెంగిలి కుమార స్వామి యాదవ్‌లు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం టీడీపీ ఎల్బీనగర్ ఇంచార్జి ఎస్‌పీ కృష్ణ ప్రసాద్ వారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. అనంతరం హయత్ నగర్ డివిజన్‌లో ఎన్నికైన నూతన కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకట గాంధీ, తెలంగాణ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి, సురేష్ నాయుడు, కరణ్ చౌదరి, సుధాకర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయం చేస్తాం..విధుల్లో చేరండి



● ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - ఎల్బీనగర్

మీ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తాం..మీరు వెంటనే విధుల్లో చేరాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పారిశుద్ధ్య కార్మికులను కోరారు. కొన్ని రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు విధులు బహిష్కరించి.. తమను పర్మినెంట్ చేయాలని ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గురువారం పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. గతంలో పారిశుద్ధ్య కార్మికులు అడగకుండానే వారి యొక్క వేతనాలు పెంచిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని గుర్తుచేశారు. ఈ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, రమేష్ ముదిరాజ్, ఆనంద్ గౌడ్, బేర బాలకిషన్, డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, రమణారెడ్డి, బాల గౌడ్, గండి సన్నీ, వీక్కీ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక శాస్త్రాల అధ్యయనంలో మార్పులు అవసరం

● ఆచార్య వి.ఎస్.ప్రసాద్



నవతెలంగాణ - ధూల్ పేట్

విద్యను కేవలం ఉద్యోగ, ఉపాధి మార్గంగా మాత్రమే చూస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులు సాంకేతిక రంగాలవైపు మాత్రమే ఆసక్తి చూపుతున్నారని, కానీ విద్యకు ఉన్న లక్ష్యాలు అంతకంటే గొప్పవని నాక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య వి.ఎస్.ప్రసాద్ అన్నారు. సిటీ కళాశాలలో రాజనీతి శాస్త్ర, పరిపాలనా శాస్త్ర విభాగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 3 రోజుల అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సామాజిక సంక్షోభానికి కారణాలను సరిగ్గా అర్థం చేసుకుని తగిన పరిష్కారాలను అందించడంలో సామాజిక శాస్త్రవేత్తల వైఫల్యం చర్చనీయాంశమని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, ప్రభుత్వాల పనితీరు, ప్రజా సేవలలో జాప్యం ఇలా అనేక అంశాలు ఇవ్వాళ సిలబస్‌లో చేర్చాల్సిన అవసరాన్ని గుర్తించాలని అన్నారు. శాస్త్ర సాంకేతిక విషయాలలో డిగ్రీలు చదువు తున్న విద్యార్థులు పోటీ పరీక్షలకు సామాజిక శాస్త్రాలను చదువుతున్నారన్నారు. కానీ సామా జిక శాస్త్రాలను డిగ్రీల కోసం చదువుతున్న వారు ఆయా విషయాలలో లోతైన సమాజాభివృద్ధి కోసం అవసరమైన పరిశోధన చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్కరణలు ప్రభుత్వాల ఒత్తిడితో కాక, సామాజిక అవస రాలకు అనుగుణంగా స్వేచ్ఛ వాతావరణంలో జరగాలని అన్నారు.

సిలబస్, బోధనా పద్ధతులు మార్చుకోవాలి..

అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సీతారామారావు మాట్లాడుతూ..సామాజిక శాస్త్రాలకు అనుగుణంగా సిలబస్, బోధనా, మూల్యాంకన పద్ధతులు మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా సామాజిక శాస్త్రాల అప్లికేషన్ మెథడాలజీని మెరుగుపరిచే విధంగా పరిశోధనలు జరగాలన్నారు. అప్లికేషన్‌కు అవకాశం ఉన్నందునే అందరూ టెక్నాలజీ పట్ల ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్.భాస్కర్, డాక్టర్.ఐజాజ్ సుల్తానా, డాక్టర్.తిరుపతి, డాక్టర్.శంకర్, డాక్టర్.విష్ణవ్ దత్ శుక్లా, డాక్టర్.అరుణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యం



● హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

నవతెలంగాణ-హయత్ నగర్

రాష్ట్రంలో గంజాయి, మద్యం ఏరులై పారుతోందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మండిపడ్డారు. నందనవనంలో దళిత బాలికపై సామూహిక లైంగిక దాడికి పాల్పడిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ..బెల్ట్ షాప్, గంజాయి రహిత ఎల్బీనగర్ కోసం 48 గంటల పాటు చేపట్టిన బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి దీక్షకు గురువారం సంఘీభావం తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు గీత మూర్తితో కలిసి ఈటల రాజేందర్ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్లాడి తెలంగాణ సాధించుకుంటే ఇప్పుడు మహిళల రక్షణ కోసం ఇలా టెంట్ వేసుకొని ధర్నాలు చేస్తామని ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మలిదశ ఉద్యమ నాయకుడు శ్రీకాంతా చారి తెలంగాణ కోసం మరణిస్తే.. అదే స్థలంలో మహిళలకు భద్రత కోసం నిరసన చేయడం దారుణం అన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఎక్కడపడితే అక్కడ మద్యం, బెల్ట్ షాపులు ఉన్నాయని..గంజాయి ముఠా చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలరే పాల్పడుతన్న వారిపై నిఘా పెట్టాలని డిమాండ్ చేశారు. లక్ష్మీ అనే గిరిజన మహిళపై పోలీసుల చేసిన దాడి అమానుషం అన్నారు. ప్రజలను కాపాడే పోలీసులే కాలయముడు లాగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. సమాజంలో ఆడపిల్లలపై చేయి వేసే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. బంగారు తెలంగాణ తెస్తానని చెప్పిన కేసీఆర్.. తాగుడు, ఊగుడు తెలంగాణ తెచ్చారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి ప్రజలు ఏటా రూ.45 కోట్లను పన్నుల రూపంలో చెల్లిస్తుంటే..ప్రజలకు మాత్రం ప్రభుత్వం కేవలం రూ.25 కోట్లు ఖర్చు చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నరసింహా రెడ్డి, కళ్లెం నవ జీవన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, పవన్ కుమార్, కృష్ణవేణి, విజయ్ కుమార్, గీతా రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్ రెడ్డి, కళ్లెం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు బాసటగా వైఆర్‌పీ ఫౌండేషన్

● యేలిశాల రవి ప్రసాద్



నవతెలంగాణ- చైతన్యపురి

పేద విద్యార్థులకు బాసటగా వైఆర్‌పీ ఫౌండేషన్‌ను నిర్మిస్తున్నట్లు ఆ ఫౌండేషన్ చైర్మన్ యేలిశాల రవి ప్రసాద్ తెలిపారు. ఆర్కేపురంలోని వాసవీ కాలనీలో గురువారం వైఆర్‌పీ ఫౌండేషన్ శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, ఆధ్యాత్మిక, పర్యావరణహిత సేవలతో నిరంతరం సమాజ అభివృద్ధిలో వైష్ణవి గ్రూపు ద్వారా భాగస్వామ్యం అయి ఎన్నో సేవలందించినట్లు తెలిపారు. పరులకు ఉపకారం చేసే మంచి లక్ష్యంతో వైఆర్‌పీ ఫౌండేషన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రతిభ కలిగి ఆర్థిక ఇబ్బందులతో విద్యకు దూరమవుతున్న విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలిచి..వారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్‌0తో పాటు ఉన్నత విద్యాభ్యాసం కోసం ఫీజులు చెల్లించేందుకు బాసటగా నిలుస్తాం అని వివరించారు. విద్యతోపాటుగా క్రీడలు, సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ, ఆరోగ్యపరమైన సేవా కార్యక్రమాల్లోనూ భాగస్వామ్యం అవుతూ.. సమాజ సేవకు నిజమైన నిదర్శనంగా వైఆర్‌పీ ఫౌండేషన్ నిలుస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభోత్సవంలో చైతన్యపురి కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా, మొరిశెట్టి శ్రీనివాస్, టి .నరసింహారావు, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, చకిలం శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జెండా దిమ్మె నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ శివారు కాలనీల ప్రధాన కూడలిలోని వైష్ణవి మెడికల్ షాప్ వద్ద చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మె నిర్మాణ పనులను గురువారం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యువజన విభాగం అధ్యక్షులు మునగాల రాఘవేందర్ రావు, పార్టీ నాయకులు గౌరిశెట్టి మనోజ్, జోగు దయాకర్ ముదిరాజ్, పి.కృష్ణ, రాఘవేందర్ రెడ్డి, చందు నాయక్, జక్కిడి శ్రీకాంత్ రెడ్డి, వట్టికోటి శ్రీశైలం, తంగెళ్ల యాదగిరి రాజు, చింతగల వెంకటేష్, పగిళ్ల శంకర్, శ్రీకాంత్, యెల్లయ్య, లక్ష్మణా చారీ, పి.చందు, రామానాయుడు, టి.శేఖర్, రామాచారి, జైసింగ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సీఐ జలంధర్ రెడ్డి



నవతెలంగాణ- వనస్థలిపురం

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వనస్థలి పురం పోలీస్ స్టేషన్ సీఐ జలంధర్ రెడ్డి సూచించారు. సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఆన్ లైన్‌లో డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తులు సైబర్ క్రైమ్ డిపార్ట్‌మెంట్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే సైబర్ క్రైమ్ డిపార్ట్‌మెంట్ ఆన్‌లైన్ లావాదేవీలను పరిశీలించి.. ఆ డబ్బును రికవరీ చేశారు. తర్వాత వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎకౌంట్‌కు పంపించారు. తదనంతరం బాధితులు దివాకర్ గౌడ్‌కు రూ.11వేలు, సూరజ్ ముఖర్జీకి రూ.16,000, నాగేష్‌కు రూ.13000లను డీడీ చెక్కు రూపంలో అందజేసినట్లు సీఐ జలంధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు జగన్, నర్సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

‘బలహీన వర్గాల అభివృద్ధికి కృషి’



నవతెలంగాణ- బడంగ్ పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని జల్ పల్లి మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్దన్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్‌పల్లి మున్సిపాలిటీ..జల్‌పల్లి గ్రామానికి చెందిన మల్లేష్, కాసుల మౌనికలకు బీసీ బంధు చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ఆదేశం మేరకు ఆ చెక్కులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో గురువారం యంజాల జనార్దన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయిద్ పటేల్, పోలెమోని నాగేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

ఏసీపీ శ్యామ్ సుందర్



నవతెలంగాణ - సంతోష్ నగర్

రాబోయే పండుగలు గణేశ్, మీలాద్ ఉన్ నబీ ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించుకోవా లని మలక్‌పేట పోలీస్ స్టేషన్ ఏసీపీ జి. శ్యామ్ సుందర్ సూచించారు. డబీర్ పురా పోలీస్ స్టేషన్‌లో గురువారం యాకత్‌పురా నియోజకవర్గం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఉత్సవాలు ప్రశాంతంగా జరుగాలంటే యువత సహకారం ఎంతో అవసరమన్నారు. మండపాల వద్ద కనీసం ఇద్దరు వ్యక్తులు ఉండి పర్యవేక్షిస్తుండాలని సూచించారు. పీస్ కమిటీ సభ్యులు ఎళ్లవేళలా పోలీసులకు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ సమావేశంలో పీస్ కమిటీ సభ్యులు, యువకులు, పెద్దలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలని వినతి



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్‌కు గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీం శేఖర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు కార్మికుల కృషి ఎంతో ఉందన్నారు. ఎండ, వర్షాకాలం, చలి కాలం అనే తేడా లేకుండా కార్మికులు పనిచేస్తున్నారని కొనియాడారు. కార్మికుల కృషి వలనే జాతీయ స్థాయిలో ఉత్తమ మున్సిపల్ కార్పొరేషన్‌గా అవార్డు అందుకున్నామని గుర్తుచేశారు. ఈ విషయంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని కలుస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ లో 385 మంది కార్మికులు పని చేస్తున్నారని.. వారి శ్రమను గుర్తించి వెంటనే పర్మినెంట్ చేయాలని తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

ట్రస్మా రంగారెడ్డి జిల్లా మెంబర్‌షిప్ కన్వీనర్‌గా బీరప్ప



నవతెలంగాణ - మీర్ పేట్

తెలంగాణ రికాగ్నైజ్డ్ స్కూల్ మేనేజిమెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా) రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం కన్వీనర్‌గా లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప, కో కన్వీనర్‌గా బోళ్ల శ్రీకాంత్‌లు నియామకం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను ఒకే తాటిపై తీసుకురావడానికి ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం తీసుకున్నామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘాన్ని దీంతో బలోపేతం చేసేందుకు వీలవుతుందని చెప్పారు. ప్రతి పాఠశాల యాజమాన్యం 2023-24, 2024-25 సంవత్సరానికి తమ సభ్యత్వ రుసుమును చెల్లించి సభ్యత్వాన్ని తీసుకోవాలని సూచించారు. సభ్యత్వం ఉంటే సమస్యలపై ప్రశ్నించడానికి, మన హక్కులను అడగడానికి, ప్రభుత్వంపై, సమస్యలపై పోరాటం చేయటానికి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9618804567 లేదా 8099511169 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

‘కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలి’



నవతెలంగాణ- నాగోల్

ప్రతి నిత్యం మనం చేసే పనులతో పాటు రోజుకు ఒక గంట సమయాన్ని క్రీడలు, వ్యాయామం, మార్నింగ్ వాకింగ్‌లకు కేటాయించినట్లయితే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చునని జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా దక్షిణ ప్రాంతీయ అదనపు డైరెక్టర్ జనరల్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ సిహెచ్ వెంకటేశ్వరరావు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాలను పురస్కరించుకొని గురువారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో కార్యాలయం అధికారులు, సిబ్బందితో కలిసి జీఎస్ఐ కాంప్లెక్స్‌లోని ఎడిజీ అండ్ హెచ్‌ఓడీ కార్యాలయం నుండి జీఎస్ఐ ప్రధాన ముఖద్వారం వరకు ఏడీజీ వెంకటేశ్వరరావు వాకింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పను ల్లో పెట్టిన శ్రద్ధను ఆరోగ్యంపై కూడా పెట్టాలని సూచించారు. ఈ నేపథ్యంలో క్రీడలు, వ్యాయామం, వాకింగ్‌లో పాల్గొంటే..మానసిక ఒత్తిళ్లకులోను కాకుండా ఆరోగ్యం ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎం.ఎల్ దొర, ఎస్‌కె నాయక్, ఎస్ తారకేశ్వరరావు, మధిర సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

● మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ- బడంగ్ పేట్

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్ పల్లి మున్సిపాలిటీ సబితా ఇంద్రారెడ్డి కాలనీ నుంచి వివిధ పార్టీలకు చెందిన పలువురు జల్‌పల్లి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు దూడల శ్రీనివాస్ గౌడ్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్ ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చంద్రం చారి, సిద్దు, గంగ్య నాయక్, బాబురావు, బాబు నాయక్, బాబు, రత్నం పాల్గొన్నారు.

‘పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి’



నవతెలంగాణ - బడంగ్ పేట్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడ 7వ డివిజన్ ఆదిత్య నగర్ కాలనీలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డితో కలిసి గురువారం మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని డివిజన్ల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ వినీల్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు పుట్టగళ్ల రవీందర్, గడ్డం లింగారెడ్డి, విగ్నేష్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో ఉన్న పార్కులు దేశంలో లేవు

● ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

భారతదేశంలో లేని పార్కులు మన నియోజకవర్గ పరిధిలో ఉండడం ఎంతో గర్వించదగ్గ విషయం అని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ హెచ్‌ఎండీఏ పార్క్‌లో గురువారం ఉదయం అధికారులు, వాకర్స్‌తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న పిల్లలు ఆడుకోవడానికి అన్ని రకాల వసతులు కల్పిస్తానని చెప్పారు. పార్క్ వెనుక ఉన్న స్థలంలో పెరిగిన పిచ్చి మొక్కలను తీసివేయనున్నట్లు చెప్పారు. వృథాగా ఉన్న స్థలంలో యోగా షెడ్ నిర్మిస్తానని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. నూతన బాక్స్ డ్రైన్స్, స్టామ్ వాటర్ లైన్స్ పనులు తుదిదశకు చేరుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనిల్ చౌదరి, శ్రీధర్ గౌడ్, సామ బుచ్చిరెడ్డి, పొగుల రాంబాబు, కాజా శ్రీనివాస్, శివశంకర్, రాఘవేంద్రరావు, సభ్యులు కూర్మరావు, హనుమంతరావు, అధికారులు జీహెచ్ఎంసీ డీఈ దామోదర్, హెచ్ఎండీఏ ఏఈ జీవన్, హార్టికల్చర్ ఏఈ మేధా, సీనియర్ సిటీజన్లు, యువత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు సమర్పించిన మల్ రెడ్డి





నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా..ఎల్బీనగర్ ఇంచార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి గురువారం కార్యకర్తలతో భారీ ర్యాలీగా బయలుదేరి గాంధీ భవన్‌లో దరఖాస్తు పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గాంధీ భవన్‌లో రాంరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎంతో కాలం నుండి నిరంతరంగా పార్టీ, ప్రజల కోసం కృషి చేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఎల్బీనగర్‌లో జరుగుతున్న వరుస సంఘటనలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయని, స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే, మంత్రులు పట్టించుకునే పరిస్థితి లేదని వాపోయారు. ఎల్బీనగర్ పోలీసులు అర్ధరాత్రి ఒక మహిళను విచక్షణ రహితంగా కొట్టిన ఘటనలో, నందనవనంలో మైనర్‌పై జరిగిన లైంగిక దాడిపై, మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై స్థానిక మహిళా మంత్రి ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధిష్టానం తనకు తప్పకుండా టికెట్ ఇస్తుందని ఆశిస్తూ..ఎల్బీనగర్‌లో తప్పకుండా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, బద్దుల వెంకటేష్ యాదవ్, చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, బీఎస్‌రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు సదాశివుడు, గడ్డి అన్నారం డివిజన్ అధ్యక్షులు బద్దుల వేణు యాదవ్, కొత్త పేట్ డివిజన్ అధ్యక్షులు కిషోర్ గౌడ్, నాగోల్ డివిజన్ అధ్యక్షులు మంజులా రెడ్డి, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు నర్సింహా యాదవ్, హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, లింగోజి గూడ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, ఎల్బీనగర్ మైనార్టీ సెల్ చైర్మన్ మక్సూద్ అలీ, ఎల్బీనగర్ ఎస్సీ సెల్ చైర్మన్ రాజశేఖర్, ఎల్బీనగర్ ఎస్టీ సెల్ చైర్మన్ రమేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు పన్యాల జైపాల్ రెడ్డి, మెరుగు రమేష్ రెడ్డి, సామ మహేశ్వర్ రెడ్డి, షరీఫ్, నారాయణ, భాను, సౌమ్య రెడ్డి, సాయి, రవి గోవర్ధన్, తోకటి కిరణ్, కారుకొండ శివ, కృష్ణారెడ్డి, గోపాల్, శ్రీను చంద్రయాదవ్ యాదయ్య దీప్లనాయక్, వెంకటరామిరెడ్డి, నరేందర్ రెడ్డి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

● సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఆశా వర్కర్లకు రూ.18వేలు ఫిక్స్‌డ్ జీతం నిర్ణయించి ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ సౌత్ జిల్లా సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం సంతోష్ నగర్ నుండి ఓవైసీ హాస్పిటల్ వరకు ఆశా వర్కర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు రూ.18వేలు ఫిక్స్‌డ్ జీతం నిర్ణయించి, పారితోషికం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని ప్రభుత్వాన్ని కోరారు. అదనపు పనుల కోసం వాలంటీర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలకు పని భారం తగ్గించి జాబ్ చాటును విడుదల చేయాలన్నారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పీఆర్సీను ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్కును నెలకు రూ.1000 చొప్పున 16 నెలల బకాయిలను వెంటనే ఇవ్వాలన్నారు. 32 రకాల రిజిస్టర్ లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలన్నారు. క్వాలిటీతో కూడిన యూనిఫాం వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు ఎం.మీనా, ఎస్.కిషన్, కే.జంగయ్య, సంగీత, బసంతి, సఫియా జయదా, పునీత, సరస్వతి, శ్రీదేవి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ - నాగోల్

నాగోల్ డివిజన్ సాయినగర్ కాలనీలోని చెరువులో గుర్తుతెలియని మృత దేహం లభ్యమైనట్టు నాగోల్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం నాగోల్ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి మృత దేహాన్ని చెరువులో గుర్తించారు. దానిని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడు నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-ఉప్పల్

ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఉప్పల్ పరిధిలో ఈవీఎంల పంపిణీ ఏర్పాట్లను మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి రామంతపూర్ పాలిటెక్నిక్ కళాశాలలోని స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచేందుకు సౌకర్యాలు గురించి వివరాలు తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ సదుపాయాల పై అడిషనల్ కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసు, తహశీల్దార్ వెంకట నరసింహారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రఫీ, ఆర్ఐ సుధా, సర్వేయర్ ప్రశాంత్ ఉన్నారు.

చంద్రయాన్-3 విజయవంతంపై విద్యార్థుల సంబురాలు



నవతెలంగాణ-ఉప్పల్

అంతరిక్ష రంగంలో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించిందని వివేకానంద విద్యాపీట్ పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ అన్నారు. చంద్రయాన్-3 విజయవంతంపై వివేకానంద పాఠశాలలో విద్యార్థులు జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాణాసంచా పేల్చి స్వీట్లు పంచారు. కరస్పాండెంట్ సుధాకర్ మాట్లాడుతూ.. 41 రోజుల సుదీర్ఘ ప్రయాణ అనంతరం చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద విక్రమ్ ల్యాండర్ కాల్ మోపడం ఇస్రో ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిందన్నారు. ప్రిన్సిపాల్ ఉష, ఇన్‌చార్జి స్వాతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ భాగ్యనగర్ కాలనీలో జరుగుతున్న 200 మీటర్ల సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పరిశీలించారు. రోడ్డుకు అడ్డంగా ఎలక్ట్రిక్ పోల్స్ ఉండడంతో పోల్స్‌ను పక్కకి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎలక్ట్రిక్ అధికారుల ఆదేశించారు. ఆమె వెంట ఏఈ స్వరూప, సిబ్బంది, కాలనీవాసులు కనకరాజ్ గౌడ్, ఆనంద్ గౌడ్, సిరాజుద్దీన్, పాపయ్య, మల్లయ్య, బాల్‌రెడ్డి,శ్రీకాంత్ యాదవ్, ముత్యాలు,వెంకట్ రెడ్డి,నజీర్,శేఖర్ నాయక్ తదితరులున్నారు.



రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పట్నం మహేందర్‌రెడ్డికి మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిశుభాకాంక్షలు తెలిపారు. -నవతెలంగాణ-కాప్రా

రైళ్ల సేవలకు సూచనలు అవసరం

- దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్
- ఎంఎంటీఎస్ రైళ్ల తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ గురువారం ఎంఎంటీఎస్ రైళ్ల సర్వీసుల తనిఖీని చేపట్టారు. ఈ మేరకు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి లింగంపల్లి వరకు రైలు నెం 47160 లో ప్రయాణిం చారు. రైలులోని ప్రతి కోచ్‌లో ప్రయాణీకులతో మాటాడుతూ ఎంఎంటీఎస్ సేవలు, వాటి మెరుగుదల పై ప్రయాణికుల నుంచి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించారు. ఎంఎంటీఎస్ రైళ్ల సేవల మెరుగుదలకు చర్యలు చేపట్టేందుకు ప్రయాణికులు అందించే సూచనలు ఉపయోగప డతాయని ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ లింగంపల్లి రైల్వేస్టేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలిం చారు. ప్లాట్‌ఫారమ్‌లు, క్యాటరింగ్ స్టాల్స్, వెయిటింగ్ హాళ్లు, స్టేషన్ పరిసర ప్రాంతాలు, బుకింగ్ ఆఫీసులు, పార్కింగ్ ప్రాంతాలు తదితర స్టేషన్ ఆవరణ మొత్తాన్ని ఆయన పరిశీలించారు. స్టేషన్‌లో అందుబాటులో ఉన్న ప్రయాణికుల సౌకర్యాలు, ప్రయాణీకుల వసతులను పరిశీలించారు. అలాగే లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివద్ధి పనులను జనరల్ మేనేజర్ పరిశీలించారు. సికింద్రాబాద్ డివిజన్‌కు చెందిన అధికారులు పునరాభివద్ధి పనుల్లో భాగంగా చేపడుతున్న పలు మెరుగుదలను జనరల్ మేనేజర్‌కు వివరించారు.జనరల్ మేనేజర్ తిరుగు ప్రయాణంలో రైలు నం.47188 లింగంపల్లి - సికింద్రాబాద్ ఎంఎంటీఎస్ సర్వీస్‌లో ప్రయాణించారు. తిరుగు ప్రయాణంలో ఆయన మరోసారి ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాల మెరుగుదల కోసం సూచనలను తీసుకున్నారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, వివిధ శాఖల రైల్వే అధికారులు పాల్గొన్నారు.



తీజ్ పండుగలో పాల్గొన్న లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

బంజారా సోదరామణులు జరుపుకునే తీజ్ పండుగకు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్, ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరై బంజారాలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు లక్ష్మారెడ్డికి బంజారాలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో మహేష్‌గౌడ్, మారుతీ కాలనీ అధ్యక్షులు ధీరావత్ శ్రీనివాస్, హన్మంత్ నాయక్, కిషన్ నాయక్, జామల నాయక్, నర్సింహా నాయక్, డి.రెడ్డినాయక్, శంకర్‌నాయక్, జగన్ నాయక్, చందు నాయక్,యం. కిషన్ నాయక్,భీమా నాయక్,వి.రెడ్డి నాయక్ తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ తిరుమలానగర్‌కు చెందిన నక్క ఆనంద్ క్యాన్సర్‌తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో ఆయన అనుచరులు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తిరుమలానగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లేశ్ గౌడ్, పూస రమేశ్, శివ, కరాట రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో రాణించడం హర్షనీయం : మేయర్ మేకల కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో రాణిస్తేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని మేయర్ మేకల కావ్య అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌కు చెందిన రేవంత్ గౌడ్, అఖిల్, యోగిత్లు ఈనెల 27న బెంగుళూరులో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని మాస్టర్ నరేష్ యాదవ్ మేయర్ కావ్య దృష్టికి తీసుకెళ్లాడు. వెంటనే స్పందించిన మేయర్ విద్యార్థులకయ్యే ఖర్చును భరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అకాడమీకి కిట్లను అందజేసింది. విద్యార్థులకు సహకారం అందించిన మేయర్‌కు మాస్టర్ నరేందర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిట్టా శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్, మెట్టు ప్రణీత్, కార్తీక్, అనిల్, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి గెలుపు ఖాయం : ఆలూరి ప్రశాంతీ



నవతెలంగాణ-జవహర్‌నగర్

మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి మరోసారి విజయం సాధిస్తారని జవహర్‌నగర్ 16 డివిజన్ అరుంధతీనగర్ బీఆర్ఎస్ నాయకులు ఆలూరి ప్రశాంతీ బాబూరావ్ అన్నారు. గురువారం పలువురు నాయకులతో మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మల్లారెడ్డి పేరు ఖరారు చేయడం ఆనందంగా ఉందన్నార. మేడ్చల్ నియోజకవర్గంలోచేసిన అభివృద్ధి, సంక్షేమమే గెలిపిస్తుంద న్నారు. 16వ డివిజన్ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించారని పేర్కొన్నారు. మల్లారెడ్డిని భారీ మోజార్టీతో గెలిపిస్తామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యం, పుల్లయ్య, విక్రమ్ పాల్గొన్నారు.



మేడ్చల్‌లో..

మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ యువనాయకుడు మెట్టు సాయికిరణ్ రెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి మల్లారెడ్డికి టికెట్‌ను ప్రకటించిన సందర్భంగా గురువారం మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. మల్లారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామన్నారు. సొంత డబ్బుతో సీసీ రోడ్లు, ఆలయాల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తూ ప్రజల సమస్యలను తీర్చుతున్న దమ్మున్న నాయకుడని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు : తహసీల్దార్ హసీన



నవతెలంగాణ-బోడుప్పల్

మేడిపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని మేడిపల్లి తహశీల్దారు ఎస్.ఎం హసీనా అన్నారు. గురువారం తహశీల్దారు కార్యాలయంలో మాట్లాడుతూ.. బోడుప్పల్, పీర్జాదిగూడలోని ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమించేందుకు నకిలీ పత్రాలు సృష్టించి అమయాకులైన పేదలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని చెప్పారు. దళారుల మాటలు నమ్మి ప్రభుత్వ స్థలాలను కొనుగోలు చేయకూడదని సూచించారు. అక్రమ నిర్మాణాలను కూల్చి నిర్మాణాలు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మేడిపల్లి సర్వే నెంబరు103లో రజక ఆత్మగౌరవ భవనం స్థలానికి కేటాయించిన స్థలాన్ని ఎవరైనా కబ్జాకు ప్రయత్నిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

'డబుల్' ఇండ్లలో దౌర్జన్యం చెల్లదు

పర్వతాపూర్‌లో నిర్మించిన డబుల్ ఇండ్లలోకి లబ్ధిదారులను రాకుండా అడ్డుకునే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు లాటరీతో లబ్ధిదారులకు అందచేశామన్నారు. ఎవరైనా గందరగోళం సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

బండారి లక్ష్మారెడ్డిని కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కాప్రా డివిజన్ బీఆర్ఎస్ బృదం సైనిక్‌పురిలోని పార్టీ కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక కావడంతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బండారి లక్ష్మారెడ్డికి టికెట్ ప్రకటించడం అభినందనీయం అన్నారు. వివాదాలు పక్కన పెట్టి కలిసికట్టుగా ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగుర వేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాప్రా డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆసర్ల బీరప్ప



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆసర్ల బీరప్పను నియమిస్తున్నట్లు మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్ ప్రకటించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూ ర వజ్రేష్ యాదవ్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కార్పొరేటర్ పోగుల నర్సింహ్మా రెడ్డిలు గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆసర్ల బీరప్ప మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్, కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, పక్కీర్ హరినాథ్ రెడ్డి, కుర్రి శివశంకర్, బోడుప్పల్ నగర ఎస్సీసెల్ అధ్యక్షుడు కందుకూరి నవీన్, మేడ్చల్ యూత్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, యూత్ ఉపాధ్యక్షుడు రాహూల్, దీలిప్‌రెడ్డి, రాజు యాదవ్, రాజురెడ్డి, మేడ్చల్ సోషల్ మీడియా ఇన్‌చార్జి గణేష్, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

ఎస్‌వోటీ ఎస్సై కిశోర్ పై యువకుల దాడి

నవతెలంగాణ-మేడ్చల్

ఎస్‌వోటీ ఎస్సైపై ముగ్గురు యువకులు దాడి చేసిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ జోన్ ఎస్‌వోటీ ఎస్సై కిషోర్ తన విధులు ముగించుకొని బుధవారం రాత్రి 8గంటల ప్రాంతంలో మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్‌లోని తన ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో అత్వెల్లి గ్రామానికి చెందిన షేక్ ఇర్ఫాన్ ఫోన్ మాట్లాడుకుంటూ జాతీయ రహదారి 44 రోడ్డును దాటుతుండగా.. ఎస్సై ఫోన్ మాట్లాడకుండా రోడ్డు దాటాలని ఇర్ఫాన్‌కు సూచించాడు. దీంతో ఎస్సైపై దుర్భాషలడుతూ తన స్నేహితులు జుబేర్, జావేద్‌తో కలిసి దాడి చేసినట్లు ఎస్సై తెలిపారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో 332, 384, 341, 506 రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు.

'అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలి'



నవతెలంగాణ-మేడ్చల్

సీఎం కేసీఆర్ అవినీతి, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని బీజేపీ మహారాష్ట్ర ఎమ్మెల్యే మేఘన సరోకి బోర్డికర్ అన్నారు. గురువారం మేడ్చల్ పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రవాస యోజన కార్యక్రమంలో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గత ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను నేటికీ అమలు చేయలేదన్నారు. తెలంగాణలోనే హామీలను నెరవేర్చని కేసీఆర్ మహారాష్ట్రలో ఏం చేస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి తిరుమల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జగన్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్స్ హంసరాణి, సరస్వతి, హన్మంత్‌రెడ్డి, మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

చంద్రయాన్-3తో భారత్‌కు ప్రపంచ కీర్తి : మేయర్ కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

అంతరిక్ష పరిశోధనలకు కొత్త ఊపిరిలూదుతూ... చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ జాబిలిపై సురక్షితంగా దిగడంతో భారత్ ప్రపంచ కీర్తిని పొందిందని, ఇస్రో శాస్త్రవేత్తల ఆలోచనలు భారతీయుల గుండెల్లో ఆనందాలు నింపిపాయని మేయర్ మేకల కావ్య అన్నారు. గురువారం కార్పొరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో చంద్రాయాన్-3 విజయంపై సంబురాలు చేస్తూ కేక్ కట్ చేశారు. అనంతరం కావ్య మాట్లాడుతూ.. విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదివి గొప్ప శాస్త్రవేత్తలు కావాలని సూచించారు. చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని దాని కోసం ప్రయత్నించాలన్నారు. ఈ సందర్భంగా జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రగతి పనుల పరిశీలన

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్, ఎస్టీపీ ప్లాంటు పనులను మున్సిపల్ కమిషనర్ రామలింగంతో కలిసి మేయర్ కావ్య పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం శాంతినగర్ లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

'బత్తిని సేవలు మరువలేనివి'



నవతెలంగాణ-సిటీబ్యూరో

బత్తిని హరినాథ్ గౌడ్ సేవలు మరువలేనివని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పీ.సాయిబాబా అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ దశాబ్దాలకానికిపైగా అస్తమా రోగులకు ఉపశమనం కలిగిస్తూ బత్తిని కుటుంబం చేసిన సేవలు ఎనలేనివన్నారు. భాగ్యనగర్‌లో మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్‌లో చేప మందు పంపిణీ చేస్తూ, అనువంశిక వైద్య విధానంతో అస్తమా రోగులకు చేపమందుతో ఉపశమనం కలిగించడంలో ప్రత్యేక గుర్తింపు పొందిన బత్తిని హరినాథ్ గౌడ్ అనారోగ్యంతో కన్నుమూశారన్నారు. ఆయన మరణం తీరని లోటని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. దేశ విదేశాల్లోనే కాకుండా వివిధ దేశాలు, రాష్ట్రాలల్లో ఆయనకు అభిమానులున్నారన్నారు. ఉచితంగా పంపిణీ చేసే చేపమందు ద్వారా వేలాది మంది ఉపశమనం పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ 24 గంటల ధర్నా



నవతెలంగాణ-కాప్రా

సీఎం కేసీఆర్ 9ఏండ్లుగా బీసీ, ఎంబీసీ కులాలను మోసగిస్తున్నాడని ఈసీఐఎల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంబీసీలకు రూ. 1000 కోట్లు కేటాయిస్తామని చెప్పి రూ.100 కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. బీసీ సబ్ ప్లాన్ అంటూ గొర్లు, బర్లు, దళిత బంధు, బీసీ బంధు అంటూ తొమ్మిది ఏండ్లుగా మోసం చేస్తున్నాడని చెప్పారు.

ఉధృతంగా..జీహెచ్‌ఎంసీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-కాప్రా

జీహెచ్‌ఎంసీ అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కాప్రా సర్కిల్ కార్యాలయంలో చేపట్టిన సమ్మె గురువారం నాటికి ఆరో రోజుకు చేరింది. కాంగ్రెస్ ఉప్పల్ బీ బ్లాక్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కొత్త అంజిరెడ్డి, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు లంబు శ్రీనివాస్ గౌడ్‌తో పాటు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వీఎస్ బోస్, జిల్లా నాయకులు శంకర్‌రావు, దామోదర్‌రెడ్డి తదితరులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు రూ. 15వేల విరాళం అందజేశారు. కార్మికులు పెద్ద ఎత్తున సర్కిల్ కార్యాలయం ఆవరణలో వంటావార్పు చేశారు. అనంతరం సోమశేఖర్‌రెడ్డి మాట్లాడు తూ.. హక్కుల సాధనకు ఉద్యమం చేయాలని చెప్పిన కేటీఆర్ బాటలోనే ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సూచించారు జీహెచ్‌ఎంసీ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసే వరకూ సమ్మె విరమించేది లేదని తేల్చి చెప్పారు. ప్రభుత్వం కార్మికులపై వేధింపు చర్యలను మానుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వర్ రావు, విష్ణుమూర్తి, సంగయ్య, కృష్ణమూర్తి, వివిధ యూనియన్ల నాయకులు కె. శివకృష్ణ, సునీల్ మనోహర్, రామ రాజేశ్వర్, యాకస్వామి, కుర్మన్న, సుజాత, మంజుల, అంజలి, శ్యామల, శివయ్య, సాయిలు బి. పరమేష్, ఎస్. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఫులహారం బండి ఊరేగింపునకు హాజరు కావాలని ఎమ్మెల్యే ఈటలకు ఆహ్వానం



నవ తెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని శ్రీగడి మైసమ్మ తల్లి శ్రావణమాస బోనాల పండుగ ఆదివారం జరగనున్న నేపథ్యంలో కిందిబస్తీలో నిర్వహించే అమ్మవారి పలహారం బండి ఊరేగింపునకు రావాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు. గురువారం ఆయన నివాసంలో కలిసిన భరత్, యూత్ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని తన నివాసం వద్ద కార్యాలయంలో కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎమ్మెల్యే పాదయాత్రపై సమీక్ష సమావేశం

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలో ఈ నెల 31న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్రపై గురువారం స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్ శ్రీ వివేకానంద నగర్ కమిటీ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్రపై దిశా నిర్దేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, డివిజన్ పరిధిలోని బస్తీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొదలైన 'డబుల్' ఇండ్ల కేటాయింపు

- ఆన్‌లైన్ విధానంలో లబ్దిదారుల ఎంపిక
- 1.64లక్షల దరఖాస్తుల్లో.. ఇప్పటివరకు 58వేల మంది అర్హుల గుర్తింపు
- నియోజకవర్గానికి 500 మంది చొప్పున 7500 మందికి కేటాయింపు
- వచ్చేనెల 2 నుంచి లబ్దిదారులకు ఇండ్ల పంపిణీ



నియోజకవర్గం అర్హత సాధించిన వారి వివరాలు ఇలా..

అసెంబ్లీ నియోజకవర్గం	అర్హత సాధించిన దరఖాస్తులు (ఆగస్టు 19వ తేదీ వరకు)	లబ్దిదారులు మొదటి విడుత
ముషీరాబాద్	2,446	500
మలక్‌పేట్	6244	500
అంబర్‌పేట్	7409	500
ఖైరతాబాద్	3596	500
జూబ్లీహిల్స్	4342	500
సనత్‌నగర్	2402	500
నాంపల్లి	4761	500
కార్వాన్	3295	500
గోషామహల్	4182	500
చార్మినార్	2118	500
చాంద్రయణగుట్ట	2862	500
యాకుత్‌పూరా	5822	500
బహుదూరాపూర	5430	500
సికింద్రాబాద్	2759	500
కంటోన్మెంట్	513	200
మొత్తం	58181	7200

నవతెలంగాణ-సిటీబ్యూరో

పేదల చిరకాల స్వప్నం సొంత ఇంటి కల సాకరమయ్యే సమయం వచ్చేసింది. ఏండ్లుగా సొంత ఇంట్లో అడుగుపెట్టాలన్న వారి కళ త్వరలో నిజం కానుంది. గ్రేటర్ పరిధిలో సొంత ఇండ్లు లేని పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు ప్రక్రియ ఎట్టకేలకు మొదలైంది. ఇక లబ్దిదారులకు ఇండ్ల కేటాయింపు తరువాయి. నగరంలో ఇటీవల నిర్వహించిన ఇంటింటి సర్వేలో 1.64లక్షల దరఖాస్తుల్లో.. ఇప్పటివరకు 58,181 మంది దరఖాస్తులు అర్హత కలిగినట్టుగా అధికారులు గుర్తించారు. దాదాపు ఆరు దశలో మొత్తం 111 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయిన సుమారు 70 వేలకుపైగా ఇండ్లకు లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు. ఇందులో భాగంగా గురువారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ఆన్‌లైన్ లాటరీ డ్రాలో మొదటి దశలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 500 మంది చొప్పున 7500 మంది లబ్దిదారులను ఎంపిక చేయగా.. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు కలిపి మరో 4500 మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్టు అధికారులు తెలిపారు.

1.64లక్షల అప్లికేషన్లలో 58వేలు పరిశీలన..

గ్రేటర్ హైదరాబాద్ నివసిస్తున్న పేదలు ప్రభుత్వం ఉచితంగా కేటాయించనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం కొన్నేండ్లుగా దరఖాస్తు చేసుకుంటున్నారు. ఒక్క హైదరాబాద్ జిల్లా లోనే మొత్తం 15 నియోజకవర్గాలకు కలిపి మొత్తం 1,64,647 దరఖాస్తులు(ఆన్‌లైన్) చేసుకున్నారు. ఇందులో నుంచి ఈనెల 19వ తేదీ వరకు 58,181 మందిని అర్హులుగా గుర్తించినట్టు అధికారులు తెలిపారు. ఇలా ఒక్కో నియోజకవర్గం పరిధిలో 10వేలకుపైనే దరఖాస్తు చేసుకోగా... వీటిని జీహెచ్ఎంసీ అధికా రులు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబం ధితులు అర్హులా? కాదా అనే అంశాన్ని నిర్ధారించారు. లక్షకుపైగా దరఖాస్తుల్లో.. కేవలం 50శాతం దరఖాస్తులను మాత్రమే పరిశీలించారు. వచ్చే నెల 2నుంచి దశలవారీగా ఇండ్ల కేటాయింపు ప్రక్రియ ఉండటంతో మిగిలిన దరఖాస్తుల పరిశీలనను త్వరలో పూర్తి చేయనున్నారు. గ్రేటర్ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఒక్కో నియోజకవర్గానికి 2500 మంది చొప్పున 60వేల మందితో జాబితా సిద్ధం చేయగా.. ఒక్కో నియోజకవర్గానికి మొదటి దశలో 500 మంది చొప్పున 12వేల మందిని ఎంపిక చేశారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన ఆన్‌లైన్ లాటరీ డ్రాలో లబ్దిదారులను ఎంపిక చేశారు. వీరికి వచ్చేనెల 2వ తేదీన ఇండ్ల పంపిణీ చేయనున్నారు.

2.84లక్షల ఆఫ్‌లైన్ దరఖాస్తుల పరిస్థితేంటి?

గ్రేటర్ పరిధిలో ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను మాత్రమే పరిశీలించారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఆఫ్‌లైన్ దరఖాస్తులను పూర్తిగా విస్మరించిన కారణంగా కలెక్టర్ ఆఫీస్‌తో పాటు తహసిల్ కార్యాలయాల్లో నేరుగా దరఖాస్తు చేసుకున్న 2.84లక్షల ఆఫ్‌లైన్ దరఖాస్తుదారులు తీవ్రంగా నష్టపోయారు. కనీసం క్షేత్రస్థాయి సర్వేలోనూ వీరి దరఖాస్తులను పరిశీలన చేయలేదు. ఫలితంగా నగరంలో దాదాపు 2.84లక్షల మంది ఇండ్ల సర్వేలో భాగస్వాములు కాకుండా దూరంగా ఉండిపోయారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు అప్పట్లో పేదలు పెద్దసంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. అప్పుడు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ అంటూ ప్రభుత్వం చెప్పలేదు. ఇప్పుడు ఆన్‌లైన్ దరఖాస్తులను మాత్రమే సర్వే చేయడం వల్ల 2.84లక్షల మంది పేదలు తీవ్ర అన్యాయానికి గురయ్యారు. ఈ విషయమై సీపీఐ(ఎం) నగర కమిటీ ఆధ్వర్యంలో వినతులు, విజ్ఞప్తులతో పాటు నిరసనల రూపంలో ప్రభుత్వం, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. వీరిపట్ల ప్రభుత్వం కనీకరం చూపకపోవడం దారుణం. నేరుగా రెవెన్యూ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్నవారు కూడా తమకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వెచిచూడాలి.

జగద్గిరిగుట్ట పరిధిలో నిఘా పెంచండి



- **సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలోని పలు బస్తీలలో, కాలనీలలో నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతాల్లో, అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపుల వద్ద ప్రజలు యువకులు మందు, గంజాయి సేవిస్తు ప్రజలను మహిళలను, చిన్నారులను, వృద్దులను, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కుత్బుల్లాపూర్ మండల సీపీఐ కార్యదర్శి ఈ. ఉమా మహేష్ తెలిపారు. ఈ మేరకు గురువారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఎస్సై.శంకర్‌కు సీపీఐ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తును పెంచి, క్రమం తప్పకుండా నిఘా పెంచి శాంతి భద్రతలు కాపాడాలని లేకపోతే రెండు రోజుల క్రితం జరిగిన ఘటనలు జరిగే పునరావృత్తం అవుతాయని వినతిలో పేర్కొన్నారు. వెంటనే స్పందించిన ఎస్సై.శంకర్ మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేస్తామని ఎవరి పైన అనుమానం వచ్చినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీపీఐ సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, కోశాధికారి సదానంద్,శాఖ కార్యదర్శి సహదేవ్, కార్యవర్గ సభ్యులు రాములు,వెంకటేష్, శ్రీనివాస్, స్థానిక నాయకులు ఇమామ్,భాస్కర్, మహబూబ్, ప్రభాకర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది

- **నందికంటి శ్రీధర్**

నవతెలంగాణ-మల్కాజిగిరి



రాష్ట్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ పట్ల విశ్వాసం చూపుతున్నారని, కాంగ్రెను ఆదరిస్తున్నారని, కార్యకర్తలు సైనికుల పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుక రావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ సమావేశం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్ అధ్యక్షతన వహించారు. ఈ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర హాజరై మాట్లాడుతూ ఈనెల 26/8/2023 రోజున చేవెళ్లలో జరిగే ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ముఖ్యఅతిథిగా హాజరవుతా రని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ బి బ్లాక్ వెంకటేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, జీడి శ్రీనివాస్ గౌడ్, వి.శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ చైర్మెన్ సానాది శంకర్ గుత్తి రామచందర్, పోతుల వినోద్ యాదవ్, జీ.డి సత్యనారాయణ గౌడ్,శోభ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే పాదయాత్ర



- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, గురువారం మూసాపేట్‌లోని ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి పాదయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా పి.ఆర్.నగర్, అవంతినగర్, బబ్బుగూడ మొదలగు ప్రాంతాల్లో ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో బబ్బుగూడలోని నాలా సమస్య పరిష్కారానికి కృషి చేసినందుకు స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతూ మంగళ హారతులు పట్టారు. అలాగే కొంతమంది వృద్ధులు పింఛన్లకు సంబంధించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా, వారి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు అందించి వెంటనే మంజూరు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి మూసాపేట్ డివిజన్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఇప్పటికే పూర్తయిన నాలుగు డివిజన్ల్లో సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ తీసుకున్న ప్రణాళికల ప్రకారంగా భవిష్యత్తులో మంచినీరు, డ్రయినేజీ పనులు జరుగుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని వేరే పార్టీ చేతిలో పెడితే అస్తవ్యస్తమవడం ఖాయమని దీన్ని ప్రజలు గమనించి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కార్మికులకు అండగా కాంగ్రెస్

- **ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి**

నవతెలంగాణ-బాలానగర్



మూసపేట్ జీహెచ్ఎంసీ కార్యాలయం ఆవరణలో పారిశుధ్య కార్మికులు నిర్వహిస్తున్న నిరసన సమ్మె కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాది రెడ్డి యుగంధర్ రెడ్డి పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే మన బ్రతుకులు మారుతాయని అనుకున్నామని కానీ కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడ్డదని తన ఆవేదన వ్యక్తంచేశారు. కరోన కష్టకాలంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికుల కృషి అనిర్వచనీయమైనదని గుర్తుచేశారు. కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేర్చాలని జీతాలు పెంచి, ఉద్యోగాలను పర్మినెంట్ చెయ్యాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి ఫిషేర్మన్ వైస్ చైర్మెన్ ఆకుల నరేందర్, పారిశుధ్య కార్మికులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పాలిట దేవుడు సీఎం కేసీఆర్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగుల పాలిట దేవుడని మదర్ తెరిసా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి బీసు వెంకటేశం గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పింఛనుదారులకు నూతనంగా పెంచిన 4,016 పెన్షన్‌ను గురువారం గాజుల రామారం సర్కిల్ పరిధిలో ఏర్పాటుచేసిన సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న వికలాంగులు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాలు ,పాలకులు వికలాంగు లను పట్ల వివక్ష చూపారన్నారు. భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుంటుందని వికలాంగులకు హామీ ఇచ్చారు. మదర్ తెరిసా వికలాంగుల సంఘం అధ్యక్షులు బీసు వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ మాలాంటి దివ్యాంగులకు చెక్కులు అందజేసిన అనంతరం ఎమ్మెల్యే కలిసి భోజనం చేయడం పట్ల ఎంతో హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా పలువురు వికలాంగులు మాట్లాడుతూ మాకు మీలాంటి ఎమ్మెల్యే దొరకడం నియోజకవర్గానికి, మా వికలాంగులకు గొప్పవరం అని కొనియాడారు.

దుండిగల్: వికలాంగులకు ప్రతి నెల ఇస్తున్న వికలాంగుల పెన్షన్ రూ.3016 నుంచి రూ.4016 కు పెంచటమైందని చైర్ పర్సన్స్ శ్రీశైలం యాదవ్ అన్నారు. గురువారం తెలంగాణ ప్రభుత్వం ఆసరా వికలాంగులకు, లబ్దిదారులకు చేయూతను ఇవ్వడానికి ఆసరా పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. మొత్తం (189)వికలాంగుల ఆసరా పెన్షన్ లబ్దిదారులున్నారన్నారు. వారికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్-పర్సన్ రాత్లవాత్ గంగయ్య నాయక్ మున్సిపల్ కమిషనర్ కె.శ్రీహరి , మేనేజర్ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎం. పి. పి. సన్న కవిత , వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యుల చేతుల మీదుగా పెరిగిన పెన్షన్ ఇవ్వడం జరిగిందన్నారు.



సమస్యలపై పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌ల ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి శాసన సభ్యులు ప్రభుత్వ వీప్ ఆరెకపూడి గాంధీ పిలుపుమేరకు ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆల్విన్ కాలనీ డివిజన్ సమస్యలపై చేస్తున్న పాదయాత్రలో చేపట్టారు. పాదయాత్రలో భాగంగా గురువారం డివిజన్ పరిధిలోని సాయినగర్ ఈస్ట్, సాయినగర్ వెస్ట్, రాఘవేంద్ర నగర్, ఆదిత్య నగర్, కాలనీలలో స్థానిక వాసులతో కలిసి పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజంలో అభివృద్ధి పనులన్నీ దాదాపు 90 శాతం పూర్తయ్యాయన్నారు. సాయినగర్‌లో కరెంట్ స్తంభం ఒకటి ఒరిగి ప్రమాదకరంగా ఉందని, అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే సాయినగర్, రాఘవేంద్రనగర్ ఆదిత్య నగర్ కాలనీలలో ఉన్న డ్రయినేజీ , సీసీ రోడ్డు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేస్తామని కాలనీ వాసులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా 9 కాలంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు అందించిన సంక్షేమ పథకాలను ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి అందించారు. డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, రాజేష్ చంద్ర, కాశినాథ్ యాదవ్, చిన్నోళ్ల శ్రీనివాస్, గుడ్ల శ్రీనివాస్, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, జి.ప్రభాకర్, నాగేశ్వర రావు, శ్రీధర్, సంతోష్ , కాలనీ వాసులుపాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

నవతెలంగాణ-బాలానగర్

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ కె. భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా సోంపేట మండలం గిమారం గ్రామానికి చెందిన నీరడి మహేందర్ అలియాస్ మధు (21) వృత్తి రీత్యా బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. గురువారం నర్సాపూర్ చౌరస్తా నుండి జీడిమెట్లకు వెళ్లే ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాన్ని కాంక్రీట్ మిక్సర్ లారీ ఢీ కొట్టింది. దీంతో మహేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బాలానగర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కూకట్‌పల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం



- **టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కోరుతూ గాంధీ భవన్‌లో తన అభ్యర్థిత్వానికి సంబంధించిన అన్ని పత్రాలతో కూడిన దరఖాస్తును కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం గురువారం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే ఖచ్చితంగా ప్రజల తరపున పోరాడి కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలకై నిరంతరం కృషి: పీఆర్‌టీయు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

పీఆర్‌టీయు టీఎస్ కూకట్‌పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో, మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో, ఉపాధ్యాయులకు పీఆర్‌టీయు 2023 సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామేశ్వర్ గౌడ్, ఆనంద్ రెడ్డిలు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్పీ కాలనీలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల సాధనకై నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంఘం పీఆర్‌టీయు అని, కోర్టు కేసు విచారణ అనంతరం అతి త్వరలో ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు జరుగుతాయని చెప్పారు. వచ్చే నెలలో ఉద్యోగ ఉపాధ్యాయులకు పీఆర్సీ, హెల్త్ స్కీం అమలు కావడం కొరకు రాష్ట్ర సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని కూకట్‌పల్లి, ఆర్పీ కాలనీ, శంషీ గూడ, ఎల్లమ్మ బండ ప్రభుత్వ పాఠశా లల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించమ న్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేందర్ గౌడ్, పర్వగళ్ళ నర్సిములు, రాష్ట్ర బాధ్యులు నరేందర్ రెడ్డి, విఠాల్ ,పాధ్యాయులు పాల్గొన్నారు.

ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించిన వీహెచ్‌పీఎస్



నవతెలంగాణ-మల్కాజిగిరి

వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారత దేశ ఐక్యతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఇస్రో శాస్త్రవేత్తలకు చంద్రయాన్ 3 విక్రమ్ ల్యాండర్ విజయవంతం అయిన సందర్భంగా గురువారం ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నేరెడ్‌మెట్ చౌరస్తాలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్.వినయ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ చరిత్ర సృష్టించిందిని గతంలో రెండు విఫలం అయినప్పటికీ ఈ సారి విజయవంతం కావాలని ఎంతో శ్రమించి విజయం సాధించరన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.కృష్ణ నాయక్, ఆర్.శంకర్ నాయక్, షబానా బేగం, హాజీరా బేగం, ఆర్.రమేష్ కుమార్, చంద్రిక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన 78 మంది సీఎంఆర్ఎఫ్ పథకం లబ్దిదారులకు రూ.48, 70,500విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే కేపి వివేకానంద్ గురువారం చింతల్‌లోని తన కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు. అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలైన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరంలా మారిందని అన్నారు. తమ ప్రభుత్వం నిరుపేదల ఆరోగ్య భద్రతకు వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తోందన్నారు. అనారోగ్యాల భారినపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



- **కార్పొరేటర్ మేకల సునీత**

నవతెలంగాణ-మల్కాజిగిరి

రాష్ట్ర ప్రభుత్వం వయో వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన మొబైల్ హెల్త్ క్యాంపును అందరూ ఉపయోగించుకోవాలని గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. గురువారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ వెల్ ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ ప్రభ్యుత్వం సీనియర్ సిటిజన్స్ కోసం ఏర్పాటు చేసిన మొబైల్ హెల్త్ క్యాంపును డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామూయాదవ్ ప్రారంభించించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రామూయాదవ్, తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు నర్సింహా రావు, మల్కాజిగిరి సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, అచ్యుత్ రావు తదితరులు పాల్గొన్నారు.

జింఖానా గ్రౌండ్స్‌లోని ఖోఖో విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో

జింఖానా గ్రౌండ్స్‌లో ఖోఖో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. గురువారం సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో 67వ ఎస్‌జీఎఫ్ ఇంటర్ స్కూల్స్ (మండల స్థాయి) ఖబడ్డీ అండ్ ఖోఖో టోర్నమెంట్స్ ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ జీ.శంకర్‌రాజు నేతృత్వంలో విద్యార్థులకు ట్రాఫిక్ నింబధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, డ్రైవింగ్ చేయని యొద్దన్నారు. వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డుపై మొబైల్స్ వాడటం వల్ల కలిగే పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారులు, 800 మంది విద్యార్థులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

జాబిల్లిని ముద్దాడిన విక్రమ్ ల్యాండర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కాలడేరాలో గురువారం చంద్రయాన్-3 విజయవంతమైనందుకు జాతీయ పతాకా లతో ఘనంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో మూన్ మిషిన్ పూర్తి చేసిన దేశంగా భారత్ రికార్డులకు ఎక్కిందని, ప్రపంచం గర్వించే విజయానికి అహర్నిహలు కృషి చేసిన శాస్త్రవేత్తలకు, చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా భారతదేశ చరిత్ర సృష్టించినందుకు చాలా గర్వకారణంగా ఉందని తెలిపారు. ఇదేవిధంగా విద్యార్థులూ ప్రతిరోజు పాఠశాలలకు వచ్చి బాగా చదువుకొని అందరు మంచి స్థాయిల్లో స్థిరపడి మన దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

ముజీబ్‌కు 'ది లీడర్-వెల్ఫేర్ ఎంపరర్' బిరుదు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సేవారత్న డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్)కి.. 'ది లీడర్- వెల్ఫేర్ ఎంపరర్' బిరుదు దక్కింది. తెలంగాణ భాష సంస్కృతి శాఖ అభినందనలతో ప్రాజ్ఞిక ఫౌండేషన్, ప్రాజ్ఞిక ఆర్ట్స్ అకాడమీ సీల్వెల్ కార్పొరేషన్ సంయుక్త సమర్పణలో గంగోత్రి కల్చరల్ ఫౌండేషన్ 77వ స్వాతంత్ర వేడుకల సందర్భంలో వివిధ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులకు తెలంగాణ రాష్ట్ర సహకార సంస్థల్లో పనిచేస్తున్న ప్రవీణ్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ఆడిటోరియంలో సీల్. వెల్ ప్రతిభా పురస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్)కి 'ది లీడర్- వెల్ఫేర్ ఎంపరర్' బిరుదు ప్రదానం చేశారు. దీనిని విశిష్ట అతిథి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి చేతుల మీదుగా అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేవా సామ్రాట్ బండారు సుబ్బారావు, దైవజ్ఞ శర్మ, ఇతర విశిష్ట అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ తనకు దక్కిన ఈ బిరుదు ప్రత్యేకంగా భగవంతుని కృతజ్ఞతలు, తల్లిదండ్రుల ఆశీర్వాదం, కుటుంబ సభ్యుల సహకారం, జిల్లా ఉద్యోగుల ప్రోత్సలమే ఈ స్థాయికి చేర్చాయన్నారు. ఈ సందర్భంగా ఇస్రో వారి కృషి వల్ల చంద్రయాన్-3 క్షేమంగా చంద్ర మండలంలో చేరిన శుభ సందర్భం అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, ఇతర యూనిట్ ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.



పురస్కారాలు వ్యక్తుల కృషికి గుర్తింపు

- జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మెన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి

నవతెలంగాణ-కల్చరల్

పురస్కారాలు సత్కారాలు ఆయా వ్యక్తులు వారి రంగంలో చేసిన కృషికి గుర్తింపు అని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మెన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై ప్రగ్నిక ఫౌండేషన్ ప్రగ్నిక్ ఆర్ట్స్ అకాడమీ గంగోత్రి స్వర వాహిని సీల్ వెల్ కార్పొరేషన్ సంయుక్త నిర్వహణలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులకు సీల్. వెల్ ప్రతిభా పురస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. ముఖ్య అతిథిగా వేణుగోపాలాచారి పాల్గొని గొర్తి చంద్రశేఖర్‌కు బాలు గాన యజ్ఞ ప్రియ ముజీబ్‌కు దీ లీడర్, డాక్టర్ రెహమాన్ కు వ్యవసాయ శాస్త్ర ప్రతిభా పురస్కారం, డాక్టర్ పీ.రామారావుకు సహజ వైద్య శిఖర బిరుదులను బహూకరించారు. సీల్ వెల్ బండారు సుబ్బారావు తమ అభినందనలు తెలిపిన సభలో మోహన్,దైవజ్ఞ శర్మ, వెంకట రెడ్డి, కల్చరల్ న్యూస్ టీవీ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.ప్రముఖ గాయకుడు ప్రవీణ్ గాయని సురేఖ బందం అలపించిన సినీ గీతాలు ఆకట్టుకున్నాయి.



స్వయం కృషితో ఉన్నత స్థాయికి శివశంకర్

- పలువురు ప్రముఖుల ప్రశంసలు

నవతెలంగాణ-కల్చరల్

కడు పేదరికం నుంచి చదువు పట్ల ఉన్న ఆసక్తితో న్యాయ శాస్త్రంలో పట్ట భద్రుడై అంచెలంచెలుగా స్వయంకృషితో శివ శంకర్ ఉన్నత స్థాయికి చేరారని పలువురు ప్రముఖులు కొనియడారు. రవీంద్రభారతి ప్రధాన వేదికపై వుత్తుంగ తరంగాలకు ఎదురీదిన ఓ విజేత జీవిత ఆవిష్కరణ పేరిట మాజీ కేంద్ర మంత్రి పీ.శివ.శంకర్ ఆత్మ కథ గ్రంథావిష్కరణ సభ జరిగింది. మహారాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి సుశీల్ కుమార్ షిండే, కర్ణాటక మాజీ ముఖ్య మంత్రి వీరప్ప మొయిలీ లు గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బడుగు బలహీవర్గాల ప్రాతిని ధ్యం న్యాయ స్థానాలలో పెంపునకు శివ శంకర్ నాడు కేంద్ర న్యాయశాఖ మంత్రి గా తీసుకొన్న నిర్ణయాలు విశేషమని అన్నారు. నాటి ప్రధాని ఇందిరగాంధీ తరపున వాదించి ఆమె పై వచ్చిన ఆరోపణలు కొట్టివేయించిన న్యాయ నిపుణులు శివ శంకర్ అని గుర్తు చేశారు. సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోపాలగౌడ్, కే.కేశవ రావు,రఘువీర్.రెడ్డి, కే.వీ.పీ. రామచంద్ర రావు తదితరులు పాల్గొని మాట్లాడుతూ శివ శంకర్ ఆత్మకథ బడుగు బలహీన వర్గాలకు స్థైర్యం ఇస్తుందని, వారిలో ఆత్మవిశ్వాసం కలిగిస్తుందని తెలిపారు. శివ శంకర్ కుమార్, డాక్టర్ పీ.వినయ కుమార్ సభను నిర్వ హించారు.

ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రామ్ రెడ్డి నగర్ లారీ పార్కింగ్ ఏరియాలో కొందరు పేకాట ఆడుతు న్నట్టు సమా చారం రావడం తో ఎస్ఐ ఆంజనేయులు, ఇద్దరు సిబ్బంది అక్కడకు చేరుకుని ఏడుగురు అదుపు లోకి తీసు కున్నారు. వన్యాల కృష్ణారెడ్డి, మేఘమ్మగారి కృష్ణారెడ్డి, మన్నె రాజ శేఖర్, సందిరి బాల లింగారెడ్డి, మేడసాని దయాకర్ రెడ్డి, తేనేటి శ్యాంసుందర్ రెడ్డి, దండు సుబ్బరాజు అరెస్టయిన వారిలో ఉన్నారు. రూ. 11,890 నగదు రెండు సెట్ ల కార్డ్స్ స్వాధీనం చేసుకున్నారు.

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE, M.M DIST, AT: KUKATPALLY

O.S No.1698 OF 2022

Between
The Corporation Bank, Kukatpally Branch ...Plaintiff
And
Sri Gopi Reddy Mallikarjuna Reddy & Anr ...Defendants
To
E. Sri Gopi Reddy Mallikarjuna Reddy S/o Chinna Chowreddy Gopi Reddy Aged about 44 years, Occ: Business R/o H.No. LIG-388, Bharathi Nagar, Balanagar, Hyderabad-55. ...Defendant No. 1
2. Sri G. Harshavardhan Reddy S/o Not Known Aged about years, Occ: R/o H.No. 7-1-304/6/60/1, Aditya Nagar, B.K. Guda, SR Nagar, Hyderabad-38. ...Defendant No. 2

It is intimated that the Plaintiff has filed the above Suit O.S. No. 1698 of 2022 on the file of Hon'ble III Addl Junior Civil Judge, MM Dist, at Kukatpally against the Defendants herein for Recovery of money.

Please take Notice that the above case O.S. No. 1698 of 2022 is posted on 12-09-2023 for your appearance and reply if any, please make it convenient to appear before the Court of Hon'ble III Addl Junior Civil Judge, MM Dist. at Kukatpally either personally or through Advocate at 10:30 AM on 12-09-2023 or else the matter will be the decided in your absence in accordance with law.

(BY ORDER OF THE HON'BLE COURT)
U. VENKATESWARA RAO
ADVOCATE
Plot No.813, Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad-500 072
E-mail: advocateuvrao@gmail.com
Cell: 98480 24373

PUBLIC NOTICE
IN THE COURT OF HON'BLE IXth ADDL DIST JUDGE R.R. DIST: AT: L.B.NAGAR
IA No.515 of 2023
In
OS.No.53 of 2014

Between:
E V N. Chary & another .... Petitioner/ Plaintiff
And
Satyavathi... Respondent/ Defendant
Date : 24-08-2023

To
Smt. P. Satyavati, W/o P.S. Ramesh, aged about 50 Years, Occ: Business, R/o C-101, Srimilaya Asian Manor, L.V. Prasad Marg, Banjara Hills, Hyderabad 500033

Please take Notice that the Petitioners have filed a Petition Under Section U/S 5 of Limitation Act and numbered as I.A. No.515 of 2023 against you for your presence for condone the delay of 1,721 days as your arrayed as defendant/ respondent notice taken out against you remained unclaimed and un served hence this Hon'ble court as ordered substitute service and posted the matter on 15-09-2023 for you appearance, if you failed to appear in person or through in your counsel on the said date by 10:30 Am the matter will be decided as per law in your absence by setting you ex-parte.

By the orders of the court
Sd/- A. Rajeshwar Rao, Advocate
7-8-226, Gouthamnagar, Ferozguda, Sec'bad-11. Cell No: 9390063100

PUBLIC NOTICE

It is informed to the general public at large that ANDHRA PRADESH STATE FINANCIAL CORPORATION, Hyderabad, has proposed to sanction a Term Loan of Rs.330.00 lakhs to M/s.ABODE PROPERTIES, regd office at H.No. 1-10-47/1/A/402, Indra Residency, Lane 02, Ashok Nagar, Hyderabad rep by its Managing Partner Sri Darapuneni Naga Shravan Kumar for construction of residential flats on development basis land situated at 3-6-444/A/1& H.No. 3-6-444/A/2 To 5, T.S No./Sy.No. 75 of Gagan Mahal (V), Himayathnagar (M), Hyderabad. The following property is offered as Securities.

Belonging to Smt Anila Reddy W/o: Karthik Reddy vide Regd Sale deed doc 5825/2023 dt.17-08-2023.

Schedule A
Freehold interest in piece of Land bearing Municipal No 8-2-293/82/FII/A/62 (GHMC PTIN No 1100881225) in Plot No 62 Type II "A" admeasuring 1105 Sq Yds. or say 924 Sq Mtrs situated at Sy.No.102/1, covered within layout of Film nagar Co-Operative Housing Society, Hakeempet Village, Golconda Mandal, Hyderabad GHMC Hyderabad and bounded by North: Plot No.63 &64; South: Plot No.67; East: Plot No.65; West: 40' wide road.

Schedule B
Flat No.402,(West Facing) Fourth Floor, STAR ABODE, admeasuring 3200 Sft, (including common areas) along with 2 Car Parking admeasuring 200 Sftin Cellar, together with UDS of land 109 Sqyds out of total land of 1105 Sq.yds= 924 Sq. mtrs in H.No.8-2-293/82/FII/A/62, constructed on Plot No. 62, in the layout of Filmnagar Co-operative Housing Society Limited, Road no.8, Jubilee hills, Hakeempet, Golconda, North: Open to Sky; South: Open to Sky East: Open to Sky; West: Staircase , Corridor and lift.

If, any person has any claim/right/interest whatsoever in the above property shall file/send their objections in writing with the documentary evidence within seven (7) days from the date of this notice to the Undersigned, failing which, the Corporation will proceed with the proposed mortgage of above properties. Objections whatsoever received after the due date will not be entertained.

SENIOR BRANCH MANAGER,
APSFC.Ranga Reddy (East) Branch,
5-9-194, Chirag Ali Lane, Abids,
Hyderabad - 500 001.
Mobile: 9642933669,
Phone: 040-23202553, Extn:151.
Date : 24.08.2023.
Place : Hyderabad

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
I.A. No. 1589 of 2023
In
O.S. No. 2646 of 2020

Between:
M/s. State Bank of India SME Centre Branch, Patny Centre, 1st floor, Secunderabad - 500 003
Represented by its Chief Manager ... Petitioner / Plaintiff
And
M/s. ICON ADS and another ... Respondents / Defendants
To
1. M/s. Icon Ads, Represented by its Proprietor Chand Khan Shaik, H.No.12-1-343/5, Near Water Tank, Dattatreya Nagar Colony, Asif Nagar, Hyderabad - 500 028.
2. Chand Khan Shaik, S/O Mohd. Abdul Rahman, Aged Major, Occ: Business, H.No.12-1-343/5, Near Water Tank, Dattatreya Nagar Colony, Asif Nagar, Hyderabad - 500 028.
... Respondents / Defendants

NOTICE

Take notice that my client filed above suit for recovery of Rs.7,23,222/- together with interest and costs from you. In the said suit my client filed I.A. No. 1589 of 2023 under Order 9 Rule 4 of CPC r/w Sec. 151 of CPC and the matter is coming for hearing of I.A. The Hon'ble Court directed you to appear either in person or through an Advocate on 06.09.2023 at 10.30 A.M. failing which the petition will be heard and decided in your absence.

//BY THE ORDER OF THE COURT//
Sd/-
Dr. C.S. CHAKRAVARTHY
Counsel for the Plaintiff
H. No. 16-11-16/T/4, "Master's Nilayam", West Prasanth Nagar, Moosarambagh, Hyderabad - 500 036.
Phones: 9391046708 / 7901240898

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSSIONS JUDGE, YADADRI-BHONGIR: AT BHONGIR
I.A.NO. 501 OF 2022
IN
O.S.NO. 83 OF 2022

BETWEEN:
Mettu Laxmamma @ Peesari @ Keesari Padma and others ...Petitioners/Plaintiffs
AND
Peesari @ Keesari Sathi Reddy and others ...Respondents/ Defendants
To
7. Newreef Resource Developers, Rep by its T. Vijay Kumar, S/o. Narayan Rao, Age 55 years, Occ: Business, R/o. H.No.5-38, Street No.7, Habsiguda, Hyderabad.
8. A. Kondama Raju, S/o. A. Narsimha Raju, Age 71 years, Occ: Retired Employee, R/o.H.No.9-129, Plot No.101, Swathi Pooja Residency, Lalitha Nagar, Dilsukh nagar, Hyderabad.
9. B. Madduleti, S/o. Thimmaiah, Age 57 years, Occ: Employee, R/o. H.No.10-40/1,Shailaja Hasurai Apa rtments, Goutham Nagar, Dilsukh nagar, Hyderabad.
10. Y. Bhaktha Vatsala Reddy, S/o. Krishna Reddy, Age 67 years, Occ: Employee,R/o.H.No.2-1-15/4,Nall akunta, Hyderabad.

NOTICE

That the above case is filed by the plaintiff against the respondents/ defendants for Partition and Sepa rate Possession of the plaintiffs' 10/27th share (i.e.10/81st share each) out of the suit schedule pro perty and also to declare the Registered documents as null and void and not binding on the plai ntiffs and said matter is posted on 28-08-2023 for your appearance. If you fail to appear on 28-08-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

S.SREEKANTH
Advocate,Bhongir.

IN THE COURT OF THE XI ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
G.W.O.P.No. 22 of 2023

Between:
D.Swathi W/o. Late P.Vikram Reddy Aged about 34 years, 0cc: Housewife, Rio. H.No.23-6-862, Shah All Banda, Hyderabad, T.S. ...Petitioner
AND
All Concerned ...Respondent

Please take notice that the above named Petitioner has filed the above G.W.O.P No.22 of 2023 for appointment of natural guardian of her minor daughter by name Pentala Srihitha Reddy D/o. Late Pentala Vikram Reddy, aged about 11 years, 0cc: Student, and son by name Pentala Srihas Reddy S/o. Late Pentala Vikram Reddy, aged about 9 years, Occ: Student, both are R/o. H.No.23-6-862, Shah All Banda, Hyderabad, T.S., and permission to sell the schedule of property and the above OP is posted on 31.08.2023 at 10:30 AM in the above mentioned court, if any person or persons have any objection for the same may approach the Honble Court personally or through an advocate, otherwise they will set exparte.

SCHEDULE OF PROPERTY

All that the Eastern Portion of House Bearing Municipal No.18-5-601/A (Old No.18-5-601), consisting of Ground Floor and First Floor, admeasuring 90.00 Square Yards or equivalent to 75.24 Square Meters, Situated at Outside Aliabad, Hyderabad, Telangana State., and bounded as follows;
North:Neighbour's House,
South :Lane, East:Neighbour's House, West:Portion of House No.18-S-601

//BY ORDER OF THE COURT//
T.ALI MIRZA
Advocate
22-8-362, Darulshifa, Hyderabad
Cell No.9849097653

IN THE COURT OF THE Pril. JUNIOR CIVIL JUDGE AT NIZAMABAD.
O.S. No. 122 of 2022.

Between:-
Mekala Pochaiah ....Plaintiff.
And
Mekala Laxmi & others ....Defendants.
To
Defendants No. **1.2.4 to 6.**
D1. Mekala Laxmi W/o. Mekala Pochaiah, age 55 years. Occ: House Hold, C/o.M.Kirankumar Occ: Driver cum attendar, Horticulture office, 2nd floor, Collector office, Lakdikapool, Hyderabad. Phone No. 7032319835.
D2. M.Kirankumar S/o. Mekala Pochaiah, age 40 years, Occ: Driver cum attendar, O/o Horticulture office, 2nd floor, Collector office, Lakdikapool. Hyderabad. Phone No.9985399186.
D4. Srivani D/o. Mekala Pochaiah, age 35 years. Occ: Software Engineer, C/o.M.Kirankumar Oce: Driver cum attendar, Horticulture office, 2nd floor, Collector office, Lakdikapool, Hyderabad. Phone No. 7780402677. **D5.** Lalithamma W/o. Vishwanatham, age 55 years, Oce: Household, R/o. rented in plaintiff House i.e. H.No. 5-11-828, Yellammagutta, Nizamabad.
D6. Manikanta S/o. Vishwanatham, age 25 years, Oce: Pvt. service, R/o. rented in plaintiff House i.e. H.No. 5-11-828, Yellammagutta, Nizamabad.

Whereas the above named Plaintiff have filed the above O.S. against you and others, for Cancellation of Gift (settlement) Deed vide Document No. 2050/2013, dated.11-02-2013 and Perpetual Injunction. That several times notices were sent to you, but the same were returned un-served.

Take notice that the above case is finally posted on **04-09-2023** for your appearance. If you fail to appear before this court on **04-09-2023** at 10-30 a.m. the matter will be decided in your absence, by setting you ex-parte.

// BY ORDER OF THE COURT //
AMBEKAR SRIDHAR,
ADVOCATE
H.No.6-22-406,
Gouthamnagar,
Nizamabad.
Cell No. 9490679967. & 8686755600.

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Habsiguda Branch, Hyderabad is dealing with financing business. In the course of business, **Smt. Medikonda Nalini Mohan, W/o. M. Mohan Rao**, aged about 54 years, Occupation: Business, R/0. Flat No.301, Yogitha Residency, Sumithra Nagar, Kukatpally, Hyderabad, has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property

SCHEDUE OF PROPERTY:-

All that the Flat bearing No.301, in Third Floor with a built up area of 875 square feet (including common area), together with an undivided share of land admeasuring 25.0 square yards or 20.9 square meters (out of 697.94 square yards) in the building as known as "YOGITHA RESIDENCY", Constructed on Plot Nos.A-3 and 2/2, in Survey No.29, in M.C.K. Block No.4, Situated at Bagha Meeri Village, under GHMC Kukatpally Circle, Balanagar Mandal, Ranga Reddy District and bounded by:- **North**: Open to Sky, **South** : Flat No.305 & Lift, **East** Corridor, **West**: Open to Sky, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE
HYDERABAD.
Mobile No.9963874156

IN THE COURT OF THE HON'BIE, X ADDL, CHIEF .JUDGE CITY CIVIL COURT AT :HYDERABAD
O.S.NO. 476 OF 2021

BETWEEN:
S. MADAN MOHAN ...PLAINTIFF
AND
J.ASHOK & ANOTHER ...DEFENDANTS
TO,
1. J.Ashok S/o. J.Vittal Aged about 52 years, Occ: Business R/o. H.No.1-8-161, Ganeshpuri Colony Dilsukhnagar, Hyd-500060.
2. S.Nagaraju S/o. S.Krishnaiah Aged about 47 years, Occ: Pvt.Employee R/o. H.No.8-2-231/B/316, Krishna Nagar Yousuf guda, Hyderabad - 500045.

Please take notice that the above said Plaintiff has filed a Suit for permanent injunction against both of you in the above said Court and the same is posted for your appearance on 11-09-2023. Therefore both of you are hereby directed to appear before the said Hon'ble Court on 11-09-2023 at 10.30 A.M., either in person or through an Advocate, failing which ex-party orders will be passed.

(BY ORDER OF THE COURT).
M/s. P.VIDYASAGAR REDDY, V.UDAYASIMHA, J.VEERABRAHMA CHARY, SMT.LAKSHMI LAVANYA ADVOCATES
Flat No.G 1, 1st floor, Kranti towers, Barkatpura,Hyderabad.
Phone No: 9848843865.

PUBLIC NOTICE

The general public hereby informed that **TANDRA VENKATESH S/O. LATE T.CHENNIAH**, aged about 42 years, Occ: Private Employee, Resident of H.No.6-4-437, Bholakpur, Secunderabad has approached the Shriram Finance Ltd., Kukatpally Branch, Hyderabad by put her documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to TANDRA VENKATESH S/O. LATE T.CHENNIAH, and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

A1l that the Middle Portion in House bearing Municipal No.6-4-437, admeasuring 38.33 Sq.Yds., Out of 115 Sq.Yds., with a built up area of 345 Sft., Situated at Bholakpur, Secunderabad., and bounded by:
NORTH : 20'-0" Wide Road.
SOUTH : House No.6-4-447.
EAST : Portion of H.No.6-4-437.
WEST : Portion of H.No.6-4-437.

By
R. VENKATESHWAR RAO
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramalayam Temple, Kukatpaly, Hyderabad - 72.
Cell.: 9391093566, 8519985749
Email : Venkateshwarraoadv@gmail.com

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri. Chandu Pradeep Kumar S/o C. Shivaji,** has approached M/s Shriram Finance Ltd, Basheer bagh Branch, Hyderabad, for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to Sri. Chandu Pradeep Kumar S/o C. Shivaji, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice. **SCHEDULE OF THE PROPERTY All:-** that the piece and parcel of LandMarked as Plot No.4-A North part, admeasuring an area of 305Sq.Yds equivalent to 255.01Sq.Mtrs, forming part of Sy.No's. 98, 99, 100, 101 and 112, situated at Alamasguda Village, Balapur Revenue Mandal, Ranga Reddy District, under Badangpet Muncipal Corporation, Telangana State, SRO L.B. Nagar and Bounded as follows: NORTH: Neighbor's Land, SOUTH:Plot No.4-A South part, EAST: 25' Wide Road, WEST:Plot No.5

For Nomos Vistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE: AT BHONGIR
O.S.NO.23 OF 2017

BETWEEN:
Pinnapureddy Ram Reddy ....Plaintiff
AND
E. Narsimha Reddy and another ....Defendants

NOTICE

To
1. E. Narsimha Reddy, S/o. Ram Reddy, Age Major, Occ: Business and Agriculture, R/o.20-5/9/1, Adarsh Nagar, Uppal, Ranga Reddy District.

That the above case is posted on 03-10-2023 for your appearance and in case, if you the above addressee herein fail to attend before the above said court in the above said case on 03-10-2023 at 10.30AM, the matter will be deci ded exparte.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
G. SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri Boda Balakrishna S/o Late Sri Boda Laxman Rao** , has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hydera bad, for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to Sri Boda Balakrishna S/o Late Sri Boda Laxman Rao, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice. **SCHEDULE OF THE PROPERTY All:-** that the Ground Floor of House bearing Muncipal No.3-5-634, having builtup area of 680Sq.Ft together with undivided share of land admeasuring 25.33Sq. Yds out of 680Sq.Yds, situated at Narayanguda, Hyderabada, Telangana and Bounded as follows: NORTH: Lane, SOUTH :House No.3-5-635 belonging to neighbor, EAST: Narayanguda Road, WEST: Seri.

For Nomos Vistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Habsiguda Branch, Hyderabad is dealing with financing business. In the course of business, **Smt. Medikonda Nalini Mohan, W/o. M. Mohan Rao,** aged about 54 years, Occupation: Business, R/o. Flat No.301, Yogitha Residency, Sumithra Nagar, Kukatpally, Hyderabad, has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property **SCHEDUE OF PROPERTY:-** All that the Flat bearing No.301, in Third Floor with a built up area of 875 square feet (including common area), together with an undivided share of land admeasuring 25.0 square yards or 20.9 square meters (out of 697.94 square yards) in the building as known as "YOGITHA RESIDENCY", Constructed on Plot Nos.A-3 and 2/2, in Survey No.29, in M.C.K. Block No.4, Situated at Bagha Meeri Village, under GHMC Kukatpally Circle, Balanagar Mandal, Ranga Reddy District and bounded by:-North : Open to Sky, South : Flat No.305 & Lift, East : Corridor, West : Open to Sky, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE,
HYDERABAD
Mobile No.99631174156

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (PRL DISTRICT JUDGE) AT KHAMMAM
M.A.T.O.P.No: 196 / 2023

Between:
Adepu Rama Krishna ...Claim Petitioner
AND
M/s Tiwari Road Lines Hyderabad and 2 others ...Respondents
To, Respondent No 1 & 3
1. M/s Tiwari Road Lines Hyderabad Rep by owner Dev Kumar Tiwari Sy No 102, Plot No 7, Bagh Hayath Nagar , Hayath Nagar , Ranga reddy District/ H No 22-7-270/B, First Floor, Nizam Bagh , Deewan Devdi , Hyderabad 500002.
2. Suresh Yadav S/o Vijaya Yadav , Age:- Adult , Occ:- Driver , R/o C/o Tiwari Road Lines , H.No 22-7-270/ B, First Floor , Nizam, Deewan Devdi, Hyderabad-500002.

NOTICE

Take notice that the above-named Claim Petitioner have filed the above OP against you both and another for compensation on account of the injury sustained by him . The above case is posted on 18-09-2023 for your appearance. You are hereby directed to appear, before the Hon'ble Tribunal , on 18-09-2023 at 10-30 AM in person or through an advocate with out fail . If you failed to appear , the matter will be decided exparte against you.

(By order of the Hon'ble court)
MOHD. ABDUL QAYYUM
MOHD GOUSE PASHA
K. VENU GOPALA RAO
ADVOCATES - KHAMMAM

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSSIONS JUDGE, YADADRI-BHONGIR: AT BHONGIR
O.S.NO. 83 OF 2022

BETWEEN:
Mettu Laxmamma @Peesari @ Keesari Padma and others ....Plaintiffs
AND
Peesari @ Keesari Sathi Reddy and others ....Defendants
To
7. Newreef Resource Developers, Rep by its T. Vijay Kumar, S/o. Narayan Rao, Age 55 years, Occ: Business, R/o. H.No.5-38, Street No.7, Habsiguda, Hyderabad.
8. A. Kondama Raju, S/o. A. Narsimha Raju, Age 71 years, Occ: Retired Employee, R/o.H.No. 9-129, Plot No.101, Swathi Pooja Residency, Lalitha Nagar, Dilsukh nagar, Hyderabad.
9. B. Madduleti, S/o. Thimmaiah, Age 57 years, Occ: Employee, R/o. H.No.10-40/1,Shailaja Hasurai Apartments, Goutham Nagar, Dilsu khnagar, Hyderabad.
10. Y. Bhaktha Vatsala Reddy, S/o. Krishna Reddy, Age 67 years, Occ: Employee,R/o.H.No.2-1-15/4,Nall akunta, Hyderabad.

NOTICE

That the above case is filed by the plaintiff against the defendants for Partition and Separate Possession of the plaintiffs' 10/27th share (i.e. 10/81st share each) out of the suit schedule property and also to declare the Registered documents as null and void and not binding on the plaintiffs and said matter is posted on 28-08-2023 for your appearance. If you fail to appear on 28-08-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

S.SREEKANTH
Advocate,Bhongir.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri. Jilla Sailu S/o Durgaiah,** has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to Sri. Jilla Sailu S/o Durgaiah, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice. **SCHEDULE OF THE PROPERTY All:-** that the open place of House No.1-5-27 admeasuring an area of 190.66Sq.Yds and existing R.C.0 Roof of 1164.62Sq.Ft House M.C.No. 1-5-27/1, situated at Gowliguda of Banswada, Telangana State and Bounded as follows:
NORTH: 3-0' wide common lane & house of G. Ashok SOUTH: M.0 Road, EAST : House of H. Latha, WEST : Common lane & Open place of Babu Rao

For Nomos Vistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

త్వరలో ఎంసీహెచ్‌కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

త్వరలోనే ఎంసీహెచ్ కాలనీలో రూ.75 లక్షల రూపాయలతో సీసీరోడ్డు పనులు ప్రారంభించనున్నట్లు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, అన్నారు. గురువారం కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్‌తో కలిసి అంబర్‌పేట ఎంసీహెచ్ కాలనీ లోని సాయిబాబా ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కోరిక మేరకు భక్తుల సౌకర్యార్థం గుడిలో సొంత ఖర్చుతో ఒక షెడ్డు నిర్మాణం చేయిస్తా నని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకులు వీరంగం.. ఏడుగురు అరెస్ట్

నవతెలంగాణ-అడిక్‌మెట్



మద్యం మత్తులో వీరంగం సృష్టించిన ఏడుగురు వ్యక్తులను ముషీరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోలాక్ పూర్ ఇంద్రానగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అజీజ్, మహమ్మద్ చాంద్ పాషా, ఖైసర్ బేగ్, ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన షేక్ సోహెల్, హసన్ అలీ, కిషన్ బాగ్ ప్రాంతానికి చెందిన మీర్ జహ్వార్ అలీ, ఓల్డ్ మలక్పేట్ అంబర్పేట్ ప్రాంతానికి చెందిన మీరు హుస్సేన్ అలీ ఖాన్, అనే ఏడుగురు వ్యక్తులు రాత్రి సమయంలో ముషీరాబాద్‌లోని రంగా నగర్ ప్రాంతంలో మద్యం సేవించి మద్యం మత్తులో వీరంగం సృష్టించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ముషీరాబాద్ పోలీసులు సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు. అనంతరం కోర్టు వారికి పదిరోజుల జైలు శిక్ష విధించింది. పోలీసులు నిందితులను రిమాండ్‌కు తరలించారు.

వార్డు స్థాయి శానిటేషన్‌పై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

వార్డు స్థాయి శానిటేషన్‌పై కార్యాచరణ ప్రణాళికను వారంలోగా సిద్ధం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ జోనల్ పరిధిలో గురువారం ఎస్.ఎన్.డీ.పీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ పనులను కమిషనర్ పరిశీలించారు. అనంతరం సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో శానిటేషన్ అడిషనల్ కమిష నర్, జోనల్ కమిషనర్, డీసీలు ఏఎంహెచ్‌ఓలతో శానిటేషన్ పై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు స్థాయి శానిటేషన్ ప్రణాళికలో ప్రాథమిక స్థాయి నుంచి డంప్ యార్డు వరకు ఏ ఏ చర్యలు తీసుకోవాలో ఆ ప్రణాళికలో ఉండాలని, చెత్త సేకరణ కాకుండా భవన నిర్మాణ వ్యర్థాలు, స్వీపింగ్, లిఫ్టింగ్, ట్రాన్స్‌పోర్ట్ వార్డు స్థాయి ప్రణాళికలో పొందుపర్చాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటికి తిరిగే స్వచ్ఛ ఆటో రోజు వారి సేకరణపై ఇతరత్ర విషయాలపై ప్రణాళిక రూపొందిం చారన్నారు. అంతకు ముందు కమిషనర్ ఎస్.ఎన్.డీ.పీ ద్వారా కరాచీ బేకరి వద్ద మినిస్టర్ రోడ్డులో నిర్మాణాలు, పూర్తయిన బ్రిడ్జిలను పరిశీలించారు. అదే విధంగా ధనియాల గుట్ట గ్రేవ్ యార్డ్, పాటి గడ్డ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, బన్సీలాల్ పేట్ మెట్ల బావిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట అడిషనల్ కమిషనర్ శానిటేషన్ ఉపేందర్ రెడ్డి, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్, డిప్యూటీ కమిషనర్‌లు, ఏ.ఎమ్.హెచ్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థులపై బీసీలు తిరుగుబాటు చేయాలి

- 60 శాతం జనాభా ఉన్న బీసీలకు 23 సీట్లు, అర శాతం ఉన్న వెలమలకు 12 సీట్లా..?
- పథకాలు అణగారికి కులాలకు..పదవులు మాత్రం అగ్రకులాలకా..?
- బీసీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన



నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సీట్ల కేటాయింపుల్లో 60 శాతం జనాభా ఉన్న బీసీలకు 23 సీట్లు, అర శాతం జనాభా కలిగిన వెలమలకు 12 సీట్లు ఎలా కేటాయిస్తారని బీసీకుల సంఘాల జేఏసీ చైర్మెన్ కుందారపు గణేశాచారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ప్రశ్నించారు. బీసీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపు మేరకు గురువారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట అనేక మంది బీసీ నేతలు, కార్యకర్తలు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ..అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు అతి తక్కువగా సీట్లు కేటాయించి బీసీలకు బీఆర్ఎస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థులపై బీసీ ఓటర్లు తిరగబడాలని సూచించారు. ఐదు శాతం లేని అగ్రవర్ణాలకు 60 సీట్లు కేటాయించి, బీసీలకు తీరని అన్యాయం చేసిన బీఆర్ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో బొంద పెడతామని వారు హెచ్చరించారు. సీట్ల కేటాయింపుల్లో సామాజిక న్యాయం జరగలేదని, బీఆర్ఎస్ పార్టీ బీసీల ద్రోహుల పార్టీ అని విమర్శించారు. పథకాలు అణగారిన వర్గాలకు, పదవులు మాత్రం అగ్రవర్ణాలకా అని వారు ప్రశ్నించారు. బీసీలలో 136 కులాల ఉంటే కేవలం 5 కులాలకు సీట్లు ఇచ్చి 131 కులాలను విస్మరించడం దారుణమన్నారు. బీసీల జనాభా ప్రాతిపదికన 60 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అగ్రవర్ణాలకు కేటాయించిన 60 సీట్ల అభ్యర్థులను చిత్తుగా ఓడిస్తామని వారు హెచ్చరించారు. ఈ నిరసన ప్రదర్శ నలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడూరు భాస్కర్, బీసీ సంఘం, జేఏసీ నాయకులు తాటికొండ విక్రమ్ గౌడ్, కనకాల శ్యామ్, సదానందం, గొడుగు మహేష్, నర్సింహా నాయక్, మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మణి మంజరి, ఉపాధ్యక్షురాలు స్వర్ణ గౌడ్, సమత యాదవ్, సిద్ధాంతం శ్యామల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు కులవృత్తుల చెక్కుల పంపిణీ



- పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత

నవతెలంగాణ-కంటోన్మెంట్

బీసీకులవృత్తులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను గురువారం బలంరాయిలియా ప్యాలెస్‌లో మంత్రి శ్రీని వాస్ యాదవ్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితతో కలిసి 300 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం మూడు దశలుగా లబ్ధిదారులు అందరికీ అందజేస్తామని, అన్ని కులాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ కులాలకు కూడా ఈ చెక్కులను పంపిణీ చేశారని, రానున్న ఎన్నికలలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ ఎస్ శ్రేణులంతా ఆమె విజయానికి కృషి చేయాలన మంత్రి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రెవిన్యూ అధికారులతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ చైర్మెన్ గజ్జల నాగేష్ మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్‌చార్జ్ రాజశేఖర్ రెడ్డి మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కోలాటం శిక్షణ శిబిరం



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజా నాట్యమండలి గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో అంబర్‌పేట్ నియోజకవర్గం బతుకమ్మ కుంటలో కళాకారులకి కోలాటం శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రజానాట్యమండలి గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ నాయకులు సూర్య ప్రకాష్, తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజానాట్యమండలి కళ కోసం కాదు కళా ప్రజల-ప్రగతి కోసం నినాదంతో పనిచేస్తున్నదన్నారు. ప్రజా సమస్యలపై తన ఆట,పాట,మాట ద్వారా ప్రజల్ని నిత్యం చైతన్యం చేస్తుందని, రాష్ట్రంలో ప్రముఖంగా జానపద కోలాటం ఒకటని, మరుగున పడిపోతున్న జానపద కళారూ పాలని కాపాడుకోవడం కోసం హైదరాబాదు నగరంలో ప్రజల దగ్గరికి జానపద కళారూపాలని చేర్చడానికి ఈ కోలాట శిక్షణ శిబిరాలు ఉపయో గపడతాయన్నారు. బస్తీల్లో కళా కళాకారులు నేర్చుకోవడానికి ఉత్సాహం చూపించిన కళాకారులకు కోలాట శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో ప్రజానాట్యమండలి నగర నాయకులు జనార్ధన్, సాయిప్రియ, ఎస్,మారన్న కార్మిక సంఘాల నాయకులు రాములు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడితోనే ఆరోగ్య సమస్యలు

- మాజీ సీబీఐ జేడీ లక్ష్మీ నారాయణ



నవతెలంగాణ-బంజారాహిల్స్

మానసిక రుగ్మతల వ్యాధులతో బాధపడుతున్న వారికి అత్యుత్తమ స్థాయి చికిత్స అందించేందుకు వీలుగా ఆస్టర్ ప్రైమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్‌ను గురువారం అమీర్‌పేట ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో మాజీ సీబీఐ జేడీలక్ష్మీ నారాయణ, డా.జాన్సే థామస్‌లతోకలిసి ప్రారంభించారు. అనంతరం మానసిక దృఢత్వం, ప్రశాంతత, ప్రస్తుత జీవనశైలిలో ఉండాల్సిన విధానాలు పాటించాల్సిన అంశాలను తయారు చేసిన ప్రత్యేక బ్రోచర్‌ను విష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లినిక్ ద్వారా మానసిక వ్యాధులు, రుగ్మతలతో బాధపడే వారికే కాకుండా న్యూరో సంబంధిత వ్యాధుల కారణంగా ఇబ్బంది పడే వారి ఆరోగ్య సమస్యలకు చికిత్స అందించనున్నట్లు వైద్యులు డా.జాన్సే థామస్ తెలిపారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత జీవన శైలిలో అం దరూ ఎంతో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, ఉద్యోగాలు, చదువులలో నానాటికీ పెరిగిపోతున్న ఒత్తిడి కారణంగా ఎందరో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ ఒత్తిడిని ఎదుర్కోలేక ఆత్మహ త్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరికీ సరైన సమయంలో నిపుణులైన మానసిక వైద్యుల ద్వారా చికిత్స, కౌన్సిలింగ్ అందజేస్తే వాటిని నివారించవచ్చన్నారు. అంతే గాకుండా మద్యం, డ్రగ్స్ లాంటి అలవాట్ల కారణంగా ఎందరో సాధారణ జీవితాన్ని గడపలేని స్థితికి వస్తున్నారని, వారిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆస్టర్ ప్రైమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్‌కు సంబంధించిన వివరాలను వైద్యులు తెలిపారు. ఎన్నో మానసిక రోగాలు, రుగ్మతలకు నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ డాక్టర్ నితిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.శివ అనూప్ యెల్లా, కన్సల్టెంట్ సైక్రియాట్రిస్టు డి-అడిక్షన్ స్పెషలిస్టులతో పాటూ ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి, అమీర్‌పేటకు చెందిన పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

విదేశీ విద్యపై 26న అవగాహన సదస్సు



నవతెలంగాణ-బంజారాహిల్స్

విదేశీ విద్యపై ప్రత్యేక అవగాహన సదస్సు ఈనెల 26న నిర్వహిస్తున్నట్లు గొల్ఫేల్ ట్రీవిదేశీ విద్య కన్సల్టెన్సీ సంస్థ అధినేత శ్రీకరాలపాటి అన్నారు. గురువారం బేగంపేటలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ ప్రతినిధులు పూజ, సిరిలతో కలిసి పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విదేశీ విద్యపై ఉన్న అపోహలను తొలగించడానికి నిపుణులైన ప్రొఫెసర్ల బృందంతో బ్రిటిష్ హైకమిషన్ వారి సహకారంతో ఈ అవగాహన సదస్సును రెండు తెలుగు రాష్ట్ర విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్రిటిష్ హై కమిషన్ గ్రేత్ వైన్ ఓన్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి, భారతీయ క్రికెట్ కెప్టెన్ మితలి రాజ్, జానక పుష్పనాథన్ బ్రిటిష్ ఎడ్యుకేషన్ కౌన్సిలింగ్ సౌత్ ఇండియా డైరెక్టర్, ఆంటోనీ విపిందాస్, విగ్నేష్ కృష్ణన్ సానం ఆరోరా తదితరులు పాల్గొని యునైటెడ్ కింగ్‌డమ్ దేశాలలో ఉన్న సుమారు 50 యూనివర్సిటీలకు చెందిన వారు ఎడ్యుకేషన్ పేర్లో విద్యార్థులకు ఉన్న వివిధ సమస్యలను నివృత్తి చేయడానికి సహకారం అందిస్తారని తెలిపారు. లింకు లేదా ఫోన్ నెంబర్ ద్వారా రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులు లక్కీ డ్రా ద్వారా ఒక్కరికి మాత్రం ఉచితంగా ఫ్లైట్ టికెట్ సదుపాయం కల్పిస్తామని ప్రకటించారు. ఈ క్రింది లింక్ ద్వారా **https://shorturl. at/kmstD** లేదా ఈ 888 6522557 నెం.ను సంప్రదించాలన్నారు.

ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో చంద్రయాన్-3 విజయోత్సవ ర్యాలీ



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఇస్రో ఆధ్వర్యంలో చంద్రయాన్-3 విజయవంతం కావడంతో న్యూ బోయినపల్లిలోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ గురువారం విజయోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు జాతీయ గీతాలు పాడుతూ జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ పురవీధుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంపన ప్రతాప్ మాట్లాడుతూ విద్యార్థులు అంతరిక్ష శాస్త్రవేత్త కావాలనే కలను సాకారం చేసుకోవాలని, డఅత్యాధునికి విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. సైన్స్.పరిశోధన పట్ల అభిరుచి సృజనాత్మ కత పరిశీలన నైపుణ్యాలు లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఓయూ భూమిని పరిరక్షించుకుందాం

- వర్సిటీ అధికారులు తక్షణమే స్పందించాలి
- కబ్జాదారుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి



నవతెలంగాణ-ఓయూ

భూకబ్జాదారుల నుండి ఉస్మానియా భూమిని పరిరక్షించుకోవాలని, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్ మూర్తి అన్నారు. గురువారం ఉస్మానియా యూనివర్సిటీలో కబ్జాకు గురైన భూమిని ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞానపు బండాగారం ఓయూ భూమి వరుసగా కబ్జాలకు గురవుతుందని,ఈ హబ్సిగూడ లోని భూమి యూని వర్సిటీకి చెందిందన్నారు ప్రయివేటు వ్యక్తులు యూనివర్సిటీ భూములను కబ్జాలకు పాల్పడుతున్న యూనివర్సిటీ అధికారులు తక్షణం స్పందించకపోవడనికి కారణమేమిటి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమి కబ్జాకు పాల్పడిన దాని వెనుక పెద్దలు అధికార పార్టీ నేతల హస్తం ఉందని, ఈ మధ్య కాలంలో మాణికేశ్వర్ నగర్ ప్రక్కన ఉన్న ఓయూ భూమిని ఆస్పత్రి పేరు మీద స్థానిక ఎమ్మెల్యే కబ్జా చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. గతంలో కేసీఆర్ కూడా ఓయూకి అంత భూమి అవసరమా అని మాట్లాడినట్లు ఆయన వివరించారు. విద్యార్థుల ఉద్యమంతో ఓయూ భూమి జోలికి రాలేదని గుర్తు చేశారు. భూమిని కబ్జా చేసి కంటైనర్ ఏర్పాటు చేసిన యూనివర్సిటీ అధికారులు భూకబ్జాదారుడు పై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీని వెనుక ఎంత పెద్ద వ్యక్తుల హస్తం ఉందో బట్ట బయలు చేయాలని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ భూమిని ఇంచు భూమిని కూడా కబ్జా కాకుండా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ అధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి రవి నాయక్, సీఐటియు ఓయూ అధ్యక్షులు మహేందర్, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు శ్రీను,పవన్, సాయి కిరణ్, సహాయ కార్యదర్శిక్రిష్ణ,జంగిర్,రాజు, అజయ్ కళ్యాణ్ పాల్గొన్నారు.

ముదిరాజులను విస్మరిస్తే భూస్థాపితం చేస్తాం



- ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో సుమారు 50 లక్షలకు పైగా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి బీఆర్ఎస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది.గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో జేఏసీ కన్వీనర్ లక్ష్మీనారాయణ,జగన్ మోహన్ ముదిరాజులు మాట్లాడుతూ సీఎం నిర్ణయం తీరు విస్మయం కలిగించిందని,ఉద్యమ సమయంలో తన వెంట ఉన్న సామాజిక వర్గం పట్ల ముఖ్య మంత్రి వ్యవహరించిన తీరు ఇదేనా అని ప్రశ్నించారు. ముదిరాజ్ జనాభా అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో తమకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించినప్పుడు అన్ని వర్గాలకు సమన్యాయం చేసినట్టు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, నాగరాజ్ నిశాంత్, వినోద్, ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ సీఎన్ రెడ్డికి వినతి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జీహెచ్ఎంసీలోలో అవుట్ సోర్సింగ్ కార్మికులను, శానిటేషన్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ జీహెచ్ఎంసీ కార్మికులు గురువారం కార్పొరేటర్ సీఎన్.రెడ్డికి వినతి పత్రం అందచేశారు. జీహెచ్ఎంసీలో ఏండ్ల తరబడి అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయటానికి కార్పొరేటర్‌గా తమ వంతుగా సహాయం చేయాలని వారు విజ్ఞప్తి చేసారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. సానుకూలంగా స్పందించి న కార్పొరేటర్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సూపర్‌వైజర్లు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

పెరిక కులస్తులకు సమన్యాయం చేయండి

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో జరిగే అసెంబ్లీ స్థానాలకు బలమైన స్థానాలను ఉన్నచోట పేరికా పురగిరి క్షత్రియ కులస్తులకు అవకాశం ఇవ్వాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దా లింగయ్య సీఎం కేసీఆర్‌ను కోరారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు గటిక విజయ్‌కుమార్,రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ వలిశెట్టి సత్యనారాయణలతో కలిసి మాట్లాడుతూ ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థుల లిస్టును ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేరిక కులస్తులకూ ఒక సీటు కేటాయించకపోవడం బాధాకరమని, తమ కులస్తులు బలంగా ఉన్న స్థానాల్లో పునరాలోచించి అభ్యర్థుల పేర్లను ఖరారు చేయాలని కోరారు.

ఉద్యమం నుండి నేటి వరకు పార్టీ కోసమే పని చేస్తున్న కందుల సంధ్యారాణి, ఉషన్న శిరీషలకు అసెంబ్లీ ఎన్నికల అవకాశం ఇవ్వాలని, ఉమ్మడి నల్గొండ జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా ఉన్న తమ కులస్తులకు అవకాశం ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసో సియేటర్ అధ్యక్షుడు సుంకరి ఆనంద్,రాష్ట్ర ప్రధాన కార్య దర్శి భూసాని శ్రీనివాస్,కోశాధికారి దొంగూరి మనో హర్, ఆర్గనైజ్ కార్యదర్శి కితా విజయ్ కుమార్,ప్రచార కార్యదర్శి బందు శ్రీధర్ బాబు,కందుల సంధ్యారాణి, గాండ్ల రాములు, బాలరాజు, అచ్చా రఘు, వనపర్తి శిరీష లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట సుధీర్ కుమార్ గాంధీ భవన్ దరఖాస్తు సమర్పించారు. నవతెలంగాణ-బేగంపేట

రెండో ఏఎన్ఎంల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ మొండి వైఖరి



- నోటిఫికేషన్ ప్రతుల దహనం : ఏఐటీయూసీ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత తొమ్మిది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా రెండవ ఏఎన్ఎంలు తమ విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని, వారి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ మొండి వైఖరి వీడాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్ చేసింది. రెండవ ఏఎన్ఎంల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం హిమాయత్ నగర్ లోని 'వై' జంక్షన్ వద్ద రాత పరీక్షలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ పత్రులను దహనం చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయుసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికలు, ప్రభుత్వ ఏర్పాటుపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలో ఉన్న ప్రజలు, కార్మికులపై లేదని, ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా అనేక రకాల కార్మికులు తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణ, జీతాల పెంపుకై పోరాటాలు నిర్వహిస్తున్న అవేవీ పట్టనట్టుగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం అన్యాయమన్నారు.అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.ప్రేమ్ పావని మాట్లాడుతూ 5,000 మంది మహిళా ఉద్యోగులు రోడ్డు మీదికి వచ్చి గత 9 రోజులుగా నిన దిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను వినేందుకు, వాటి పరిష్కార మార్గాలను చూపేందుకు ఆలోచించ కుండా ఓట్లు ఎలా అడుగుదామని అనుకుంటుందని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని, మహిళలను గౌరవిస్తున్నామని బతుకమ్మలు ఆడిస్తున్న ఎమ్మెల్సీ కవితక్క మహిళా ఉద్యోగులు రోడ్ల మీద పడి పోరాటాలు చేస్తున్న ఆమె స్పందించకపోవడం అన్యాయమని ఆరోపించారు. ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, హైదరాబాద్ నగర ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, రెండవ ఏఎన్ఎంల యూనియన్ నాయకురాళ్లు జె.నాగమణి, కె.లలిత, పి.ఆండాలు, తిరుపతమ్మ, సునంద, గుణవతి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటా

- కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ టికెట్ కేటాయించాలి
- టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీశ్వరరావు



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటానని కాంగ్రెస్ పార్టీ ముషీ రాబాద్ టికెట్ తనకే కేటాయించాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీశ్వర్‌రావు అన్నారు .తనకు టికెట్ ఇవ్వాలని కోరుతూ గురువారం గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలోనే పుట్టి పెరిగానని, గత 27 సం వత్సరాలుగా రాజకీ యంలో ఉన్నానన్నారు. తనకు టిక్కెట్ ఇస్తే గెలిచి చూపి స్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తేజ గౌడ్, అంజయ్య, రామకృష్ణ, నాగేందర్, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు 30 శాతం సీట్లు కేటాయించాలి



- మత్తయ్య డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు క్రైస్తవ జనాభా ప్రాతిపదికన 30 శాతం సీట్లు కేటాయించాలని క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు జెరూసలెం మత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మత్తయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, బీఎస్పీ తదితర పార్టీలు తమకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని, బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన 115 అసెంబ్లీ సీట్లలో ఒక్కటి కూడా క్రైస్తవులకు కేటాయించకుండా అన్యాయం చేసిందన్నారు. మిగిలిన నాలుగు అసెంబ్లీ స్థానాల్లోనైనా సీట్లు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులకు సీట్లు కేటాయించిన పార్టీలకే తమ మద్దతు ఉంటుందని తెలిపారు.అనంతరం క్రైస్తవ సంక్షేమ సంఘం అధ్యక్షులు పివి.యోహాన్ మాట్లాడుతూ క్రైస్తవులకు రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించకపోతే అన్ని అసెంబ్లీ స్థానాలలో క్రైస్తవ అభ్యర్థులను ఎన్నికల బరిలోకి దించు తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు డానియేల్, జాన్సన్, నాగళ్ళ పోచయ్య యోజేష్, ఇశ్రాయేలు పాల్గొన్నారు.

బీసీ బంధు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10 సేవాలాల్ బంజారా భవన్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ బంధు చెక్కులను గురువారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్‌లు కలిసి అందజేశారు. మంత్రి మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని, రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఈ పథకాలను ముందు అమలు చేసి ఎన్నికల బరిలోకి రావాలని హితవు పలికారు. ఉత్తిత్తి హామీలు అనవసరపు విమర్శలు మానుకోవాలని, లేని పక్షంలో ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్,ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

నీవా భూప ఇన్సూరెన్స్ పేరుతో టోకరా!

నవతెలంగాణ- బంజారాహిల్స్

వివో భూప ఇన్సూరెన్స్ పేరుతో పలువురిని మోసం చేసిన ఘటన మోసబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం విజయపురి కాలనీ చెందిన రాజేష్ కుమార్ శర్మ, సరూర్నగర్ కు చెందిన ముక్తారబిన్ కుమార్, నిజాంపేట్‌కు చెందిన పద్మిని, సికింద్రా బాద్ లాలాపేట సిరిపురి కాలనీకి చెందిన హనుమంతరావులు వివిధ ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో పని చేస్తున్నారు. తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదించిన ఆశతో ముఠాగా ఏర్పడ్డారు. వివిధ వ్యాధులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామంటూ నివా భూప ఇన్సూరెన్స్ పేరుతో పలువురు వద్ద డబ్బులు కట్టించారు. విషయం తెలుసుకున్న నీవా భూప ఇన్సూరెన్స్ సంస్థ వారు విచారణ జరిపించి తమ సంస్థ పేరును వాడుకున్న నిందితులపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమ్మకమే విజయానికి సోపానం

వ్యాపారం రంగంలో అన్నో ఆటుపోట్లు. వాటిని అధిగమించి ప్రయాణం చేయాలంటే ఎన్నో హార్డిల్స్ దాటుకు రావాలి. పెరుగుతున్న ఆధునికత. కొత్త కొత్త దారులు. ప్రపంచమే చిన్నదై గుప్పిట్లోకి వచ్చేసింది. వ్యాపార రంగంలోనూ పెను మార్పులు. ఎల్లలు దాటి ప్రపంచంలో ఏ మారు మూలకైనా ఇ-కామర్స్ చేరుకునే సదుపాయం! అలాంటి అద్భుతమైన టెక్నాలజీని ఉపయోగించి ఆన్‌లైన్ ద్వారా గ్లోబల్ సర్వీసెస్ అందించే సంస్థ 'నిర్యతి'. దాని సహ వ్యవస్థాపకురాలు అమృత తివారి. ఉన్నత విద్యావంతురాలు, వ్యాపార రంగంలో సునిశిత పరిశీలనా దృష్టి, గమ్యం చేరుకోవాలనే లక్ష్యం, పట్టుదలతో ఈ రంగంలో అడుగుపెట్టిన ఆమెతో సంభాషణ...



మీరు వ్యాపార రంగాన్నే ఎంచుకోవటానికి కారణం ఏంటి?

నేను చదివింది బిజినెస్ మేనేజ్మెంట్. ఆ రంగం అంటే నాకు ఎంతో ఇష్టం. నా భర్త దిబ్యెందు గంగూలి (నిర్యతి సీఈఓ, కో ఫౌండర్) కూడా వ్యాపార వేత్త. దాంతో ఆయనతో కలిసి పని చేస్తూ వ్యాపారంలో ఎన్నో మెలుకువలు, అనుభవాలు, పాఠాలు నేర్చుకున్నాను. అ అనుభవాలతోనే ఈ రంగం ఎంచుకున్నాను. కానీ మేము ముందు మొదలు పెట్టిన వ్యాపారంలో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. వ్యాపార రీత్యా కొన్ని ఈ కంపెనీల సమావేశాలకి హాజరు అవుతున్నప్పుడే నేనూ ఏదో ఒకరోజు మా సొంత బ్రాండ్‌తో బిజినెస్ చేయాలని అనుకున్నాను. నాకు ఇంకా గుర్తే ఆ రోజుల్లో లెదర్ వస్తువుల కోసం బెంగుళూర్ నుంచి అంబర్ ప్రయాణం చేయటం. అప్పటి నుండి ఉపయోగకరమైన వస్తువుల మీద, వ్యాపారంలో నిలదొక్కుకునే వాటిమీద దృష్టి సారించాను. ఎప్పుడూ మా ఇంట్లో బిజినెస్‌కి సంబంధించిన సంభాషణలు జరుపుతూనే ఉండేవి. ఈ అన్ని అనుభవాలతో 'నిర్యతి' ప్రారంభించాము. నిర్యాతి అనేది సంస్కృత పదం. నిర్యత్ (ఎగుమతి) నుండి తీసుకుని పెట్టాము.

వ్యాపారం మొదలుపెట్టి ఎంతకాలం అయ్యింది?

మా వారు స్థాపించిన స్టార్టప్ కంపెనీ కష్టాలలో ఉన్నప్పుడు అంటే 2020 చివరలో నేను కూడా ఈ వ్యాపార రంగంలో ప్రవేశించాను. ఐఐయమ్ ఎన్ఎస్ఆర్‌సీఎల్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్‌తో 5 వారాల బూట్‌క్యాంప్ కోసం నా వ్యాపార ఆలోచనను అమలు పరిచే అవకాశం నాకు లభించింది. అ అనుభవంతో నా మొదటి ప్రోటోటైప్‌ను మొదలుపెట్టాను. ఇది పర్యావరణ (ఎకో) ఉత్పత్తుల కోసం ప్రారంభించిన "గ్లోబల్ సప్లయ్ చైన్" ఆన్ లైన్ మార్కెట్. 2021లో నా బిజినెస్‌కు గురించి మరింత లోతుగా తెలుసుకున్నాను. అలా జైపూర్‌లోని బనస్థలి విద్యాపీఠ్‌లో ఇంక్యుబేషన్ కోర్స్ చేసే అవకాశం వచ్చింది. మహిళలకు అత్యంత ప్రసిద్ధి చెందిన విశ్వవిద్యాలయాలలో ఇది ఒకటి. నేను ఆ సమయంలో గుర్గావ్‌లో ఉన్నాను. రెండోసారి కోవిడ్ వేవ్ లాక్ డౌన్‌లు వున్న రోజులవి. ఆ సమయలో నిర్యతి గురించి మరించ ఆలోచించడానికి సమయం దొరికింది. 2022లో ఇ-కామర్స్ చుట్టూ ఎదురయ్యే ఎన్నో సమస్యల నుండి బయట పడటానికి ఇ-కామర్స్ బిజినెస్‌లో పదిహేడేండ్ల అనుభవం వున్న మా వారి సహకారం నాకెంతో ఉపయోగపడింది. ఆ సమయంలో భారతదేశంలో తయారయ్యే అనేక బి2బి బ్రాండ్స్ ఎగుమతి కోసం రెడీగా వున్నాయి. అందువల్ల నేను వాటిపై దృష్టి పెట్టి, గ్లోబల్ మార్కెట్‌లో ప్రవేశించాలనుకున్నాను. తర్వాత ఇద్దరం కలిసి ఈ ప్రయాణం మొదలు పెట్టాం. వి హబ్ వారిని కూడా అనేక మార్లు కలిశాను. వారితో చర్చలు జరిపాను. 2023లో మా ఆలోచనను అమలు పరచటానికి తగిన సమయం వచ్చింది. గ్లోబల్ సప్లయ్ చైన్ 4పిఎల్ మొదలు పెట్టాము. తొలి అడుగులు వేస్తున్నాము. చేరాల్సిన గమ్యం దూరంగానే వుంది.



ఒక బిజినెస్ ఉమెన్‌గా మీరు ఎదుర్కున్న సమస్యలు?

ప్రారంభంలో కొన్ని సమస్యలు ఎదుర్కున్నాను. 2021లో చాలా మంది ఇన్వెస్టర్స్ కో ఫౌండర్‌గా మగవారు ఉంటే



మంచిదన్నారు. ఎలాగో మా వారిని ఒప్పించాను. సమస్య తీరిందనుకుంటే కొంతమంది కుటుంబంలోని వ్యక్తి కో - ఫౌండర్‌గా వుంటే ఇన్వెస్ట్ చేయము అనేవారు. అప్పటికే మాకున్న వనరులన్నీ తెచ్చి బిజినెస్‌లో పెట్టాము. ఏడాది కష్ట పడ్డాకా మాకు రావలసిన రెవెన్యూ వాయిదా పడింది. దానితో మేము పెట్టిన ఇన్వెస్ట్ మెంట్ కూడా తరిగిపోవటం మొదలయింది. మార్కెట్‌కి కొత్తవాళ్ళం కావడంతో కస్టమర్స్ కూడా చాలా తక్కువ ధరకు మా సర్వేసేస్‌ని ఉపయోగించుకో సాగారు. బిజినెస్‌లో వచ్చే సమస్యలు స్త్రీలకైనా పురుషులకైనా ఒకటే అని నమ్ముతాను. ప్రతి ఒక్కరికీ తొలి అడుగు ఒకేలా వుంటుంది. ఎదురయ్యే సమస్యలు ఎలాగైనా దాటుకుంటూ ముందుకు సాగాలి.

ఒక మహిళ వ్యాపార రంగంలో వుంటే చాలా మంది నిరుత్సాహ పరుస్తుంటారు. దీనిపై మీ అభిప్రాయం?

ముందు మనం ఆ పాతకాలపు ఆలోచనల నుండి బయట పడాలి. ప్రపంచం మారి పోయింది. మహిళలకు సపోర్ట్ చేసే వ్యవస్థ వుంది. వారి ఆలోచనా ధోరణిని అభివృద్ధి పరిచే ఎన్నో అవకాశాలు వున్నాయి. బిజినెస్‌లోకి అడుగు పెట్టే వారు ఎంచుకున్న రంగాన్ని బాగా పరిశీలించాలి. టీంగా ఏర్పడాలి, ఆ రంగం లోని నిపుణుల సలహా తీసుకోవాలి. ఎంటర్ ప్రేన్యూర్ షిప్ అనేది పూల పాన్పు కాదు. చాలా కఠినమైనది. ప్రయత్నం చేయాలి. ఈ ప్రయత్నాలలో చాలా సార్లు విఫలం అవుతారు. అవన్నీ అనుభవాలే.

ఒక మహిళగా మహిళా సాధికారతపై మీ అభిప్రాయం?

నేను మహిళా సాధికారతను నమ్ముతాను. చాలా కాలం నుంచి ఆ విషయంపై మాట్లాడుతున్నాను. మహిళలు తమకున్న శక్తి తోనూ, పొజిషన్ని బట్టి సాధికారతను సాధించగలరని నమ్ముతాను. ఒక మహిళా తప్పకుండా అనుకున్నది సాధించగలదు. మా సంస్థలో తొంభై శాతం మహిళలే వున్నారు. నేను వారి జీవితంలో ఒక ప్రభావాన్ని సృష్టిస్తే వారు వారి కుటుంబాలపై ప్రభావాన్ని చూపిస్తారు. అందువల్ల పాజిటివ్ వేవ్స్ సమాజం చుట్టూ వుండి సామాజిక శ్రేయస్సుపై పడి అనుకూల ఫలితాలు వస్తాయి.

బిజినెస్ రంగంలో మీ అనుభవం...?

ఈ అనుభవం ఎన్నో పాఠాలు నేర్పుతుంది. త్యాగాలు చేయవలసి వస్తుంది. ఈ స్థాయికి చేరుకోవటానికి చాలా సంతోషంగా వుంది. కానీ ఇక్కడి వరకు రావటానికి ఎన్నో జీవిత పాఠాలు నేర్చుకున్నాను. వ్యాపారం చేసి అభివృద్ధిలోకి రావాలంటే ఏ ప్రాంతమైనా రాష్ట్రమైనా దేశమైనా సరే ఎంచుకోవాలి. బిజినెస్ ప్రపంచం చాలా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. ఎన్నో కుటుంబాల కలలను తీరుస్తుంది.

మీరు ఎంచుకున్న బిజినెస్‌లో గ్లోబల్ చైన్ 4పీఎల్ గురించి వివరిస్తారా?

మేము 4పీఎల్ గ్లోబల్ చైన్ సప్లయ్ చేస్తాము. తయారీ దారులు ప్రపంచంలో ఏ మారుమూలనైనా తమ ఉత్పత్తులను అమ్ముకోవచ్చు. మా ద్వారా తమ ఉత్పత్తులను వివిధ ప్రదేశాలకి చేరవేసే బిజినెస్ చేసుకోవచ్చు. మార్కెట్‌లో వుండే ఉత్పత్తులను గ్లోబల్ మార్కెట్‌తో బ్రాండ్‌లను ఆక్సెస్ చేస్తాము. మా హెడ్ క్వార్టర్స్ సింగపూరులో వుంది. మా బాక్ ఆఫీస్ ఆపరేషన్ మాత్రం ఇండియాలోనే వుంది. యుయస్ఏ, దుబాయ్‌లో కూడా మా వ్యాపార సంస్థలు ఉన్నాయి. గ్లోబల్‌గా ప్రతి దేశంలోనూ చివరి మైలు రాయి వరకూ మేము మా సేవలను అందిస్తాము. ఎన్నో వ్యాపార ఉత్పత్తులను 25 పైగా గ్లోబల్ ఆన్లైన్ సర్వీసెస్‌ని e-distribution ద్వారా మా సేవలను అందిస్తాము. మేము మా వీఎూ (MinimumViable Market) కంపేనీని టెక్నాలజీ ద్వారా పనిచేస్తున్నాము. చిన్న వ్యాపారస్తులకు చైన్ సాఫ్ట్ వేర్‌ని అందించాలనుకుంటున్నాము. మా గ్లోబల్ ఆన్‌లైన్ మార్కెట్ ప్లేస్ ద్వారా ఉన్నతమైన, ప్రామాణికమైన ఉత్పత్తులను మన భారతదేశం నుంచి 190కిపైగా దేశాలకు రవాణా చేస్తాము. ఉత్పత్తి తయారీ దారులతో కూడా కాంటాక్ట్‌తో ఉండటం ద్వారా భవిష్యత్‌లో భారతీయ మీవీజు తయారీ దారులకు కూడా సహాయం చేస్తాము.

ఉమెన్ ఎంటర్ ప్రేన్యూర్ హబ్ గురించి మీ అభిప్రాయం?

మహిళలకు చక్కటి మద్దతు ఇచ్చే సంస్థ. మా బిజినెస్ మార్కెట్‌లోకి వెళ్ళడానికి కూడా వి హబ్ సహకారం ఎంతో ఉంది. మేము అనుకున్న ఎకోసిస్టంకి చేరుకున్నాము. ఉదాహరణకి వ్యాపార సంస్థలకి చేరుకునే అవకాశం, గ్లోబల్‌గా వున్న ఎన్నో సంస్థలతో కనెక్ట్ అవటం వంటి మొదలైన వాటికి అవకాశం వుంటుంది. ఇలాంటి సంస్థలని చేరుకోవాలంటే ఎంతో సమయం కూడా పడుతుంది.

ఈ రంగంలోకి రావాలనుకునే మహిళలకు మీరిచ్చే సలహా?

ముందుగా మహిళలు తమ మీద నమ్మకం వుంచుకుని, అసాధారణమైన విజయాలు సాధిస్తాము అనే విశ్వాసంతో ముందడుగు వేయాలి. తాము ఎంచుకున్న అంశంపై పరిశోధనలు చేయాలి. మార్కెటింగ్, అమ్మకాల వ్యూహాలు అర్థం చేసుకోవాలి. ఎంచుకున్న వ్యాపారం మార్కెట్‌లో ఫిట్ అవుతుందో లేదో తెలుసుకోండి. విఫలం అయితే మళ్ళీ మళ్ళీ ప్రయత్నించండి. మీ కుటుంబ సభ్యులని ఒప్పించండి. ఇంటివారి మద్దతు తప్పనిసరి. మీ ప్రారంభం ఇంటి నుంచే కావాలి. కానీ ఇందులో ఊహించని రిస్క్ కూడా వుంటుంది. అందుకే ముందుగా బాగా పరిశోధన చేయండి. మొదట్లో లాభ నష్టాలు వుంటాయి. ధనాన్ని కూడా కోల్పోవాల్సి వస్తుంది. అధైర్య పడకుండా లాభాలు కనిపించేవరకు వ్యాపారాన్ని కొనసాగించాలి. తొందర పడకండి. 'సైమన్ సినిక్' అమూల్యమైన వాక్యం 'అంతులేని అలుపెరుగని ఆటగాడిగా అవ్వాలి" అనేది ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. ఆటలో ఓడిపోయినా ఆడుతూనే వుండాలి. అప్పుడే విజయం వరిస్తుంది.

- మణినాథ్ కోపల్లె, 9703044410

పండ్ల రసాలతో ప్రయోజనాలు

పండ్ల రసంలో ఫైబర్ తక్కువగా ఉంటుంది. ప్రాసెసింగ్ సమయంలో, రసాలను పండు నుండి సంగ్రహిస్తారు. దీనితో మిగిలిన పండ్లలోని ఫైబర్ తగ్గిపోతుంది. అయితే కొన్ని పండ్ల రసాలు, శరీరానికి మేలు చేస్తాయి.



అవేంటో తెలుసుకుందాం. క్రాన్బెర్రీ జ్యూస్ మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ల నుండి రక్షించే సామర్థ్యానికి ప్రసిద్ధి చెందింది. పైనాపిల్ రసం తాగేవారు కాంతివంతంగా కనిపించే చర్మాన్ని పొందగలుగుతారు.

- టొమాటో రసంలో విటమిన్ సి వల్ల ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, రోగనిరోధక శక్తి కలిగి వుంటుంది. యాపిల్ జ్యూస్‌లో పొటాషియం ఎలక్ట్రోలైట్‌గా పనిచేయడంతో నరాల సిగ్నలింగ్, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. దానిమ్మ రసంలో విటమిన్ కె రక్తం గడ్డకట్టడానికి, గుండె ఆరోగ్యానికి, ఎముకల అభివృద్ధికి సహాయపడుతుంది.
- నారింజ రసం విటమిన్ సి చర్మ ఆరోగ్యానికి, ఇనుము శోషణకు అవసరమైన యాంటీఆక్సిడెంట్.
- ద్రాక్ష రసంలో కాలేయం ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది.

ఇలా చేస్తే మెరిసిపోతారు

చర్మం అందంగా మెరుస్తూ కనిపించాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అప్పుడే చర్మం చక్కగా మెరుస్తూ అందంగా కనిపిస్తుంది. ఆ జాగ్రత్తలు ఏంటో తెలుసుకోండి.



- ఆరోగ్యంగా ఉండాలనుకుంటే మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. మనం తీసుకునే ఆహారం కూడా మన చర్మాన్ని కాపాడుతుంది. ఎక్కువ షుగర్ తీసుకోవడం వల్ల చర్మ ముడతలు, మొటిమలు వంటి సమస్యలు వస్తాయి. అందుకే వీటి బదులు.. ప్రోటీన్లు, పీచుపదార్ధాలు ఎక్కువగా ఉన్న పండ్లు, కూరగాయలు తీసుకోవడం మంచిది. జంక్ ఫుడ్ తీసుకోవడం ఆరోగ్యానికి , చర్మానికి చాలా మంచిది. కాబట్టి, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోండి.

- మంచి నిద్ర అనేది చర్మాన్ని తాజాగా, హెల్దీగా ఉంచుతుంది. హెల్దీ ఫుడ్‌తో పాటు ఎనిమిది గంటల నిద్ర అనేది చాలా అవసరం. సరిగ్గా నిద్రపోకపోతే కంటి చుట్టూ నల్లని వలయాలు వస్తాయి. అందుకే హ్యాపీగా నిద్రపోవాలి.

భారత్ జోడోయాత్ర-2

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ రెండో విడత భారత్ జోడో యాత్రకు సిద్ధమయ్యారు . అక్టోబర్ 2న గాంధీ జయంతి నాడు రెండో విడత యాత్ర మొదలుకానుంది. గుజరాత్‌లోని పోరుబందర్ నుంచి మేఘాలయా వరకు ఈ యాత్ర కొనసాగనుంది. 2024 జనవరిలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర రెండో విడత యాత్ర ముగియనుంది. అలాగే రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ పాల్గొననున్నారు. 2024లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం రాహుల్‌తో పాటు ప్రియాంక గాంధీ దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. తొలిదశ యాత్రలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు దాదాపు 4 వేల కిలోమీటర్లు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో నడిచారు. గత ఏడాది సెప్టెంబర్ 7న కన్యాకుమారిలో ప్రారంభమైన భారత్ జోడో యాత్ర 3,970 కిలో మీటర్లు 12 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలను కవర్ చేసి 130 రోజులకు పైగా కొనసాగిన తర్వాత జనవరి 30న శ్రీనగర్‌లో ముగిసింది. భారత్ జోడో యాత్ర ముగిసిన రెండు నెలలకే రాహుల్ గాంధీ.. 'మోడీ' ఇంటిపేరు వ్యాఖ్యపై పరువు నష్టం కేసులో దోషిగా తేలడంతో పాటు రెండేండ్ల పాటు జైలు శిక్ష పడింది. దీంతో లోక్ సభ ఎంపీ పదవికి కూడా అనర్హత వేటు పడింది. అయితే గత వారం సుప్రీంకోర్టు ఆయనకు విధించిన శిక్షపై స్టే విధించడంతో తిరిగి లోక్ సభ ఎంపీగా కొనసాగుతున్న విషయం విదితమే.

బ్రిక్స్ కూటమిలో మరో ఆరు దేశాలు

జోహెన్స్ బర్గ్ : బ్రిక్స్ కూటమిలో మరో ఆరు దేశాలు సభ్యులుగా చేరనున్నాయి. బ్రిక్స్ కూటమిలో మరో ఆరు దేశాల కొత్త సభ్యులను చేర్చుకోనున్నట్టు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా గురువారం ప్రకటించారు. " మేం బ్రిక్స్‌లో పూర్తి సభ్యులు కావడానికి అర్జెంటీనా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా , యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లను ఆహ్వానించాలని నిర్ణయించుకున్నాం. 2024 జనవరి నుంచి ఆయా దేశాల సభ్యత్వం అమల్లోకి వస్తుంది " అని రమాఫోసా జోహెన్స్ బర్గ్‌లో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో పేర్కొన్నారు. బ్రిక్స్ 15వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా.. బ్రిక్స్‌ను విస్తరించాలన్న కీలక నిర్ణయం తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. బ్రిక్స్ విస్తరణ సభ్య దేశాల సహకారానికి కొత్త ఉత్సాహాన్నిస్తుందని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తెలిపారు. ఈ విస్తరణ బ్రిక్స్ ఐక్యత , సహకారం సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ప్రస్తుతం బ్రిక్స్ కూటమిలో బ్రెజిల్, రష్యా, చైనా, భారత్, దక్షిణాఫ్రికాలు సభ్యదేశాలుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

జిన్‌పింగ్‌తో మోడీ

బ్రిక్స్ సదస్సులో భారత్-చైనా అధినేతల మధ్య ప్రత్యేక భేటీ ఉంటుందా? అనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నప్పటికీ అలాంటి సమావేశం జరగలేదు. కానీ, వేదికపై నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య సంభాషణ చోటుచేసుకుంది. మోడీ ఏదో చెబుతుండగా.. జిన్‌పింగ్ దాన్ని వింటూ ముందుకు సాగారు. సమావేశం అనంతరం ఇద్దరు నేతలు కరచాలనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

కాంగ్రెస్‌లోకి వెళ్దాం..

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తల రూపంలో సెగ తగులుతున్నది. నాయకులు తమ పని తాము చేసుకుంటూ పోతున్నా...కార్యకర్తలు మాత్రం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో తమ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా మారిందని వారు వాపోతున్నారు. తెలంగాణలో బీజేపీ బలహీనపడుతున్న క్రమంలో వారిలో అంతర్మథనం మొదలైనట్టు కనిపిస్తున్నది. అందుకే బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరుదామని కార్యకర్తలు అంటున్నారు. బీఆర్ఎస్‌ను ఎదుర్కోవడం బీజేపీకి సాధ్యం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో పాత నేతలకు, బీజేపీలో కొత్తగా చేరిన నాయకులకు మధ్య విభేదాలు తీవ్రం గా ఉన్నాయి.ఈ నేపథ్యంలో బీజేపీని వీడి కాంగ్రెస్‌లో పార్టీలో చేరాలని, బీఆర్ఎస్‌ను ఓడించాలని కార్యకర్తలు నేతలపై ఒత్తిడి చేస్తున్నట్టు తెలుస్తోంది.

మోడీ పాలనలో విద్య కాషాయీకరణ

(మొదటిపేజీ తరువాయి)

జరిగిందని తెలిపారు. ఇలాంటి సంస్థలను ఈరోజు కప్పిపుచ్చే వారు రేపు గాంధీ హంతకుడైన గాడ్సేని గొప్ప వ్యక్తిగా చిత్రీకరిస్తారనడంలో సందేహం లేదని విజయన్ ఆందోళన వ్యక్తం చేశారు.

మళ్లీ డీఎస్సీ

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖలో 1,22,386 ఉపాధ్యాయ పోస్టులున్నాయని వివరించారు. అందులో 1,03,343 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని చెప్పారు. 1,947 గెజిటెడ్ హెడ్మాస్టర్ పోస్టులకు, 2,162 పీఎస్‌హెచ్ఎం పోస్టులకు, 5,870 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కలిపి 9,979 పోస్టులకు త్వరలో పదోన్నతులు కల్పిస్తామని అన్నారు. 5,089 ఉపాధ్యాయ పోస్టులను, 1,523 ప్రత్యేక టీచర్ పోస్టులు కలిపి 6,612 ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా నేరుగా నియామకాలను చేపడతామని వివరించారు. 5,089 పోస్టుల్లో 1,739 స్కూల్ అసిస్టెంట్, 2,575 ఎస్జీటీ, 611 భాషా పండితులు, 164 పీఈటీ పోస్టులున్నాయని అన్నారు. ఈ డీఎస్సీకి కలెక్టర్ చైర్మెన్‌గా వ్యవహరిస్తారని, వైస్ చైర్మెన్‌గా అదనపు కలెక్టర్, సభ్యకార్యదర్శిగా డీఈవో, జిల్లా పరిషత్ సీఈవో సభ్యులుగా ఉంటారని చెప్పారు. గతంలో ఉన్నట్టుగానే నియామకాల ప్రక్రియ ఉంటుందన్నారు. విధివిధానాలను రూపొందించి శనివారం నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని అన్నారు. ఉపాధ్యాయ బదిలీలపై హైకోర్టులో తీర్పు అనుకూలంగా వస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. బదిలీలు, పదోన్నతులను చేపడతామని వివరించారు. ఆ ప్రక్రియ తర్వాత ఉపాధ్యాయ ఖాళీలు ఇంకా మిగిలితే ప్రత్యామ్నాయాలను ఆలోచిస్తామని అన్నారు.

విద్యారంగానికి సీఎం పెద్దపీట

విద్యారంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. 2014-15 ఆర్థిక సంవత్సరంలో విద్యకు రూ.9,518 కోట్లు ఖర్చు చేస్తే, 2023-24 బడ్జెట్‌లో రూ.29,611 కోట్లు కేటాయించామని వివరించారు. కేజీ టు పీజీ విద్యలో భాగంగా 1,002 గురుకులాలను ప్రారంభించామన్నారు. అక్కడ నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. గురుకులాలకు 2014-15లో రూ.973.37 కోట్లు ఖర్చు చేస్తే, 2023-24 బడ్జెట్‌లో రూ.4,049.01 కోట్లు కేటాయించామని వివరించారు. రాష్ట్రంలో గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు కలిపి 1,575 జూనియర్ కాలేజీలున్నాయని అన్నారు. పాఠశాల విద్యాశాఖలో మార్పు కోసం మన ఊరు-మనబడి పథకాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 26,065 పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దడంలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు మూడు దశల్లో రూ.7,289.54 కోట్లు ఖర్చు చేయబోతున్నామని అన్నారు. ఈ తొమ్మిదేండ్లలో విద్యారంగానికి రూ.1,87,269 కోట్లు ఖర్చు చేశామన్నారు. 2017లో 8,792 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి టీఆర్టీని నిర్వహించామని చెప్పారు. వచ్చేనెల 15న టెట్ రాతపరీక్ష ఉంటుందన్నారు 27న ఫలితాలను విడుదల చేస్తామని అన్నారు. ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న 3,140 వివిధ పోస్టుల భర్తీ ప్రక్రియ టీఎస్‌పీఎస్సీ ద్వారా కొనసాగుతున్నదని ఆమె చెప్పారు. 3,896 మంది కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించామని వివరించారు. ఇంటర్, డిగ్రీ, వర్సిటీల్లో 742 పోస్టులను గ్రూప్-4 ద్వారా భర్తీ అవుతున్నాయని అన్నారు. 475 కేజీబీవీల్లో 1,264 టీచర్లను కాంట్రాక్టు పద్ధతిలో నియామకాలు చేపట్టామని చెప్పారు. కొత్తగా ఏర్పడిన మండలాలకు సంబంధించి మరో 20 కేజీబీవీలను ఈ ఏడాది నుంచి ప్రారంభించామన్నారు. గురుకులాల్లో 11,715 పోస్టులను భర్తీ చేశామని అన్నారు. ఇప్పుడు 12,150 బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల ప్రక్రియ కొనసాగుతున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్, పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ-2023 పోస్టుల వివరాలు

కేటగిరీ	పోస్టులు
స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ)	1,739
సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ)	2,575
లాంగ్వేజ్ పండితులు (ఎల్పీ)	611
ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ)	164
మొత్తం	5,089
ప్రత్యేక (డిజెబుల్డ్) టీచర్లు	1,523
మొత్తం	6,612

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమ్మె మరింత ఉధృతం

- కాంట్రాక్ట్ ఉద్యోగులెవరూ అప్లికేషన్లు పెట్టుకోవద్దు
- ప్రభుత్వ దిగొచ్చే వరకు ఉద్యమం
- టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమ్మె మరింత ఉధృతం చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ-సీఐటీయూ అనుబంధం) నిర్ణయించింది. గురువారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో 20 జిల్లాల నుంచి వచ్చిన ఏఎన్ఎంలతో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగులెవరూ ఆన్‌లైన్ అప్లికేషన్లు పెట్టుకోవద్దని నిర్ణయించారు. ప్రభుత్వ దిగొచ్చేంత వరకు ఉద్యమం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

అంతకు ముందు 10 రోజులుగా సమ్మె చేస్తున్న ఆయా జిల్లాలకు చెందిన వందలాది మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు ఉదయం 7 గంటల నుంచి హైదరాబాద్‌లోని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నార్సింగి పోలీసులు వారిని చెదరగొట్టేందుకు ప్రయత్నించినప్పటికీ మంత్రికి తమ సమస్యలు విన్నవించుకున్నాకే వెళ్తామని భీష్మించుకు కూర్చోవడంతో పోలీసులు వెనక్కి తగ్గారు. ఆ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఫసియొద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్, రాష్ట్ర కోశాధికారి ఎ.కవిత ఆధ్వర్యంలో 20 మంది సభ్యుల బృందాన్ని మంత్రి వద్దకు తీసుకెళ్లారు.

రెగ్యులర్ సాధ్యం కాదు
-స్పష్టం చేసిన మంత్రి హరీశ్ రావు

రెగ్యులర్ చేయడం సాధ్యం కాదు. పరీక్షా విధానం రద్దు చేయమని మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. దీంతో ఏఎన్ఎంల ప్రతినిధులు మాట్లాడుతూ, 20 ఏండ్ల సర్వీసు పూర్తి చేసిన తాము మళ్లీ పరీక్ష రాయడం సాధ్యం కాదని వేడుకున్నారు. దీంతో మంత్రి మాట్లాడుతూ, సమ్మె, పోరాటం వల్లనే పోస్టుల సంఖ్య పెంచామనీ, వెయిటేజ్ మార్కులు 30కి పెంచామనీ, వయో పరిమితిని 53 ఏండ్లకు సడలించి, తెలుగులో పరీక్ష రాసుకునేందుకు కూడా అవకాశం కల్పించామని తెలిపారు.

ఏఎన్ఎంలు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ మంత్రి సానుకూలంగా స్పందించలేదు. ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ జీతాలు చెల్లిస్తున్నామని లెక్కలు చెప్పారు. అనంతరం ఏఎన్ఎంలు మాట్లాడుతూ, మంత్రి కనికరం చూపకుండా నిరంకుశంగా వ్యవహరించారనీ, 20 ఏండ్లుగా రూ.2 వేల జీతంతో మొదలై తాము జీవితాలనే త్యాగం చేసిన విషయాన్ని మరిచిపోయారని విచారం వ్యక్తం చేశారు.

మంత్రి దురుసు ప్రవర్తన

వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావుకు, ఏఎన్ఎంల సమస్యలపై యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ వివరించేందుకు ప్రయత్నిస్తుంటే అడ్డు తగిలారని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయాలు చేయడానికొచ్చావా? మీరు రాజకీయ ప్రయోజనాల కోసం సమ్మె చేయిస్తున్నారు? బయటకు వెళ్లండి... అని దాదాపు గెంటేసినంత పని చేసి సీఐటీయూ నాయకత్వాన్ని తీవ్రంగా అవమానించారని తెలిపారు. అహంకారపూరితంగా మంత్రి నోరు పారేసుకున్నారంటూ ఆ చర్యలను తీవ్రంగా ఖండించారు.

ఉద్యోగుల ప్రయోజనాలే తప్ప వ్యక్తిగత ప్రయోజనాలు లేవనీ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, సమ్మెను పరిష్కరించాలనీ, అందరి ముందు మంత్రి అవమానించినా ఉద్యోగుల ప్రయోజనాల కోసమే భరిస్తున్నామని భూపాల్ మంత్రికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్ (ఆదిలాబాద్), జె.కుమారస్వామి, కిరణ్మయి, లక్ష్మీభాయి, అమ్మాజీ (హైదరాబాద్), సావిత్రి, విజయలక్ష్మి, నిర్మల్ సరస్వతి (ఆదిలాబాద్, గంగా జమున, పుష్ప (నిజామాబాద్), నర్మద (వరంగల్), క్రిష్ణవేణి, సుగుణ, జ్యోతి, (నాగర్ కర్నూల్), అక్తర్ బేగం (మంచిర్యాల), కె.విజయలక్ష్మి (కొత్తగూడెం), రాజి (హనుమకొండ), వై.జమునా రాణి (ములుగు), నేహా (మహబూబ్ నగర్), చంద్రకళ (వనపర్తి), ఎం.రమాదేవి (కరీంనగర్), ప్రభావతి, జ్యోతి (వరంగల్), పుష్పలత (యాదాద్రి), వెంకటమ్మ (వికారాబాద్), సీఐటీయూ నాయకులు లింగాల చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

పట్నం మహేందర్ రెడ్డి అనే నేను..

(మొదటిపేజీ తరువాయి)

చేయించారు. ఈ కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. అనంతరం గవర్నర్ ఇచ్చిన తేనీటి విందు కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. గవర్నర్‌తో కలిసి తన మంత్రి మండలి సభ్యులందరితో గ్రూపు ఫోటో సెషన్‌లో ఆయన పాల్గొన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మహేందర్‌రెడ్డికి సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మెన్లు, తదితర ప్రజాప్రతినిధులు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. మహేందర్‌రెడ్డి భూగర్భ గనులు, సమాచార శాఖను సీఎం కేసీఆర్ కేటాయించారు. పదేండ్ల కాలంలో మొదటి సమాచార శాఖ మంత్రి ఆయనే కావడం గమనార్హం.

గాంధీభవన్‌లో జాతర

(మొదటిపేజీ తరువాయి)

రాను అని చెప్పిన ఆయన...కంటోన్మెంట్ నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు.

కమ్మ సామాజికవర్గానికి ప్రాధాన్యత ఇవ్వండి
ఠాక్రేకు కమ్మ రాజకీయ ఐక్యవేదిక వినతి

వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు కమ్మ సామాజికవర్గానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కమ్మ రాజకీయ ఐక్యవేదిక కోరింది. ఈమేరకు గురువారం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, పరిశీలకులు దీపదాస్ మున్షీకి వినతిపత్రం సమర్పించారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నేత కొత్త జైపాల్‌రెడ్డి

బీఆర్ఎస్ నేత, మైత్రి గ్రూప్ చైర్మెన్ కొత్త జైపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఆయకు రేవంత్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గద్వాల ఎమ్మెల్యే ఎన్నిక రద్దు

(మొదటిపేజీ తరువాయి)

దాఖలు చేశారని తేల్చింది. ఈ మేరకు డీకే అరుణ దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్‌ను అనుమతిస్తూ తీర్పు వెలువరించింది. ఈ మేరకు జస్టిస్ వినోద్‌కుమార్ తీర్పు వెలువరించారు.తప్పుడు అఫిడవిట్ సమర్పించిన బీఆర్ఎస్ అభ్యర్థి కృష్ణమోహన్‌రెడ్డికి రూ.2.5 లక్షల జరిమానాను విధించారు. కోర్టు ఖర్చుల నిమిత్తం పిటిషనర్ డీకే అరుణకు రూ.50 వేలు చెల్లించాలని ఆదేశించారు.2018 డిసెంబర్ 7న తెలంగాణ శాసనసభకు ఎన్నికలు జరిగాయి. అప్పటి టీఆర్ఎస్ (బీఆర్ఎస్‌గామారింది) అభ్యర్థిగా కృష్ణమోహన్‌రెడ్డి పోటీ చేసినప్పుడు 1,00,415 ఓట్లు వచ్చాయి. సమీప బీజేపీ అభ్యర్థిని డీకే అరుణకు 72,155 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్‌కు 28,260 ఓట్ల ఆధిక్యత లభించింది. ఈ ఎన్నికల సమయంలో కృష్ణమోహన్‌రెడ్డి తప్పుడు అఫిడవి ట్లను సమర్పించారంటూ 2019లో డీకే అరుణ హైకోర్టులో ఎలక్షన్ పిటిషన్ దాఖలు చేశారు. తీర్పు తర్వాత కృష్ణమోహన్‌రెడ్డి తరపున వాదనలు వినిపించేందుకు ఆగస్టు 18న న్యాయవాది మనోహర్ వచ్చారని, మధ్యంతర పిటిషన్ కూడా దాఖలు చేశారని హైకోర్టు రిజిస్ట్రీ న్యాయమూర్తి దృష్టికి తెచ్చింది. డీకే అరుణ దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్‌లో జూన్ 22నే జడ్జిమెంట్‌ను రిజర్వు చేశామని, ఇప్పుడు మధ్యంతర పిటిషన్‌ను అనుమతించే ప్రసక్తిలేదని తేల్చి చెప్పింది.

పలువురు ఎమ్మెల్యేల ఎన్నికలపై పిటిషన్లు

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరికిషోర్, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, దేవరకొండ ఎమ్మెల్యే ఆర్ రవీంద్రకుమార్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డియాదగిరిరెడ్డి, పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి, వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యే నరేందర్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, పటాన్ చెరువు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఎన్నికలను సవాల్ చేసిన ఎలక్షన్ పిటిషన్లు హైకోర్టులో ఉన్నాయి. ఇటీవల వనమా ఎన్నిక చెల్లదన్న తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే.



ఇక చలో మైదాన్

- శాట్స్ క్రీడా యువ సమ్మేళనాలు
- 33 జిల్లా కేంద్రాల్లో క్రీడా చైతన్య కార్యక్రమాలు
- జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహణ

నవతెలంగాణ-హైదరాబాద్

సీఎం కప్ విజయోత్సాహంలో సమగ్ర కెసిఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టిన రాష్ట్ర క్రీడా ప్రాధికారం సంస్థ (శాట్స్).. మరో భారీ కార్యక్రమానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. జాతీయ క్రీడా దినోత్సవం (ఆగస్టు 29) సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 'చలో మైదాన్' కార్యక్రమం నిర్వహించనుంది. తెలంగాణ యువతరంలో క్రీడల పట్ల అవగాహన, క్రీడా రంగాన్ని ప్రొఫెషనల్ కెరీర్‌గా ఎంచుకునేందుకు ప్రేరణ కల్పించటమే ప్రధాన లక్ష్యంగా చలో మైదాన్‌ను రూపకల్పన చేశారు. ఆగస్టు 29న 33 జిల్లా కేంద్రాల్లో చలో మైదాన్ పేరిటి క్రీడా యువ సమ్మేళనాలు నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లో జరిగే ప్రధాన కార్యక్రమానికి క్రీడాశాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరు కానుండగా.. జిల్లా కేంద్రాల్లో మంత్రులు పాల్గొంటారు.

ఆటలతో ఆరోగ్యం :

ఆటలతో ఆరోగ్యం, ఆనందం, అభివృద్ధి నినాదంతో చలో మైదాన్‌కు వెళ్లనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 18 వేల క్రీడా ప్రాంగణాలు, 75 నియోజకవర్గ స్టేడియాలు సహా 33 జిల్లా కేంద్రాల్లో క్రీడా మైదానాల్లో యువ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తున్నారు. 15-36 ఏండ్ల వయసు కలిగిన యువతను లక్ష్యంగా అవగాహన శిబిరాలు చేపట్టనున్నారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ప్రొఫెషనల్, ఒకేషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు స్పోర్ట్స్‌ను ప్రొఫెషనల్ కెరీర్‌గా ఎంచుకునేందుకు ప్రేరణ ఇచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలతో కలిసి అవగాహన కల్పించనున్నారు.

విజేతల గాథలతో.. :

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసే క్రీడా యువ సమ్మేళనాల్లో యువ కళాకారులతో క్రీడా సంబంధిత సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది పాలనలో క్రీడా రంగం సాధించిన విజయాలు, ప్రభుత్వం అందించిన ప్రోత్సాహకాలు సహా మన రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత విజయాలు సాధించిన క్రీడాకారుల విజయ గాథలను డాక్యుమెంటరీల రూపంలో ప్రదర్శించనున్నారు. ఇందుకోసం శాట్స్ యంత్రాంగం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్టు తెలుస్తుంది.

పండుగలా క్రీడా దినోత్సవం!

డివైఎస్‌ఓల సమీక్ష సమావేశంలో శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్



హైదరాబాద్ : హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఈ నెల 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో డివైఎస్‌ఓ (జిల్లా యువజన క్రీడాధికారులు)ల సమీక్ష సమావేశంలో శాట్స్ చైర్మెన్, క్రీడాశాఖ కార్యదర్శి శైలజ రామయ్యర్, డైరెక్టర్ లక్ష్మి సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 'క్రీడా రంగంలోకి నవ తరాన్ని నడిపించే బాధ్యత స్పోర్ట్స్ అథారిటీ అధికారులపై ఎంతో ఉంది. యువతను క్రీడా మైదానాలకు ఆకర్షితులు చేసేందుకు 29న చలో మైదాన్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలి' అని శాట్స్ చైర్మెన్ తెలిపారు.

భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ)పై వేటు పడింది. సకాలంలో ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఎన్నికలు నిర్వహించటంలో విఫలం కావటంతో.. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యుడబ్ల్యూడబ్ల్యూ) కఠిన చర్యలు తీసుకుంది. 45 రోజుల గడువులోగా అడ్ హాక్ కమిటీ ఎన్నికలు నిర్వహించలేకపోయింది. సస్పెన్షన్‌తో రానున్న ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో భారత అథ్లెట్లు 'తటస్థ రెజ్లర్లు'గా పోటీపడాల్సిన దుస్థితి ఏర్పడింది.

డబ్ల్యూఎఫ్ఐపై వేటు

- సకాలంలో ఎన్నికల నిర్వహణలో విఫలం
- సస్పెన్షన్ విధించిన యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ

ఊహించనదే జరిగింది. భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) వివాదం ముదిరి పాకాన పడింది. మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపీ, డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడటాన్ని రెజ్లింగ్ సమాజం వెలుగులోకి తీసుకురావటంతో మొదలైన వివాదం.. ఎనిమిది నెలలుగా కొనసాగుతూనే ఉంది. పలుమార్లు వాయిదా పడుతూ వస్తున్న డబ్ల్యూఎఫ్ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నికలపై.. ప్రపంచ రెజ్లింగ్ సంఘం (యుడబ్ల్యూడబ్ల్యూ) 45 రోజుల గడువు ఇచ్చింది. కానీ ఎన్నికల ప్రక్రియపై వరుసగా న్యాయస్థానాలు నిలుపుదల ఆదేశాలు జారీ చేయటంతో.. నిర్దేశిత గడువులోగా ఎన్నికలు జరుగలేదు. ఈ పరిణామంతో యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ కఠిన చర్యలు తీసుకుంది. భారత రెజ్లింగ్ సమాఖ్యపై సస్పెన్షన్ విధిస్తూ భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ), భారత క్రీడామంత్రిత్వ శాఖ, భారత రెజ్లింగ్ సమాఖ్యలకు లేఖలు పంపించింది!.

తటస్థ అథ్లెట్లుగానే : యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ సస్పెన్షన్ నిర్ణయం భారత రెజ్లింగ్ క్రీడాకారులపై ప్రతికూల ప్రభావం చూపనుంది. ప్రపంచ క్రీడా వేదికలపై క్రీడాకారులకు అత్యున్నత స్ఫూర్తి జాతీయ జెండాతోనే. కానీ భారత రెజ్లింగ్ సమాఖ్యపై వేటు పడటంతో.. మన రెజ్లర్లు మువ్వన్నెల జెండాతో పోటీ పడలేరు. ఈవెంట్‌లో భారత క్రీడాకారులుగా పోటీపడలేరు. పతకం సాధించినా భారత జాతీయ జెండాను మెడల్ పోడియంపై ఎగురవేయరు. పసిడి నెగ్గినా.. భారత జాతీయ గేయం మెడల్ పోడియంపై వినిపించదు. ఇటీవల ముగిసిన ప్రపంచ అండర్-20 రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత మహిళల జట్టు ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. రెజ్లింగ్ చరిత్రలోనే భారత జట్టు ఇలా టీమ్ టైటిల్ నెగ్గటం ఇదే తొలిసారి. కానీ తటస్థ రెజ్లర్లుగా ఎన్ని విజయాలు సాధించినా.. అవి భారత ఖాతాలో చేర్చరు. ఈ పరిణామం కచ్చితంగా భారత రెజ్లర్లపై ప్రతికూల ప్రభావం చూపనుంది. అయితే, రానున్న 2023 ఆసియా క్రీడల్లో భారత రెజ్లర్లు జాతీయ జెండాతోనే పోటీపడనున్నారు. ఈ క్రీడలకు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అథ్లెట్ల జాబితాను పంపిస్తుంది. కానీ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌కు భారత రెజ్లింగ్ సమాఖ్య జాబితాను పంపించాల్సి ఉంటుంది. భారత రెజ్లింగ్ సమాఖ్యపై వేటు పడటంతో.. ప్రపంచ చాంపియన్‌షిప్స్‌కు అర్హత సాధించిన మల్లయోధులను యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ నేరుగా పోటీలకు తీసుకుంటుంది.

వరుస అడ్డంకులు! : భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలను జులై 11న నిర్వహించేందుకు రిటర్నింగ్ ఆఫీసర్ తొలుత నిర్ణయించారు. కానీ అస్సాం రెజ్లింగ్ సంఘం తమకు ఓటు హక్కు కల్పించాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీంతో జూన్ 25న ఎన్నికలపై స్టే విధిస్తూ గువహటి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 28కి వాయిదా వేసింది. దీంతో తొలిసారి డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికలు నిలిచిపోయాయి. గువహటి హైకోర్టు నిలుపుదల ఆదేశాలను ఆంధ్ర రెజ్లింగ్ సంఘం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీంతో జులై 18న గువహటి హైకోర్టు ఆదేశాలను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయగా ఎన్నికలకు లైన్ క్లియర్ అయ్యింది. మళ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభించిన రిటర్నింగ్ ఆఫీసర్ ఆగస్టు 12న ఎలక్షన్స్‌కు నిర్ణయించారు. కానీ దీపిందర్ సింగ్ హుడా సారథ్యంలోని హర్యానా రెజ్లింగ్ సంఘం (హెచ్‌డబ్ల్యూఏ) దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హర్యానా, పంజాబ్ హైకోర్టు.. డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికలపై స్టే విధిస్తూ ఆగస్టు 11 ఆదేశించింది. దీంతో ఒక్క రోజు ముందు ఎన్నికలు మరోసారి నిలిచిపోయాయి. హర్యానా రెజ్లింగ్ సంఘానికి కాకుండా.. హర్యానా అమేచర్ రెజ్లింగ్ సంఘానికి ఓటు హక్కు కల్పించడాన్ని దీపిందర్ సింగ్ హుడా సవాల్ చేశారు. ఇక ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్ నేడు (శుక్రవారం) బెంచ్‌కు ముందుకు రానుంది.

ముందే హెచ్చరించినా.. : సకాలంలో ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితుల్లో సస్పెన్షన్ వేటు వేస్తామని యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ముందే హెచ్చరించింది. బ్రిజ్‌భూషణ్ సింగ్ లైంగిక వేధింపుల కేసు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకున్న యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్.. ఈ ఏడాది భారత్‌లో జరగాల్సిన ఆసియా జూనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్ వేదికను మార్పు చేసింది. మహిళా అథ్లెట్లకు న్యాయం చేయాలని కోరుతూనే.. ఎన్నికల నిర్వహణకు 45 రోజుల గడువు ఇచ్చింది. రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు, రోజువారీ వ్యవహారాల పర్యవేక్షణకు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అడ్‌హాక్ కమిటీని నియమించింది. అడ్‌హాక్ కమిటీ చీఫ్ భూపేందర్ సింగ్ బజ్వా ఏకపక్ష నిర్ణయాలతో సస్పెన్షన్ వరకు తీసుకొచ్చారని కమిటీలోని ఇతర సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇక నేడు,రేపు పాటియాలలో జరగాల్సిన ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్ సెలక్షన్ ట్రయల్స్ షెడ్యూల్ ప్రకారం సాగుతాయని అడ్‌హాక్ కమిటీ వెల్లడించింది.

టై 'హార్ట్' బ్రేక్

- టైబ్రేక్‌లో ఓడిన ప్రజ్ఞానంద
- విజేతగా మాగ్నస్ కార్ల్‌సన్

ఫిడే చెస్ ప్రపంచకప్



బాకు (అజర్‌బైజాన్) : టైబ్రేక్‌లో హార్ట్ బ్రేక్ అయ్యింది. 18 ఏండ్ల కుర్రాడు, అత్యంత పిన్న వయసులోనే చెస్ ప్రపంచకప్ టైటిల్ పోరులో చేరిన చెన్నై చిన్నోడు.. ఆఖరు అడుగులో తడబడ్డాడు. ఫిడే చెస్ ప్రపంచకప్ ఫైనల్లో ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే) చేతిలో రమేశ్‌బాబు ప్రజ్ఞానంద పరాజయం పాలయ్యాడు. 1.5-2.5తో మాగ్నస్ కార్ల్‌సన్‌పై పైచేయి సాధించటంతో విఫలమయ్యాడు. టైబ్రేక్‌లో తొలి గేమ్‌లోనే విజయం సాధించిన మాగ్నస్ కార్ల్‌సన్.. అంచనాలను తారుమారు చేస్తూ కెరీర్ తొలి ప్రపంచకప్ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. తొలి ప్రయత్నంలోనే అద్వితీయ విజయంపై కన్నేసిన రమేశ్‌బాబు ప్రజ్ఞానంద.. రన్నరప్‌తో సరిపెట్టుకున్నాడు. నగదు బహుమతిగా రూ.66 లక్షలు సొంతం చేసుకున్నాడు. చెస్ ప్రపంచకప్ రన్నరప్‌గా ప్రజ్ఞానంద.. వచ్చే ఏడాది జరుగనున్న క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు అర్హత సాధించాడు. క్యాండిడేట్స్ టోర్నీ విజేత.. చైనా గ్రాండ్ మాస్టర్ డింగ్ లిరెన్‌తో ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్ కోసం పోటీపడాల్సి ఉంటుంది.

మూడు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన చెస్ ప్రపంచకప్ ఫైనల్లో ప్రజ్ఞానంద.. రన్నరప్‌గా నిలిచాడు. తొలి రెండు గేమ్‌లు డ్రా కావటంతో విజేతను తేల్చేందుకు గురువారం టైబ్రేక్ నిర్వహించారు. టైబ్రేక్‌లో భాగంగా తొలి గేమ్‌లో తెల్ల పావులతో ఆడిన ప్రజ్ఞానంద ఆరంభంలో మంచి పొజిషన్‌లో నిలిచాడు. చదరంగం బోర్డుపైనా, టైమ్ పరంగా మనోడిదే పైచేయి కనిపించింది. కానీ చివర్లో కార్ల్‌సన్ అనూహ్య ఎత్తు వేశాడు. గుర్రాలను కదిపి ప్రజ్ఞానందకు సవాల్ విసిరాడు. పది సెకండ్ల సమయం ఉండగా ప్రజ్ఞానంద తప్పుకోవటంతో నార్వే స్టార్‌కు గెలుపు దక్కింది. ఇక రెండో గేమ్‌లో నల్ల పావులతో ఆడిన ప్రజ్ఞానంద గెలుపు కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. రెండో గేమ్‌లో తెల్ల పావులతో ఆడిన కార్ల్‌సన్.. డ్రాతో చిద్విలాసం చేశాడు. వరల్డ్ నం.2 హికరు నకమురు, వరల్డ్ నం.3 ఫాబియానలపై విజయంతో చెస్ ప్రపంచకప్ ఫైనల్లోకి చేరిన 18 ఏండ్ల ప్రజ్ఞానంద.. రన్నరప్‌గా వేటను ముగించాడు. చెస్ ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచిన రమేశ్ బాబు ప్రజ్ఞానందనకు సోషల్ మీడియా వేదికగా అన్ని వర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి.

క్వార్టర్స్‌లో సాత్విక్ జోడీ

- గాయత్రి జంట ఇంటిబాట
- ప్రపంచ చాంపియన్‌షిప్స్



కోపెన్‌హాగన్ : ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించారు. రెండో సీడ్ సాత్విక్, చిరాగ్‌లు పురుషుల డబుల్స్ ప్రీ క్వార్టర్స్‌లో ఇండోనేషియా షట్లర్లపై మూడు గేముల్లో గెలుపొందారు. 61 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో 21-15, 19-21, 21-9తో మనోళ్లు అదరగొట్టే విజయం సాధించారు. నేడు జరిగే క్వార్టర్‌ఫైనల్లో 11వ సీడ్ డెన్మార్క్ జోడీ కిమ్, ఆండర్స్‌తో సాత్విక్, చిరాగ్ ఢీకొట్టనున్నారు. మహిళల డబుల్స్‌లో గాయత్రి, ట్రెసా జాలి జంట పోరాటం ముగిసింది. 15వ సీడ్ గాయత్రి, ట్రెసాలు 14-21, 9-21తో టాప్ సీడ్ చెన్, జియ జోడీ చేతిలో వరుస గేముల్లోనే ఓటమిపాలైంది.

రూ.లక్ష ఆర్థిక సాయం ఎక్కడ?

- వృత్తిదారులకు ఇచ్చిన ప్రభుత్వ వాగ్దానాలు అమలు చేయాలి : చెరుపల్లి సీతారాములు డిమాండ్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రూ.లక్ష ఆర్థిక చేయూత అమలు ఎక్కడ ఉందని చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర సీనియర్ నాయకులు చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. ఈ పథకం కోసం 5.20 లక్షల మంది దరఖాస్తు చేసుకుని, రెండు నెలలు పూర్తయ్యిందనీ, ఇప్పటికీ ఎలాంటి ఆర్థిక సహాయాన్ని అందించలేదని తెలిపారు. గురువారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు అధ్యక్షులు గుమ్మడిరాజు నరేష్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. దీనికి చెరుపల్లి సీతారాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఆర్థిక సహకారం అందించాలనీ, దానికి భిన్నంగా అధికార పార్టీ అనుచరులకే ఆర్థిక సాయం చేసే విధానాన్ని విడనాడాలని హితవు పలికారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వృత్తిదారులను ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. రెండో విడత గొర్రెల పంపిణీ వెంటనే చేపట్టాలనీ, చేనేత, గీత, మత్స్యకారులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో సేవావృత్తిదారులైన రజకులు, నాయి బ్రాహ్మణులపై జరుగుతున్న సామాజిక దాడులను అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంబీసీ పేరుతో ఏర్పాటు చేసిన సంచారజాతుల కార్పొరేషన్‌కి నిధులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందనీ, దానితోపాటు 11 ఫెడరేషన్‌లకు పాలక మండళ్లులేకుండా చేసి, 9 ఏండ్లుగా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. కార్యక్రమంలో తెలంగాణ రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, ఉపాధ్యక్షులు చిటికెన ముసలయ్య, సీ మల్లేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎదునూరి మదర్, పాయిరల రాములు, కంచర్ల కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మాఫియా సర్కార్

- దించేద్దాం .... మోసపోయిన వారంతా కలిసి రండి
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే : ప్రొఫెసర్ కోదండరాం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ మాఫియా తరహా పాలన కొనసాగిస్తున్నదని తెలంగాణ జన సమితి (టీజేఎస్) అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. గురువారం హైదరాబాద్ నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన రాష్ట్ర కమిటీ నిర్ణయాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ చేత మోసపోయిన వారంతా కలిసి కట్టుగా వస్తే ఒకే జట్టుగా ఆ సర్కారును గద్దె దించుదామని సూచించారు. ఆ దిశగా రాజకీయ పార్టీల మధ్య చర్చలు మరింత వేగవంతం కావాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ అభ్యర్థుల ముందస్తు ప్రకటన అంతర్గత వైరుధ్యాలు, సమస్యలను పరిష్కరించుకోవడానికేననీ, సీఎం కేసీఆర్ ఓటమి భయంతోనే రెండు చోట్ల పోటీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్‌పై ఒక్కొక్కరిగా అందరి భ్రమలు తొలగిపోయాయనీ, ఇది మంచి పరిణామమని అభివర్ణించారు. కేసీఆర్ ద్రోహానికి గురైన వారంతా ఒక దరికి రావాల్సిన సమయం ఆసన్నమైందని అభిప్రాయపడ్డారు.

కేసీఆర్ మోసం, ద్రోహం ప్రజలకర్థమై ఏకమయ్యారనీ, ఇక రాజకీయ పార్టీలే మిగిలాయని తెలిపారు. ప్రజల పక్షాన కేసీఆర్ దిగిపోయి ప్రత్యామ్నాయ ప్రజాస్వామ్య పాలన కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటేననీ, బీజేపీతో పోరాడుతూ బీఆర్ఎస్‌తో సఖ్యత కుదరని పని అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కొత్త ట్రిపుల్ ఆర్ నిర్మాణం అవసరం లేదనీ, కేవలం తన బినామీల భూముల ధరలు పెంచుకునేందుకే కేసీఆర్ సర్కార్ ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ శివారుల్లో భూములను అమ్ముతున్నారనీ, దళితుల అసైన్డ్ భూములను ప్రభుత్వ భూములుగా చూపెట్టి అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 30న బీఆర్ఎస్ సర్కార్ పాలనపై ఛార్జీషీట్ విడుదల చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 6 నుంచి 9 వరకు బాసర నుంచి ధర్మపురి వరకు తెలంగాణ బచావో యాత్ర నిర్వహిస్తామనీ, సెప్టెంబర్ 15లోపు నియోజకవర్గాల స్థాయిలో పార్టీ కార్యకర్తల సమావేశాలు పూర్తి చేస్తామని తెలిపారు.

నేడు సచివాలయంలో ప్రార్థనా మందిరాల ప్రారంభోత్సవం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సచివాలయం ప్రాంగణంలో శుక్రవారం మసీదు, చర్చి, ఆలయం ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం పరిశీలించారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, కోరుకంటి చందర్, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కమిషన్ ఎండి కాంతి వేస్లి, మైనార్టీ కమిషన్ వైస్ చైర్మెన్ శంకర్ లూక్, తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మెన్ రాజీవ్ సాగర్, పలువురు క్రిస్టియన్ మైనారిటీ నేతలున్నారు.

రోగుల రద్దీకి తగ్గట్టు వైద్య సిబ్బంది

పీహెచ్‌సీల్లో సిబ్బంది హేతుబద్ధీకరణ

- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బందిని హేతుబద్ధీకరించనున్నారు. ఇందుకోసం గతంలో వేసిన కమిటీ చేసిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ వైద్యారోగ్యశాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకుల పరిధిలో హేతుబద్ధీకరణ ప్రక్రియకు పచ్చజెండా ఊపింది. రోగుల రద్దీకి తగ్గట్టు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసుకునేలా మార్గదర్శకాలను విడుదల చేశారు.

కోటికి పైగా జనాభా ఉన్న హైదరాబాద్‌లో ఇప్పటి వరకు ఒక్క డీఎంహెచ్‌ఓ మాత్రమే ఉన్నారు. కొత్తగా జీహెచ్‌ఎంసీ జోన్ల వారీగా చార్మినార్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, ఖైరతాబాద్, సికింద్రాబాద్‌లకు ఐదు డీఎంహెచ్‌ఓ పోస్టులకు మంజూరునిచ్చింది.

వీటితో కలుపుకుని రాష్ట్రంలో 38 మంది డీఎంహెచ్‌ఓలు సేవలందించనున్నారు. రాష్ట్రంలో 636 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారి, పర్యవేక్షక సిబ్బంది పోస్టులు ఏకరీతిగా లేవనీ, వాటిని పునర్ వ్యవస్థీకరించాలని నిర్ణయించారు. 40 కొత్త మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేసింది.

ఇప్పటికే 30 మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆస్పత్రులుగా అప్‌గ్రేడ్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆ మండలాల్లో ఔట్‌రీచ్ కార్యకలాపాలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లచే నిర్వహిస్తున్నారు. సీహెచ్‌సీలను తెలంగాణ వైద్య విధాన పరిషత్‌కు బదిలీ చేయడంతో ఔట్ రీచ్ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు పీహెచ్‌సీల అవసరం ఏర్పడింది. దీంతో ఆ 30 మండలాల్లో పీహెచ్‌సీల ఏర్పాటుకు అనుమతించింది.

రాష్ట్రంలోని 235 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ)లను బలోపేతం చేయడానికి తగిన సిబ్బందిని నియమించాలని నిర్ణయించారు. డెంటల్ అసిస్టెంట్ సర్జన్ల సేవలను తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల పరిధిలోకి తెచ్చారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ఉన్న ప్రభుత్వ టీబీ ఆస్పత్రిని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోకి మార్చారు. దీంతో 1,712 పోస్టులు సూపర్ న్యూమరీ పోస్టులుగా మారాయి. మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మహిళ) కేడర్ ఈ హేతుబద్ధీకరణలో కవర్ చేయలేదు. దీంతో పీహెచ్‌సీలు, ఇతర సంస్థల్లో మంజూరు చేయబడిన ఎంపీహెచ్ఏ (ఎఫ్) పోస్టుల స్థానం మారదు. ఈ హేతుబద్ధీకరణ ప్రక్రియలో రోగుల రద్దీకి అనుగుణంగా, అవసరాల మేరకు సిబ్బందిని స్థానచలనం చేయడానికి ప్రభుత్వం వీలు కల్పించింది. ఈ ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయనున్నట్టు స్పష్టం చేసింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఘనంగా వీఐటీ 38వ వార్షిక స్నాతకోత్సవం



చెన్నయ్ / విజయవాడ : వెల్లూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజీ (వీఐటీ) ఇటీవల తన 38వ వార్షిక స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్టు తెలిపింది. దీనికి కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి వికె సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగం చేశారని పేర్కొంది. విఐటి వ్యవస్థాపక ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ కాన్వకేషన్‌కు అధ్యక్షత వహించారని తెలిపింది. ఈ సందర్భంగా వికె సింగ్ మాట్లాడుతూ.. "విజయానికి షార్ట్‌కట్ లేదు. మీరు ఎంతో నిబద్ధతతో, పరిజ్ఞానంతో కష్టపడి పని చేయడం ద్వారానే మీ విజయం ఆధారపడి ఉంటుంది." అన్నారు. అన్ని సమస్యలకు ఒకే పరిష్కారానికి కట్టుబడి ఉండకుండా ఆచరణాత్మక మార్గంలో పరిష్కారాలను వెతకాలని పట్టభద్రులకు ఆయన సూచించారు. అభివద్ధి, మౌలిక సదుపాయాలపై కేంద్రం దృష్టి సారించడంతో విదేశీ సంస్థలు ఇక్కడ పెట్టుబడులకు ముందుకు వస్తున్నాయన్నారు.

వీఐటీ-ఏపీపైనే కంపెనీల చూపు : విశ్వనాథన్

దేశంలోని అన్ని కంపెనీలు కూడా అద్భుతమైన ప్రతిభావంతులైన విద్యార్థులను కలిగి ఉన్న వీఐటీ ఏపీ విశ్వవిద్యాలయం వైపే చూస్తున్నాయని వీఐటీ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ జి విశ్వనాథన్ అన్నారు. గురువారం ఇక్కడ జరిగిన ప్లేస్‌మెంట్స్, ఉన్నత విద్యలో విద్యార్థులు సాధించిన విజయాలపై ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథన్ మాట్లాడుతూ.. తమ కెరియర్ డెవలప్‌మెంట్ సెంటర్ (సీడీసీ) దేశ, విదేశాల్లోని అగ్రశ్రేణి కంపెనీలలో ఉద్యోగం సంపాదించడానికి విద్యార్థులకు సాయం చేస్తుందన్నారు.

కొత్త అవుట్‌లెట్‌ను తెరిచిన చుర్రల్టో

హైదరాబాద్ : స్పానిష్ డెజర్ట్ 'చుర్రోస్'గా పేరుగాంచిన హైదరాబాద్ ఆధారిత బ్రాండ్ 'చుర్రోల్టో' తమ నూతన అవుట్‌లెట్‌ను బంజారాహిల్స్‌లో ప్రారంభించింది. దీనికి సంబంధించిన వివరాలను ఆ సంస్థ వ్యవస్థాపకుడు నీహార్, చెఫ్ అమీలు వెల్లడించారు. "వీధుల్లో తిరుగుతూ వచ్చిన ఒక ఆలోచన నుండి హైస్ట్రీట్‌లోని పెద్ద దుకాణాల వరకు చుర్రోల్టో ఎలా నిర్మించబడటం గొప్ప విషయమన్నారు. వినియోగదారులను దష్టిలో పెట్టుకుని వారి చుట్టూ అనుభవాన్ని సృష్టించడం ఒక అద్భుతమైన విజయం. చుర్రోల్టో సంస్కృతిని ప్రపంచమంతా విస్తరించనున్నాము " అని నిహార్ అన్నారు.

తెలుగు రాష్ట్రాలకు హైకోర్టు నోటీసులు

నవతెలంగాణ-హైదరాబాద్

కాళేశ్వరం, పోలవరం ప్రాజెక్టుల మధ్య గోదావరి వరద ముంపు రక్షణ చర్యలపై తీసుకున్న చర్యలను నివేదించాలని కోరుతూ కేంద్రంతోపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆ రెండు ప్రాజెక్టుల నిర్మాణాల నేపథ్యంలో గోదావరి ముంపుపై తగిన చర్యలు తీసుకోవాలంటూ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాంరెడ్డి పిల్ దాఖలు చేశారు. దీనిని చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాధే, జస్టిస్ టి.వినోద్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం విచారించింది. లాయర్ కె.శ్రావణ్‌కుమార్ వాదిస్తూ, తెలంగాణలో కాళేశ్వరం, ఏపీలో పోలవరం ప్రాజెక్టుల వల్ల మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి తదితర జిల్లాలతోపాటు మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాల్లోని పలు ప్రాంతాలు ముంపునకు గురౌతాయని చెప్పారు. కొమరంభీమ్, ములుగు జిల్లాల్లో పంట ముంపునకు గురౌతుందన్నారు. ఆ రెండు ప్రాజెక్టు నిర్మాణాల వల్ల జరిగే నష్టంపై అధ్యయనానికి నిపుణుల కమిటీ ఏర్పాటుకు ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. మంచిర్యాల, భద్రాచలం పట్టణాలతోపాటు మహారాష్ట్రలోని సిరొంచలో రక్షణ గోడలు నిర్మించేలా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. తెహ్రీడ్యాం, సర్దార్ సరోవర్ ప్రాజెక్టుల వ్యవహారంలో సమస్యల పరిష్కారానికి ఒక ఆథారిటీ తరహాలో ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలన్నారు. వాదనల తర్వాత తర్వాత కేంద్రం హోం, పర్యావరణ, జలశక్తి శాఖలు, జాతీయ విపత్తుల మండలి, ఏపీ, తెలంగాణలకు నోటీసులు జారీ చేసింది. విచారణను 4 వారాలకు వాయిదా వేసింది.

పనులు పూర్తి చేశాక కోర్టుకొస్తే ఉత్తర్వులు ఇవ్వలేం

- రెండు పడకల ఇండ్ల పనుల కేసులో హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్

మన్‌సాన్‌పల్లి ఫేజ-1, ఫేజ్-2లో 2,412 రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణ కాంట్రాక్ట్ కేటాయింపును సవాల్ చేసిన పిల్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండా కాంట్రాక్ట్ పనులను డీఈసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ ఇండియా లిమిటెడ్‌కు అప్పగించడాన్ని నిజామాబాద్‌కు చెందిన వ్యక్తి హైకోర్టులో సవాల్ చేస్తూ పిల్ దాఖలు చేశారు. ఇండ్ల నిర్మాణాలు జరిగిపోయాయని, వాటిని లబ్దిదారులకు కేటాయింపులు కూడా జరిగాయని, ఈ పరిస్థితుల్లో కాంట్రాక్టును సవాల్ చేసిన పిల్‌లో ఉత్తర్వులు ఇవ్వలేమని చెప్పింది. పిల్‌ను కొట్టేస్తూ చీఫ్ జస్టిస్ అలోక్‌అరధే, జస్టిస్ వినోద్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం తీర్పు వెలువరించింది. గట్టుపల్లిలో 1,192 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మునుగూరులో 1,296 ఇండ్ల నిర్మాణ పనుల్ని కూడా కాంట్రాక్టర్‌కు ఇచ్చింది. వీటిని 2020 నాటికి పూర్తి చేయలేక కాంట్రాక్ట్‌ను కాంట్రాక్టర్ వదిలేయడంతో ప్రభుత్వం డీఈసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ ఇండియా లిమిటెడ్‌కు అప్పగించింది. 2020లో ఇండ్ల నిర్మాణాలకు కాంట్రాక్ట్ అప్పగిస్తే వాటిని 2022 నాటికి పూర్తి చేసిందని, ఆ తర్వాత పిల్ దాఖలు చేయడం సరికాదంది. గతంలోని మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసింది. కాంట్రాక్టర్‌కు చట్ట ప్రకారం బిల్లులను చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

భూదాన్ బోర్డు మాజీ చైర్మెన్ రాజేందర్‌రెడ్డిపై కేసు కొట్టేసిన హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్

భూదాన్ బోర్డు మాజీ చైర్మెన్ జి.రాజేందర్‌రెడ్డిపై కూకట్‌పల్లి పోలీసులు నమోదు చేసిన కేసును హైకోర్టు కొట్టేస్తూ తీర్పు వెలువరించింది. రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లిలోని సర్వే నెం.353, 354ల్లోని ప్రభుత్వ భూములకు తప్పుడు పత్రాలు తయారు చేసి అమాయకులకు అమ్మేశారంటూ కూకట్‌పల్లి ఎమ్మార్వో గతేడాది ఆగస్టు 12న పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ రాజేందర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిని విచారించిన జస్టిస్ అనుపమచక్రవర్తి ఇటీవల తీర్పు చెప్పారు. భూదాన్ బోర్డు మాజీ చైర్మెన్ రాజేందర్‌రెడ్డిపై వచ్చిన ఆరోపణలపై ప్రాథమిక విచారణ చేపట్టకుండానే ఎమ్మార్వో పోలీసులకు ఫిర్యాదు చేశారన్న న్యాయవాది పాశం మోహిత్ వాదనలను ఆమోదించింది. 'ఆరోపణలకు సంబంధించి ఎమ్మార్వో ప్రాథమిక విచారణ చేపట్టకుండానే ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేయడం చెల్లదు. కేసు నమోదై ఏడాది దాటినా దర్యాప్తు పూర్తి చేయలేదు. ఆ కేసును కొట్టేయాలి. కేసు నమోదు చేసి ఏడాది దాటినా దర్యాప్తు పూర్తికాలేదు. తహసీల్దార్ ఫిర్యాదు ఆధారంగా 2022 ఆగస్టు 12న కూకట్‌పల్లి పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలి' అని మోహిత్ వాదనలు వినిపించారు. 'వాదనల తర్వాత హైకోర్టు రికార్డులను పరిశీలించి చూస్తే అది ప్రభుత్వ భూమి కాదని తేల్చింది. 1965లో ఫైసల్ పట్టి నుంచి తొలగించిన మూసాపేట సర్వే నెంబర్ 191, 192లు కూకట్‌పల్లికి చెందిన 20 ఎకరాలు 353, 354 సర్వే నెంబర్లపై ఓవర్‌ల్యాప్ అయినట్టుగా రెవెన్యూ అధికారుల ఇచ్చిన ప్రొసీడింగ్స్ ద్వారా తేలింది. సర్వే నెంబర్ 353, 354ల్లోని 24.26 ఎకరాలు భూదాన్ బోర్డు భూములని 2023 జూన్ 7న తెలంగాణ భూదాన్ బోర్డు ప్రకటించింది. 2014 సంవత్సరంలో రెవెన్యూ అధికారులు ఇచ్చిన ప్రొసీడింగ్స్ ప్రకారం అవి ప్రభుత్వ భూములు కాదు. వాటిని పేదల ప్రజల ఇండ్ల కోసం ఇచ్చారని తేలింది. అవి ప్రభుత్వ భూములు కానప్పుడు భూదాన్ భూములు అన్యాక్రాంతం అయ్యాయంటూ కూకట్‌పల్లి తహసీల్దార్ ఫిర్యాదు చేయడం చెల్లదు. ఆ ఫిర్యాదు ఆధారంగా కూకట్‌పల్లి పోలీసులు నమోదు చేసిన కేసు చెల్లుబాటు కాదు' అని తీర్పు చెప్పింది. సుప్రీంకోర్టు వెలువరించిన పలు తీర్పులను ఉటంకిస్తూ పిటిషన్‌ను ఆమోదించింది.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికపై తీర్పు చెప్పిన జడ్జి సస్పెన్షన్

ఈసీ ఫిర్యాదుపై హైకోర్టు పరిపాలనా ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్‌ను ట్యాంపరింగ్ చేశారంటూ ఇటీవల తీర్పు చెప్పిన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కేసుల విచారణ కోర్టు జడ్జి కె.జయకుమార్‌పై హైకోర్టు సస్పెండ్ వేటు వేసింది. ఎలక్షన్ అఫిడవిట్‌ను శ్రీనివాస్‌గౌడ్ ట్యాంపరింగ్ చేసేందుకు సహకరించిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానఅధికారి, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఇతర అధికారులపై కేసు పెట్టాలన్న ఉత్తర్వులు జారీ చేయడం జడ్జి తన పరిధిని అతిక్రమించడమేనని హైకోర్టు మంగళవారం నిర్ధారణకు వచ్చింది. శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికను సవాల్ చేస్తూ మహబూబ్‌నగర్‌కు చెందిన చలువగాలి రాఘవేంద్రరాజు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిని ఆ కోర్టు జడ్జి జయకుమార్ విచారించి గత నెల 31న ఉత్తర్వులు వెలువరించారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) రాజీవ్‌కుమార్‌పై కూడా కేసు నమోదు చేయాలని కూడా ఆదేశించారు. సీఈసీతోపాటు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, 2018లో మహబూబ్‌నగర్‌లో ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన పలువురు ఐఏఎస్ అధికారులు, మంత్రి శ్రీనివాస్ గౌడ్ సహా 10 మందిపై కేసు నమోదు చేయాలని ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా జడ్జి తన పరిధిని అతిక్రమించారని కేంద్ర ఎన్నికల సంఘం, హైకోర్టుకు పరిపాలనాపరమైన ఫిర్యాదు చేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో మార్పులు చేర్పులకు లేదా ట్యాంపరింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘానికి ఎలాంటి సంబంధం లేదని ఆ ఫిర్యాదులో పేర్కొంది. ప్రజాప్రతినిధుల కోర్టు తన పరిధిని దాటి ఉత్తర్వులు జారీ చేసిందని, కింది కోర్టు జడ్జిలపై పాలనాపరమైన నియంత్రణ అధికారం హైకోర్టుకే ఉండటంతో పరిపాలనా అంశంగా తమ ఫిర్యాదును పరిశీలించి చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం కోరింది. ఆ ఫిర్యాదుపై హైకోర్టు పరిపాలనా అంశంగా పరిశీలించి ప్రజాప్రతినిధుల కోర్టు జడ్జి పరిధి దాటినట్టుగా ప్రాథమిక నిర్ధారణకు వచ్చింది. నాంపల్లి కోర్టు జడ్జి కె.జయకుమార్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. క్రమశిక్షణాచర్యలు పెండింగ్‌లో ఉండగా జడ్జి పదవిలో కొనసాగడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. జడ్జి పదవిలో కొనసాగితే కేసు విచారణ నిస్పక్షపాతంగా జరగదని, సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయాల్సివచ్చిందని వివరించింది. విచారణ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు హైకోర్టు అనుమతి లేకుండా హైదరాబాద్‌ను విడిచివెళ్లకూడదని జడ్జికి షరతు విధించింది.

తొలుత జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల తర్వాత మహబూబ్‌నగర్ పోలీసులు మంత్రి, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి సహా ఇతరులపై కేసు నమోదు చేయలేదు. దీంతో ఫిర్యాదుదారుడు రాఘవేంద్రరాజు మరోసారి ప్రజాప్రతినిధుల కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై ఈ నెల 12న మరోసారి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ జరిపి, కేసు నమోదు చేయాలన్న తమ ఆదేశాలపై ఏం చర్యలు తీసుకున్నారో సాయంత్రం 4 గంటలలోపు చెప్పాలని జడ్జి మహబూబ్‌నగర్ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో పోలీసులు వారందరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసులు పెట్టాలన్న అధికారుల జాబితాలో కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి ఉండటంతో ఈసీ హైకోర్టుకు ఫిర్యాదు చేయడంతో జడ్జి సస్పెన్షన్ వేటు పరిణామం చోటు చేసుకుంది.

మరోవైపు కేసు నమోదు చేయాలని దిగువ కోర్టు ఆదేశాలు జారీచేసిన జూలై 31వ తేదీనే ఇదే అంశంపై హైకోర్టులోని ఎలక్షన్ పిటిషన్ కూడా విచారణకు వచ్చింది. శ్రీనివాస్‌గౌడ్ ఎన్నిక చెల్లదంటూ రాఘవేంద్రరాజు హైకోర్టులో దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్‌ను విచారించిన సందర్భంగా, ఎన్నికల అఫిడవిట్‌ను మార్పు చేసుకునే అవకాశం అభ్యర్థులకు ఉంటుందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఒకసారి సమర్పించిన అఫిడవిట్‌ను నామినేషన్ గడువు ముగిసేలోగా మార్పు చేసుకుంటే తప్పులేదని చెప్పింది. ఆదేరోజు నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు, అఫిడవిట్ మార్పు చేయడాన్ని తప్పుపడుతూ సంబంధిత అధికారులు, మంత్రిపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఆ ఉత్తర్వులు అమలు కాలేదనే అంశంపై అదే తరహా ఉత్తర్వులను ఈ నెల తిరిగి జారీ చేసింది. దీంతో మహబూబ్‌నగర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో హైకోర్టుకు ఈసీ ఫిర్యాదు సమర్పించింది. దీంతో జడ్జిని హైకోర్టు సస్పెండ్ చేసింది.

హైకోర్టు రిజిస్ట్రార్ విచారణ

నాంపల్లి కోర్టు జడ్జి మౌఖికంగా జారీ చేసిన ఆదేశాల తర్వాత మహబూబ్‌నగర్ పోలీసులు ఈసీ అధికారులతోపాటు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని తప్పుపడుతూ కేంద్ర ఎన్నికల సంఘం తరపున సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ రాష్ట్ర హైకోర్టుకు వినతిపత్రం సమర్పించారు. దీనిపై హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ విచారణ చేపట్టి హైకోర్టు పరిపాలనా అధిపతి అయిన ప్రధాన న్యాయమూర్తికి నివేదిక సమర్పించారు. సీఆర్‌పీసీలోని సెక్షన్ 200 ప్రకారం రాఘవేంద్రరాజు ఫిర్యాదు తర్వాత నాంపల్లి కోర్టు జడ్జి ప్రాథమిక విచారణ చేయకుండా, వాంగ్మూలాన్ని నమోదు చేయకుండానే సీఆర్‌పీసీలోని సెక్షన్ 15(3) కింద దర్యాప్తు చేయాలని పోలీసులకు ఉత్తర్వులు ఇచ్చారని ఆ నివేదికలో పేర్కొన్నారు. దీంతో జడ్జిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని హైకోర్టు మంగళవారం నిర్ణయించింది.

ప్రజాప్రయోజనాల నేపథ్యంలో క్రమశిక్షణ చర్యల కారణంగా తీసుకున్న సస్పెన్షన్ నిర్ణయం తర్వాత జడ్జిగా జయకుమార్ కొనసాగడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. తక్షణమే విధుల నుంచి తప్పుకోవాలంది. అనుమతి లేకుండా హైదరాబాద్ విడిచివెళ్లరాదని ఆదేశించింది. విచారణ పూర్తి అయ్యే వరకు ఈ షరతులు వర్తిస్తాయని చెప్పింది. తక్షణ మే బాధ్యతలను మొదటి అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జికి అప్పగించాలంది. బాధ్యతలు స్వీకరించే 15 అదనపు చీఫ్ జడ్జి (సిటీ సివిల్ కోర్టు) ప్రజాప్రతినిధుల కేసుల విచారణ కోర్టు జడ్జిగా కొనసాగుతారని పేర్కొంది.

ఏఎంఆర్ ప్రమాదం పెరిగింది

మహమ్మారి తర్వాత ఇది తీవ్రం : కేంద్ర గణాంకాల్లో వెల్లడి

న్యూఢిల్లీ : యాంటీ మైక్రోబయాల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) కేసుల సంఖ్య ఆందోళనను కలిగిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ గణాంకాలే ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. నివేదించబడిన కేసుల సంఖ్య 2017లో 25,833 నుంచి గతేడాది డిసెంబర్ వరకు 119,686కి చేరి గతేడాది డిసెంబర్ వరకు 4.5 రెట్లు పెరిగిందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ నివేదిక వెల్లడించింది. ఏఎంఆర్‌ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)మొదటి 10 ప్రపంచ ప్రజారోగ్య ముప్పులలో ఒకటిగా గుర్తించింది. రోగులలో యాంటీబయాటిక్స్ విఫలమవడం ప్రారంభించటంతో ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడినందున భారతదేశంలో అటువంటి ప్రతిఘటన పెరుగుతుందని డేటా వివరించింది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో యాంటీబయాటిక్స్ వినియోగం విరివిగా ఉండటంతో ఏఎంఆర్ ప్రమాదాన్ని పెంచింది. వార్షిక ఏఎంఆర్ నిఘా వ్యాయామంలో భాగంగా నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ) ద్వారా డేటా రూపొందించబడింది. రోగులలో దాదాపు మూడింట ఒకవంతు మంది 36 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు ఉన్నారు. అయితే కొంతమంది రోగులు ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు కావటం గమనార్హం. ది లాన్సెట్ ప్రకారం, 2019లో ప్రపంచవ్యాప్తంగా 12.7 లక్షల మరణాలకు ఏఎంఆర్ కారణమైంది. ఏఎంఆర్ కారణంగా భారతదేశంలో వద్ధుల మరణాలు అత్యధికంగా ఉన్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

మధ్యప్రదేశ్ బీజేపీలో టిక్కెట్ల పంచాయితీ

మాజీ ఎమ్మెల్యేకు టికెట్ నిరాకరణ

- భోపాల్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద కార్యకర్తల నిరసన

భోపాల్ : మధ్యప్రదేశ్‌లోని బీజేపీలో ఎమ్మెల్యే టికెట్ల రగడ ఆ పార్టీకి తలనొప్పిగా మారుతున్నది. సోన్‌కచ్ నుంచి మాజీ ఎమ్మెల్యే రాజేంద్ర వర్మకు టికెట్ నిరాకరించడాన్ని కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకించారు. భోపాల్‌లోని వందలాది మంది నిరసన వ్యక్తం చేశారు. భోపాల్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల ప్రచారానికి సంబంధించి రాష్ట్ర బీజేపీ చీఫ్ వి.డి శర్మ, కేంద్ర మంత్రులు భూపేంద్ర యాదవ్, అశ్విని వైష్ణవ్, నరేంద్ర సింగ్ తోమర్‌లు సమావేశమయ్యారు. ఈ సమయంలోనే కార్యకర్తల నుంచి నిరసన ఎదురుకావటం గమనార్హం. ఒక్క రాజేంద్ర వర్మ విషయమే కాదు.. రాష్ట్రంలోని మహారాజ్‌పూర్, ఛత్తర్‌పూర్, బండా, సుమావలి, సబల్‌ఘర్, లాంజీ, పంధుర్నా, సౌసర్‌తో సహా ఇతర స్థానాల నుంచి టిక్కెట్లు నిరాకరించబడిన బీజేపీ నాయకులు కూడా పార్టీ అధిష్టానంపై ఆగ్రహంతో ఉన్నారు. వారి అనుచరులు, మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలు అధిష్టానం తీరుపై తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యేకు టికెట్ నిరాకరించడాన్ని నిరసిస్తూ దేవాస్ జిల్లా సోన్‌కచ్-ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ కార్యకర్తలు 400-450 వాహనాల కాన్వాయ్‌లో భోపాల్‌కు వెళ్లారు. బూత్ స్థాయి కార్యకర్తల నుంచి గ్రామ సర్పంచ్‌లు, ఇతర స్థానిక నాయకుల వరకు ఉన్న కార్మికులు.. వర్మకు తిరిగి టికెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. అయితే, అధికార బీజేపీలో ఈ టికెట్ల పంచాయితీ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి తీవ్ర నష్టాన్ని తీసుకొస్తుందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

విమాన ప్రమాదంలో ప్రిగోజిన్ మృతి?



మాస్కో : వాగ్నర్ గ్రూపు వ్యవస్థాపకుడైన ఎవ్‌జెనీ ప్రిగోజిన్ ప్రయాణికుడిగా నమోదైన ఒక ప్రయివేటు విమానం మాస్కో నుంచి సెయింట్ పీటర్స్ బర్గ్ పయనిస్తుండగా ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ప్రయాణీకులందరూ చనిపోయారు. ఈ విమానం ట్వేర్ ప్రాంతంలో నేల కూలిందని, అందులో ప్రయాణిస్తున్న ఏడుగురు ప్రయాణీకులు, ముగ్గురు సిబ్బంది చనిపోయారని, ప్రమాదం జరిగిన సమయంలో విమానం మాస్కో నుంచి సెయింట్ పీటర్స్ బర్గ్ పయనిస్తోందని రష్యన్ అత్యవసర మంత్రిత్వ శాఖ నిర్ధారించింది.

ప్రిగోజిన్‌తోపాటు మాజీ రష్యన్ స్పెషల్ ఫోర్సెస్ ఆపరేటర్ డిమిత్రీ ఉట్కిన్, వాగ్నర్ ఉప అధినేతగా అమెరికా పేర్కొన్న వాలెరీ చెకలోవ్ ఉన్నారని రోజా వియాత్సియా అంటోంది. వీరే కాకుండా చనిపోయిన వారిలో సెర్గీ ప్రోపుస్టిన్, ఎవజెనీ మకార్యాన్, అలెగ్జాండర్ టోట్మిన్, నికొలాయ్ మాత్యుసీవ్ వంటి వాగ్నర్ సైనికాధికారులు ఉన్నారు.

క్యాటరింగ్ పరిశ్రమను విజయవంతంగా నడుపుతూ వ్లాడీమీర్ పుతిన్ కు చేరువైన ప్రిగోజిన్ వాగ్నర్ గ్రూపు అనే ప్రయివేటు మిలిటరీ కంపెనీని 2014లో స్థాపించాడు. ఈ గ్రూపు ఉక్రెయిన్ యుద్ధంలో ముఖ్యంగా బాక్ముత్ పోరాటంలో క్రియాశీలంగా పనిచేసింది. ఈ గ్రూపు2018లో సిరియాలో అమెరికా సైన్యంతో తలపడటమే కాకుండా అనేక ఆఫ్రికా దేశాలలోను తన కార్యకలాపాలను నిర్వహించింది.

జూన్‌లో రష్యా సైన్యం వాగ్నర్ ఫీల్డ్ క్యాంపుపైన ఫిరంగులతో దాడి చేశాయని, రష్యా సైన్యంలో అవినీతికి పాల్పడే అధికారులను తొలగించటానికి తాను రాజధాని మాస్కోపైన దండెత్తబోతున్నానని ప్రిగోజిన్ ప్రకటించాడు. ఈ తిరుగుబాటును పుతిన్ రష్యాకు 'వెన్నుపోటు'గా అభివర్ణించాడు. అయితే బైలోరష్యన్ అధ్యక్షుడు, అలుగ్జాండర్ లుకషెంకో మధ్యవర్తిత్వంతో తిరుగుబాటును విరమించి ప్రిగోజిన్ తన దళాలను బైలోరష్యాకు తరలించాడు.

రెండింతలైన బ్రిక్స్ సభ్యత్వం



జొహాన్నెస్‌బర్గ్ : 2024 జనవరి నుంచి మరో ఆరు దేశాలకు బ్రిక్స్‌లో సభ్య దేశాలు పూర్తి స్థాయి సభ్యత్వం ఇచ్చాయని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా ప్రకటించారు. ఆగస్టు 22-24 తేదీల్లో జొహాన్నెస్‌బర్గ్‌లో జరిగిన బ్రిక్స్ దేశాల సమావేశం అజెండాలో సభ్యత్వ విస్తరణకు అత్యంత ప్రాధాన్యమిచ్చారు. అర్జెంటీనా, ఇథియోపియా, ఈజిప్ట్, ఇరాన్, సౌదీ అరేబియా, యు నైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలను గురువారంనాడు నూతన సభ్యదేశాలుగా బ్రిక్స్ ఆహ్వానించింది. ఇప్పటివరకు బ్రిక్స్ గ్రూపులో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా దేశాలున్నాయి. "బ్రిక్స్‌లో భాగస్వామ్యం కొరకు దేశాలు చూపుతున్న ఆసక్తికి మేం విలువిస్తాం. బ్రిక్స్‌లో చేర దలచిన దేశాల పట్టికను తయారు చేయటానికి, ఆయా దేశాలు చేర టానికి కావలసిన విధివిధానాలను రూపొందించే బాధ్యతను మా విదే శాంగ మంత్రులకు అప్పజెప్పాం' అని దక్షిణ ఆఫ్రికా అధ్యక్షుడు అన్నాడు.

2010లో మాత్రమే సౌత్ ఆఫ్రికాను చేర్చుకుని బ్రిక్స్‌ను విస్తరించారు. ఎటువంటి షరతులు లేకుండా సౌత్ ఆఫ్రికాను బ్రిక్స్‌లో చేర్చుకున్నారు. ఈ సంవత్సరం జరిగిన శిఖరాగ్ర సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలలో బ్రిక్స్‌లో చేరదలచిన దేశాలకు సభ్యత్వం ఇవ్వటానికి విధివిధానాలను రూపొందించటం కూడా ఒకటి. ఆవిర్భవిస్తున్న బహుళ ధ్రువ ప్రపంచ ఆకాంక్షలను బ్రిక్స్ వ్యవహరిస్తున్న తీరు ప్రతిబింబిస్తుంది. సోవియట్ యూనియన్ పతనం తర్వాత ఏర్పడిన ఏక ధ్రువ ప్రపంచంలో తమకు దక్కిన ఆధిపత్యాన్ని అమెరికా, దాని మిత్రపక్షాలు దుర్వినియోగం చేశాయని బ్రిక్స్ సభ్యదేశాలు విమర్శిస్తున్నాయి. పశ్చిమ దేశాల పలుకుబడి క్షీణిస్తుండగా తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవటానికి డాలర్ ను ఆయుధీకరిస్తున్నాయని బ్రిక్స్ దేశాలు భావిస్తున్నాయి.

బిజినెస్

ఉల్లి రైతుల ఆందోళన

నాసిక్‌లో వేలం నిలిపివేత

మద్దతు ధర కోసం డిమాండ్



నాసిక్ : ఉల్లి రైతులు కేంద్ర ప్రభుత్వంపై కన్నెర చేస్తున్నారు. తమ పంటకు మద్దతు ధరను ఇవ్వాలని ఆందోళన ప్రారంభించారు. ఇందుకోసం మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలోని హోల్‌సేల్ మార్కెట్‌లలో ఉల్లి వేలాన్ని గురువారం నిలిపివేశారు. రైతులు తమ ఉత్పత్తులకు జాతీయ సహకార వ్యవసాయ మార్కెటింగ్ సమాఖ్య (నాఫెడ్) ప్రకటించిన క్వింటాల్‌కు కనీసం రూ. 2,410 ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉల్లిపై కేంద్ర ప్రభుత్వం విధించిన 40 శాతం ఎగుమతి సుంకాన్ని వ్యతిరేకిస్తూ ఇంతక్రితం మూడు రోజుల పాటు వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు సమ్మె చేసిన విషయం తెలిసిందే. మూడు రోజుల సమ్మె తర్వాత తొలి రోజు జరిగిన వేలం రైతుల ఆందోళనతో నిలిచిపోయింది. నిఫాడ్ తాలూకాలోని లాసల్‌గావ్‌లోని హోల్‌సేల్ మార్కెట్ చైర్మన్ బాలాసాహెబ్ క్షీరసాగర్ మాట్లాడుతూ.. "వ్యాపారులు చెప్పిన ధర రైతులకు నచ్చకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తూ.. వేలాన్ని నిలిపివేశారు. లాసల్‌గావ్‌లో నాఫెడ్ కొనుగోలు కేంద్రం కావాలని రైతులు కోరుకున్నారు. కొనుగోలు కేంద్రం మంజూరైనప్పటికీ.. అది ఇంకా పని చేయడం లేదు." అన్నారు. "మార్కెట్‌లో నాఫెడ్ వ్యాపారానికి సహకరించాలని జిల్లా కలెక్టర్‌తో జరిగిన సమావేశంలో రైతులు డిమాండ్ చేశారు. నాఫెడ్ వల్ల రైతులకు మంచి ధరలు లభిస్తాయని హామీ ఇవ్వబడుతుంది. నాఫెడ్ ప్రత్యేక సేకరణ కేంద్రాల వల్ల ప్రయోజనం చేకూరుతుంది." అని ఉల్లి సాగుదారుల సంఘం అధ్యక్షుడు భరత్ డిఘోలే పేర్కొన్నారు. తమ డిమాండ్‌కు అంగీకరించే వరకు నాసిక్‌లో ఉల్లి వేలాన్ని రైతులు అనుమతించబోమని డిఘోలే తెలిపారు.

విదేశాలకు రాఖీ సర్వీసుల్లో 50% రాయితీ : డీహెచ్‌ఎల్



ముంబయి : అంతర్జాతీయ ఎక్స్‌ప్రెస్ కోరియర్ ప్రొవైడర్ అయినా డీహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్ వచ్చే రాఖీ పండగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్‌ను అందిస్తున్నట్టు తెలిపింది. విదేశాలకు రాఖీలను పంపే వారికి 50 శాతం వరకు తగ్గింపును ఇస్తున్నట్టు పేర్కొంది. 0.5 కేజీ నుండి 2.5 కేజీల బరువు నుంచి 20 కేజీల బరువున్న గిఫ్ట్ షిప్‌మెంట్‌ల మీద 31 ఆగస్టు 2023 వరకు 700 పైగా రిటైల్ స్టోర్‌లలో డిస్కౌంట్ అందుబాటులో ఉంటుందని పేర్కొంది. ఈ ప్రత్యేక ఆఫర్ రాఖీ, బహుమతులను పంపించడం ద్వారా దూరంగా ఉన్న కుటుంబాలను దగ్గర చేయడానికి ఉద్దేశించబడిందని తెలిపింది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నుంచి మరో కో-బ్రాండ్ క్రెడిట్ కార్డ్



ముంబయి : మారియట్ బోన్‌వాయ్‌తో కలిసి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ దేశంలోనే తొలి కో-బ్రాండ్ హోటల్ క్రెడిట్ కార్డ్‌ను విడుదల చేసింది. 'మారియట్ బోన్‌వాయ్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్రెడిట్ కార్డ్'తో డిస్కవర్ గ్లోబల్ నెట్‌వర్క్‌లో భాగమైన డైనర్స్ క్లబ్ ద్వారా పని చేస్తుందని ఆ బ్యాంక్ పేర్కొంది. దేశంలో అత్యంత రివార్డింగ్ ట్రావెల్ కార్డ్‌లలో ఒకటిగా ఉండాలనే లక్ష్యంతో దీన్ని ఆవిష్కరించినట్టు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పేమెంట్ బిజినెస్, డిజిటల్ బ్యాంకింగ్ కంట్రీ హెడ్ పరాగ్ రావు పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో మామార్త్ స్టోర్ ప్రారంభం



హైదరాబాద్ : ప్రముఖ సౌందర్య సంరక్షణ ఉత్పత్తుల బ్రాండ్ అయినా మమార్త్ హైదరాబాద్‌లో తన తొలి ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను తెరిచింది. పంజాగుట్టలోని ఎల్అండ్‌టి మెట్రో మాల్‌లో దీన్ని ఏర్పాటు చేసింది. గురువారం దీనిని బుల్లితెర నటీ లాస్యా, హోనాసా కన్స్యూమర్ లిమిటెడ్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్, సహ వ్యవస్థాపకులు గజల్ అలఘ్ లాంచనంగా ప్రారంభించారు. బేబీకేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సోల్యూషన్‌లతో సహా వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు లభిస్తాయని గజల్ అలఘ్ పేర్కొన్నారు. మమార్త్ 250 పైగా ఉత్పత్తులను కలిగి ఉందన్నారు.

28న ఎన్టీఆర్ పేర రూ.100 నాణెం విడుదల

- రాష్ట్రపతి చేతుల మీదుగా ఆవిష్కరణ
- హాజరు కానున్న చంద్రబాబు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు పేర ఈనెల 28న కేంద్ర ప్రభుత్వం రూ. 100 నాణాన్ని విడుదల చేయనుంది. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతులమీదుగా జరగనుంది. దీనికోసం ఎన్టీఆర్ కుటుంబ సభ్యులంతా ఢిల్లీకి వెళుతున్నారు. అలాగే తెలుగుదేశం అధినేత ఎన్.చంద్రబాబునాయుడు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ మేరకు ఎన్టీఆర్ కుటుంబ సభ్యులకు కేంద్ర ఆహ్వానాలు పంపింది. ఎన్టీఆర్ కుమారులు, కుమార్తెలతోపాటు వారి కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్ సైతం వస్తారని భావిస్తున్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్రం ఎన్టీఆర్ నాణాన్ని రూపొందించారు. 44 మిల్లీమీటర్ల చుట్టుకొలతతో ఉండే ఈ వంద రూపాయల నాణేన్ని 50 శాతం వెండి, 40 శాతం రాగి, ఐదు శాతం నికెల్, మరో ఐదు శాతం జింక్‌తోపాటు తయారుచేశారు. ఇకపోతే నాణేనికి ఒకవైపు మూడు సింహాలతోపాటు అశోక చక్రం ఉండగా, మరోవైపు ఎన్టీఆర్ చిత్రం, ఆ చిత్రం కింద నందమూరి తారకరామారావు శతజయంతి అని హిందీభాషలో ముద్రించారు. ఆయన శతజయంతి ఈ ఏడాది ముగిసిన విషయం విదితమే. కావున 1923-2023లో అని ముద్రితమై ఉంటుంది. ఇదిలావుండగా తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు ఎన్.చంద్రబాబునాయుడు ఈనెల 28న ఢిల్లీకి వెళుతున్నారు.

మార్గదర్శిపై కఠిన చర్యలు వద్దు

- గత ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రయివేట్ లిమిటెడ్‌పై ఏపీ సీఐడీ నమోదు చేసిన కేసులను సవాల్ చేస్తూ మార్గదర్శి, ఆ సంస్థ చైర్మెన్, ఎండీ వేర్వేరుగా దాఖలు చేసిన వ్యాజ్యాలపై హైకోర్టు విచారణ సెప్టెంబర్ 12కి వాయిదా పడింది. అప్పటి వరకు పిటిషనర్లపై కఠిన చర్యలు తీసుకోరాదన్న గత ఉత్తర్వులను పొడిగిస్తున్నట్టు జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కేసుల దర్యాప్తు వివరాలను మీడియాకు వెల్లడించాల్సిన అవసరం ఏముందని ఏపీ సీఐడీని ప్రశ్నించింది. చందాదారుల నుంచి ఫిర్యాదు అందాయని ఏపీ ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. కౌంటర్ దాఖలు చేయకుండా ఏపీ ప్రభుత్వం జాప్యం చేస్తోందని మార్గదర్శి న్యాయవాదులు చెప్పారు. దీంతో ఇదే చివరి అవకాశమని హైకోర్టు తేల్చి చెప్పి విచారణను వచ్చే నెల 12కి వాయిదా వేసింది.

కొత్తగా 17 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలు

- ఈ ఏడాది నుంచి అందుబాటులోకి...

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో ఈ ఏడాది నుంచి కొత్తగా 17 బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలు అందుబాటులోకి వస్తున్నట్టు మహాత్మా జ్యోతిభా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు తెలిపారు. వికారాబాద్ కాలేజీలో ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో ఫిల్మ్ అండ్ మీడియా, యానిమేషన్ అండ్ వీఎఫ్ఎక్స్, ఫోటోగ్రఫీ అండ్ డిజిటల్ ఇమేజింగ్ కోర్సులతో బిఏ(హనర్స్) కోర్సు, సంగారెడ్డిలో హెూటల్ మేనేజ్‌మెంట్ కోర్సు, మిగతా కాలేజీల్లో బీఎస్సీ(ఎంపీసీఎస్), బీఎస్సీ(బీజెడ్సీ), బీకాం, బిఏ కోర్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్ ఉత్తీర్ణులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు నేరుగా కాలేజీకి వెళ్లి డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కేసీఆర్‌వి కపట నాటకాలు

- వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు షర్మిల విమర్శ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మెదక్ సభలో సీఎం కేసీఆర్ చేసిన ప్రసంగం దొంగే... దొంగ దొంగ అని అరిచినట్లు ఉందని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. తొమ్మిదిన్నరేండ్లు గడీల్లో మొద్దునిద్ర పోయి, మద్యం మత్తులో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కినందుకు ఆయన్ని ఏమనాలని ప్రశ్నించారు. ఈ మేరకు గురువారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి, జనం నెత్తిన రూ.4 లక్షల కోట్ల రుణభారం మోపిన మిమ్మల్ని ఏమనాలి అని అడిగారు. సీఎం పదవిని అడ్డం పెట్టుకొని లక్ష కోట్ల కమీషన్లు తిన్నారని ఆరోపించారు. రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఉచిత ఎరువులు, సున్నా వడ్డీకే రుణాలు అంటూ ఇచ్చిన హామీల అమలు ఏమైందన్నారు.

విలీన ప్రక్రియ త్వరగా పూర్తిచేస్తాం

- టీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలతో రవాణా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను త్వరలో పూర్తిచేస్తామని రాష్ట్ర రోడ్లు, రవాణా, భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజు అన్నారు. గవర్నర్ న్యాయశాఖకు పంపిన విలీన బిల్లు తమ వద్దకే వచ్చిందనీ, తానే స్వయంగా గవర్నర్‌ను కలిసి, సందేహాలను నివృత్తి చేశానని తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం ఆ బిల్లులోని అంశాలకు సమాధానాలు ఇస్తూ, తిరిగి న్యాయశాఖకు పంపుతున్నామని వివరించారు. టీఎస్ఆర్టీసీ మెజారిటీ యూనియన్ల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం చైర్మెన్ ఈ అశ్వత్థామరెడ్డి, కన్వీనర్ కే హన్మంతు, కో కన్వీనర్లు మర్రి నరేందర్, పున్న హరికిషన్, సుద్దాల సురేష్, అబ్రహం, చెన్నారెడ్డి, పీ కమాల్‌రెడ్డి,చారి, రాజలింగం, కృష్ణ తదితరులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో శ్రీనివాసరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారనీ, త్వరలోనే విలీన ప్రక్రియ పూర్తవుతుందని భరోసా ఇచ్చారని నేతలు తెలిపారు. రెండు వేతన సవరణలు, 50 శాతం బాండ్ డబ్బులు, డిఏ అరియర్స్,సీసీఎస్, ఎస్‌బీటీ, ఎస్ఆర్‌బీఎస్, పీఎఫ్ బకాయిల చెల్లింపు, చనిపోయిన పిల్లలకు శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు, రిటైరైన వారికి సెటిల్‌మెంట్లు, ప్రభుత్వ గ్యారెంటీ లోన్లను టేకోవర్ చేయడం, ఐదేండ్లు అన్ని రకాల పన్నుల నుంచి మినహాయింపు వంటి పలు అంశాలతో కూడిన వినతిపత్రం సమర్పించినట్టు తెలిపారు.

ఎమ్మెల్యేల గలాటా..!

పొదెం వర్సెస్ రేగా

- రసాభసగా బీసీ రుణాల చెక్కుల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా ఇలానే ఉందా అంటూ ఎమ్మెల్యే పొదెం ఆగ్రహం
- రేగా దగ్గర మైక్ లాక్కున్న పొదెం
- ఆందోళనతో దద్దరిల్లిన భద్రగిరి

నవతెలంగాణ-భద్రాచలం

భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మధ్య పెద్ద వార్ నడిచింది. ఒకానొక దశలో రేగా దగ్గర మైక్ లాక్కొని, పొదెం హల్చల్ సృష్టించారు. గురువారం బీఆర్ఎస్, కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుల మధ్య సంభవించిన ఈ రసవత్తర సన్నివేశానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం బీసీ బంధు చెక్కుల పంపిణీ జరిగింది. భద్రాచలం నియోజకవర్గంలో ఈ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులతో బీసీ సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ప్రసంగించారు. స్థానిక ఎమ్మెల్యే అయిన తనకు తెలియకుండా బీసీ బంధు లబ్ధిదారుల ఎంపిక ఎలా చేస్తారంటూ బీసీ సంక్షేమ అధికారిని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఎమ్మెల్యే ద్వారానే ఎంపికలు జరిగాయని.. ఇక్కడ ఎందుకు ఇలా చేయాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలని కోరారు. ఈలోగా బీసీ సంక్షేమ అధికారిని ఎమ్మెల్యే దగ్గర మైకు తీసుకొని.. ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు ఇచ్చారు.. రేగా మాట్లాడే ప్రయత్నం చేయగా.. ఎమ్మెల్యే మైక్ లాక్కొని.. తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలని కోరారు. దాంతో వారిద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. అదే సమయంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎవరికి వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమావేశం హాల్లో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఎమ్మెల్సీ తాతా మధు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. కాగా, జిల్లాలో రెండు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అధ్యక్షులుగా ఉన్న పొదెం వీరయ్య, రేగా కాంతారావు.. గతంలో దుమ్ముగూడెం మండలంలో ఒకరికొకరు దుమ్మెత్తి పోసుకోగా, మరోమారు భద్రగిరి వేదికగా ఒకరికొకరు నువ్వెంత అంటే నువ్వెంత అన్న రీతిలో కయ్యానికి కాలు దువ్వటంతో ప్రజలు ఆశ్చర్యపోయారు. ఒకరిద్దరికి చెక్కులు పంపిణీ చేసి ఎవరిదారిన వారు వెళ్లిపోయారు.

ఇంజినీరింగ్‌లో మిగిలిన సీట్లు 16,296

ప్రత్యేక విడతలో 69,375 మందికి సీట్ల కేటాయింపు

- 24 కాలేజీల్లో వంద శాతం భర్తీ
- కాలేజీల్లో చేరే గడువు 29

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎంసెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియలో గురువారం సాంకేతిక విద్యాశాఖ సీట్లు కేటాయించింది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ ఒక ప్రకటన విడుదల చేశారు. 178 ఇంజినీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 85,671 సీట్లున్నాయని వివరించారు. వాటిలో ప్రత్యేక విడత కౌన్సెలింగ్ నాటికి 69,375 (80.97 శాతం) మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించామని తెలిపారు. ఇంకా 16,296 (19.03 శాతం) సీట్లు మిగిలాయని పేర్కొన్నారు. ప్రత్యేక విడతలో 10,535 మంది స్లైడింగ్ అయ్యారని తెలిపారు. సరిపోయినన్ని వెబ్‌ఆప్షన్లను నమోదు చేయకపోవడం వల్ల 1,288 మందికి సీట్లు కేటాయించలేదని వివరించారు. ప్రత్యేక విడతలో 1,966 మందికి సీట్లు కేటాయించామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈడబ్ల్యూఎస్) కోటా కింద 5,481 మంది అభ్యర్థులు సీట్లు పొందారని వివరించారు. ఐదు విశ్వవిద్యాలయ, 19 ప్రయివేటు కాలేజీలు కలిపి మొత్తం 24 కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు. అలాట్‌మెంట్ ఆర్డర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలనీ, ఆన్‌లైన్‌లో ట్యూషన్ ఫీజును చెల్లించాలని కోరారు. ఈనెల 29 వరకు వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలని సూచించారు. ఈనెల 29 నాటికి కేటాయించిన కాలేజీల్లో అభ్యర్థులు రిపోర్టు చేయాలని తెలిపారు. లేదంటే కేటాయించిన సీట్లు రద్దవుతాయని స్పష్టం చేశారు. సీట్ల కేటాయింపు, ఇతర వివరాలకు https://tseamcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.


కంప్యూటర్ సైన్స్‌లో 90.20 శాతం సీట్ల భర్తీ

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) కోర్సుల్లోనే ఎక్కువ మంది అభ్యర్థులు చేరుతున్నారు. సివిల్, మెకానికల్ వంటి కోర్సుల్లో చేరేందుకు విముఖత చూపుతున్నారు. ఎంసెట్ ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌లో సీఎస్ఈ, ఐటీ అనుబంధ కోర్సుల్లో 58,381 సీట్లుంటే, 52,658 (90.20 శాతం) మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించారు. 5,723 (9.8 శాతం) సీట్లు మిగిలాయి.

ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ కోర్సుల్లో 17,805 సీట్లకుగాను 12,846 (72.15 శాతం) మందికి సీట్లు కేటాయించారు. ఇంకా 4,959 (27.85 శాతం) సీట్లు మిగిలిపోయాయి. సివిల్, మెకానికల్ అనుబంధ కోర్సుల్లో 8,354 సీట్లుంటే 3,198 (38.28 శాతం) మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించారు. ఇంకా 5,156 (61.72 శాతం) సీట్లు మిగిలాయి. ఇతర ఇంజినీరింగ్ కోర్సుల్లో 1,131 సీట్లకుగాను 673 (59.50 శాతం) మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించారు. ఇంకా 458 (40.5 శాతం) సీట్లు మిగిలిపోయాయి. ఫార్మా-డీలో 412 సీట్లుంటే, తొమ్మిది మందికి సీట్లు పొందారు. ఇంకా 403 సీట్లు మిగిలాయి. బీ ఫార్మసీలో 2,473 సీట్లకుగాను 18 మందికి సీట్లు కేటాయించారు. ఇంకా 19,154 సీట్లు మిగిలిపోయాయి.

క్యూబాకు మద్దతు కొనసాగుతుంది

చైనా అధ్యక్షులు జిన్‌పింగ్



జోహాన్నెస్‌బర్గ్ : విదేశీ జోక్యాన్ని, ఆంక్షలను వ్యతిరేకించడంలో, జాతీయ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడంలో క్యూబాకు మద్దతు కొనసాగిస్తామని చైనా అధ్యక్షులు జిన్‌పింగ్ ప్రకటించారు. అలాగే క్యూబా ఆర్థిక, సామాజికాభివృద్ధికి కూడా తమ వంతు మద్దతును అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 15వ బ్రిక్స్ సదస్సుకు హాజరైన నేపథ్యంలో క్యూబా అధ్యక్షులు మిగ్వెల్ డియాజ్ కేనల్‌తో జిన్‌పింగ్ బుధవారం భేటీ అయ్యారు. గత నవంబరులో క్యూబా నేత చైనాలో పర్యటించారని, కొత్త శకంలో ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింతగా విస్తరించుకోవడంపై స్థూల ఏకాభిప్రాయానికి వచ్చినట్లు జిన్‌పింగ్ గుర్తు చేసుకున్నారు. ఉభయ పక్షాల సంయుక్త కృషితో ఆ ఏకాభిప్రాయాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. పరస్పర రాజకీయ విశ్వాసాన్ని మరింత పెంచుకోవడాన్ని, ఆచరణాత్మక సహకారాన్ని విస్తరించుకోవడాన్ని, వ్యూహాత్మక సమన్వయాన్ని బలోపేతం చేసుకోవడాన్ని కొనసాగిస్తామని అందుకోసం క్యూబాతో కలిసి పనిచేస్తామని చెప్పారు. ఇరు పార్టీలు, ఇరు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల్లో పురోగతి కోసం కృషి చేస్తామని చెప్పారు.

చైనాకు కీలక ప్రయోజనాలు కలిగిన అంశాల్లో చైనాకు గట్టి మద్దతును అందిస్తున్నందుకు క్యూబాను జిన్‌పింగ్ అభినందించారు. వర్ధమాన దేశాల మధ్య సహకారానికి జి 77, చైనా ఒక కీలక వేదిక అని జిన్‌పింగ్ నొక్కి చెప్పారు. జి 77 దేశాల గ్రూపునకు ప్రస్తుతం అధ్యక్ష బాధ్యతలు వహిస్తున్న క్యూబా, చైనా వర్ధమాన దేశాల ఐక్యతను పటిష్టపరిచేందుకు కృషి చేస్తాయని పేర్కొన్నారు.

'తీవ్రవాద చర్య'

దక్షిణ కొరియా ప్రతిపక్ష నేత విమర్శ

సియోల్ : కలుషితమైన అణు ధార్మిక వ్యర్థ జలాలను పసిఫిక్ మహా సముద్రంలోకి విడిచిపెట్టడాన్ని 'తీవ్రవాద చర్య' గా దక్షిణ కొరియా ప్రధాన ప్రతిపక్ష పార్టీ చీఫ్ లీ జే మియాంగ్ వ్యాఖ్యానించారు. 'ఈ సామ్రాజ్యవాద దురహంకార చర్యతో పొరుగు దేశాల్లోని ప్రజల జీవిత హక్కుకు జపాన్ ముప్పు కలిగిస్తోంది. తద్వారా దక్షిణ కొరియాకు, పసిఫిక్ మహా సముద్ర దేశాలకు మరో కోలుకోలేని ముప్పును తీసుకురాబోతున్నారు." అని పార్టీ సమావేశంలో లీ పేర్కొన్నారు. జపాన్ ఇలా అణు వ్యర్థ జలాలను వదలడం రెండో పసిఫిక్ యుద్ధంగా చరిత్రలో నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. జపాన్ తీసుకున్న ఈ చర్యతో దక్షిణ కొరియా మత్స్య పరిశ్రమ మొత్తంగా కుప్పకూలుతుందని లీ హెచ్చరించారు. ఈ చర్యపై తాము పోరాటం జరపనున్నట్లు ప్రకటించారు.

అస్సాం బాంబు పేలుళ్ల కేసులో

నిర్దోషులుగా ఆరుగురు

'సంశయ లబ్ధి'తో హైకోర్టు తీర్పు

గౌహతి : రెండు దశాబ్దాల క్రితం అస్సాంలో జరిగిన భీకర బాంబు పేలుళ్ల కేసులో ఆరుగురు నిందితులను గౌహతి హైకోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో దిగువ కోర్టు విధించిన జైలు శిక్షను కొట్టివేస్తూ వీరిని 'సంశయ లబ్ధి' (బెనిఫిట్ ఆఫ్ ది డౌట్) కింద విడుదల చేస్తున్నట్లు తీర్పు వెల్లడించింది. అస్సాంలోని ధేమాజీ కాలేజీ గ్రౌండ్స్‌లో 2004 ఆగస్టు 15న స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతుండగా ముష్కరులు బాంబు పేలుళ్లకు పాల్పడ్డారు. నాటి ఘటనలో 13 మంది చిన్నారులు సహా 18 మంది చనిపోయారు. మరో 40 మంది గాయపడ్డారు. ఈ పేలుడుకు పాల్పడింది తామేనని యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అసోమ్ (ఉల్ఫా) ప్రకటించింది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆరుగురిని అరెస్టు చేశారు. 2019లో ధేమాజీ జిల్లా సెషన్స్ కోర్టు వీరిని దోషులుగా తేల్చింది. లీలా గొగొయ్, దీపాంజలి బురాగొహైన్, ముహీ హాందిక్, జతిన్ దుబోరికి యావజ్జీవ కారాగార శిక్ష విధించగా.. మరో ఇద్దరు ప్రశాంత్ భుయాన్, హెమెన్ గొగొయ్‌కి నాలుగేళ్ల జైలు శిక్ష ఖరారు చేసింది. అయితే, ఈ తీర్పును నిందితులు హైకోర్టులో సవాల్ చేశారు. వీరి అప్పీళ్లపై జులై 24న విచారణ ముగించిన హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. కాగా హైకోర్టు తీర్పుపై బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

నేపాల్‌లో లోయలో పడ్డ బస్సు..

ఆరుగురు మృతి

- మరో 19 మంది ప్రయాణికులకు గాయాలు

ఖాట్మండు : నేపాల్‌లో గురువారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మొత్తం 26 మంది యాత్రికులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో మొత్తం ఏడుగురు మరణించగా.. ఆరుగురు భారతీయులేనని నేపాల్ అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. యాత్రికులను బస్సులో నుంచి బయటకు తీశారు. గాయపడిన వారిని హెటౌడలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నేపాల్‌లో పర్యటన నిమిత్తం రాజస్థాన్‌కు చెందిన పలువురు గురువారం ఉదయం బస్సులో ఖాట్మాండు నుంచి జానక్ పూర్ బయలుదేరారు. జీత్‌పూర్ సిమారాలోని చురియమై ఆలయం సమీపంలో బస్సు అదుపుతప్పింది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న 15 మీటర్ల లోయలో పడిపోయింది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 26 మంది ప్రయాణికులు ఉన్నారు. కాగా, ప్రమాదం తర్వాత ప్రాణాలతో బయటపడ్డ బస్సు డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

కాంగ్రెస్‌లో కోలాహలం..

టికెట్ల కోసం ఆశావహుల కుస్తీ

- బీఆర్ఎస్ నేతల ఎంట్రీతో గందరగోళం
- ఇన్నాళ్లూ కష్టపడిన వారి సంగతేంటంటూ నేతల ప్రశ్న
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో గ్రూప్ వార్



నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్‌లో సిట్టింగ్‌లకే టికెట్ కట్టబెట్టడంతో ఆ పార్టీ నేతలంతా అసంతృప్తితో రగలిపోతున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీలోనూ కయ్యం మొదలైంది.. బీఆర్ఎస్ పార్టీలో టికెట్ దక్కని ఆశావహులు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తుండటంతో ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నేతల్లో కలవరం మొదలైంది. టికెట్ దక్కని బీఆర్ఎస్ లీడర్ ఏ నియోజకవర్గంలోకి అడుగు పెడతారో.. ఎవరి టికెట్ గల్లంతు అవుతుందోనని కాంగ్రెస్‌లో చర్చ జోరుగా సాగుతోంది.

నకిరేకల్‌పై తీవ్ర ఉత్కంఠ..

నకిరేకల్ నియోజకవర్గంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించగా, టికెట్‌పై గంపెడాశలు పెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశానికి నిరాశే ఎదురైంది. దీంతో ఆయన బీఆర్ఎస్‌కు రాజీనామా చేయడంతోపాటు.. త్వరలోనే ప్రముఖ పార్టీలో చేరి పోటీ చేస్తానని ప్రకటించారు. కొంతకాలంగా వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం జరిగింది. మొదటిసారిగా ఆయన బహిరంగంగా వేదికపై పార్టీ మారుతున్నట్టు ప్రకటించడంతో కాంగ్రెస్‌లో చేరతారనే ఊహాగానాలకు బలం చేకూరినట్టయింది. ఆయన కాంగ్రెస్‌లో చేరితే.. మరి ఇన్నాళ్లూ పార్టీని మోసిన ఆ నియోజకవర్గ నేతల సంగతేంటనేది చర్చ సాగుతోంది. నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌ను దైద రవీందర్, వేదాసు శ్రీధర్, నలగాటి ప్రసన్నరాజ్, కొండేటి మల్లయ్య తదితరులు ఆశించారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఎంట్రీ ఇస్తే.. ఈ నేతల భవిష్యత్ ఏంటనే చర్చ లేకపోలేదు.

ఈ నియోజకవర్గాల్లో ఎవరికి దక్కేనో..

ఉమ్మడి జిల్లా పరిధిలోని పలు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ కంటే బలంగా ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే నకిరేకల్, మిర్యాలగూడ, కోదాడ, ఆలేరు, భువనగిరి, నల్లగొండ, దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌లో గ్రూప్ వార్ వల్ల అభ్యర్థుల ఎంపికపై కొంత సందిగ్ధత నెలకొంది. మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, అలుగుబెల్లి అమరేందర్ రెడ్డితో పాటు మరో ఇద్దరు ముగ్గురు టికెట్ రేసులో ఉన్నారు. మునుగోడులో చల్లమల కృష్ణారెడ్డి, పాల్వాయి స్రవంతి, పున్న కైలాష్‌నేత పోటీలో ఉన్నారు. కోదాడలో ఉత్తమ్‌పద్మావతి ఒక్కరే ప్రస్తుతానికి ఉన్నారు. అయితే, బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌ను వ్యతిరేకిస్తున్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి, ముత్తవరపు పాండు రంగారావు, కోదాడ మున్సిపల్ చైర్మెన్ భర్త వనపర్తి లక్ష్మీనారాయణ కాంగ్రెస్‌లోకి జంప్ చేస్తారని ప్రచారం జరుగుతోంది.

యాదాద్రి జిల్లాలోనూ ఇదే పరిస్థితి..

యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్‌లోనూ పరిస్థితి ఇలానే ఉంది. ఆలేరులో ఇప్పటికే బీర్ల అయిలయ్య, కల్లూరి రామచంద్రారెడ్డి టికెట్ కోసం కుస్తీ పడుతుండగా, బీఆర్ఎస్‌లో టికెట్ ఆశించి భంగపడిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, కుడుదుల నగేశ్ వంటి నేతలు పోటీ పడుతున్నారు. భువనగిరి నియోజకవర్గంలో కుంభం అనిల్ కుమార్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడంతో చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి, పోత్నక్ ప్రమోద్ కుమార్ పేర్లతో పాటు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం భువనగిరి కాంగ్రెస్ టికెట్ వైపు చూస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఏదేమైనప్పటికీ ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ గేట్లు క్లోజ్ కావడంతో నేతల చూపంతా కాంగ్రెస్ వైపునకు మళ్లిందనే చెప్పాలి.

పాలకుర్తిలో వైద్యుల నిర్లక్ష్యం

పురిటిలోనే పసికందు మృతి

- ఉదయం 10:30 నుంచి రాత్రి 11 గంటల వరకు కాలయాపన
- దండం పెడతానన్న కనికరించలే : బాలింత తల్లి
- బాధ్యులను గుర్తించి సస్పెండ్ చేస్తాం
- ఎంసీహెచ్ సూపరింటెండెంట్ సుగుణాకర్ రాజు

నవతెలంగాణ-పాలకుర్తి

డెలివరీ కోసం ప్రభుత్వాస్పత్రికి వచ్చిన గర్భిణీని పట్టించుకోక వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పురిటిలోనే పసికందు మృతిచెందింది. ఈ విషాదకర ఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం రాత్రి జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన జిట్టబోయిన రామలీల, సోమల్లు దంపతుల కుమార్తె స్రవంతిని జఫర్‌గడ్ మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన కన్నబోయిన చంద్రశేఖర్‌తో గతేడాది వివాహం చేశారు. కాగా, నిండుగర్భిణీ అయిన స్రవంతికి పురిటి నొప్పుడు రావడంతో ఆమె తల్లి.. బుధవారం ఉదయం 10:30 గంటలకు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చింది. పరీక్షించిన వైద్యాధికారి స్వప్న నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేసింది. స్రవంతికి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో పాటు వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన మొదలైంది. నొప్పులతో స్రవంతి బాధపడుతుందని ఆపరేషన్ చేయాలని కుటుంబ సభ్యులు వేడుకున్నా వైద్యులు, వైద్య సిబ్బంది కనికరించలేదు. ఉదయం 10:30 నుంచి పురిటి నొప్పులతో బాధ పడుతున్న స్రవంతిని రాత్రి 10.30కి ఆపరేషన్ థియేటర్‌లోకి స్టాఫ్ నర్స్ సరిత తీసుకెళ్లగా.. పసికందు మృతిచెందింది. పురిటి నొప్పులతో బాధపడుతున్న స్రవంతిని వైద్య సిబ్బంది పట్టించుకోలేదని, పురిటిలో పసికందు చనిపోయిన తర్వాత ఆపరేషన్ చేసి పాపను బయటికి తీశారని, వైద్యుల నిర్లక్ష్యంతోనే పాప మృతిచెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. 'దండం పెడతా.. మా పాపను జనగామకు పంపించండి' అని వేడుకున్నా పట్టించుకోలేదని స్రవంతి తల్లి రామలీల తెలిపారు. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం), కాంగ్రెస్ పార్టీ, ఐద్వా ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని వైద్యులను నిలదీశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యాధికారితో పాటు వైద్య సిబ్బందిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో విషయం తెలుసుకొన్న ఎంసీహెచ్ సూపరింటెండెంట్ సుగుణాకర్ రాజు ఆస్పత్రిని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. స్రవంతి డెలివరీ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యాధికారితో పాటు వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేస్తామని రాజకీయ, ప్రజాసంఘాల నాయకులతోపాటు కుటుంబ సభ్యులకూ భరోసా ఇచ్చారు.

15 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి



బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ పెన్షన్ సంఘాల సంయుక్త ధర్నా

న్యూఢిల్లీ : 15 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగులు ధర్నా చేపట్టారు. 2022 అక్టోబరు 17న జాయింట్ ఫోరం నాయకులకు టెలికాం శాఖాధిపతులు, కేంద్ర ప్రభుత్వం పెన్షన్ సవరణకు సంబంధించి ఇచ్చిన హామీ ఉల్లంఘనకు వ్యతిరేకంగా పెన్షనర్లు రెండు రోజుల ఆందోళనకు దిగారు. అందులో భాగంగానే ఎనిమిది బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ పెన్షనర్ల సంఘాలు సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఉమ్మడి ఫోరమ్ నేతృత్వంలో గురువారం జంతర్ మంతర్ వద్ద భారీ సామూహిక ధర్నా జరిగింది. గత నాలుగు నెలలుగా టెలికాం, సమాచార శాఖ మంత్రి ఈ విషయంపై నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా లేరనీ, పింఛను సంస్కరణల విషయంలో జాప్యం, నిరాకరణకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ఆందోళన కొనసాగుతుందని నేతలు తెలిపారు. ఈ ఆందోళనకు ఆలిండియా బీఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఏఐడీపీఏ) ఆల్ ఇండియా అడ్వైజర్ వీఏఎన్ నంబూద్రి అధ్యక్షత వహించారు. ఏఐఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి, జాయింట్ ఫోరం జాతీయ కన్వీనర్ కెజి జయరాజ్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ, ప్రభుత్వ జేసీఎం శివ గోపాల్ మిశ్రా ధర్నాను ప్రారంభించారు. ఉమ్మడి వేదిక ధర్నాకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ మద్దతు పలుకుతారనీ, వెంటనే పెన్షన్ సంస్కరణలు అమలు చేయాలని కోరారు. డిడి మిస్త్రీ, జిఎల్ జోగి, ఆర్ కె ముద్గిల్, జెఎఫ్ చౌదరి, థామస్ జాన్ వంటి వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వెయ్యి మందికి పైగా పెన్షనర్లు ధర్నాలో పాల్గొన్నారు.